RNI.No. APTEL/2014/57702

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam





# వుదయం

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal




సంపుటి : 12 || సంచిక : 37 || గుంటూరు || సోమవారం, జూన్ 09, 2025 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 1.00 || పేజీలు : 12



## దత్తాత్రేయుది ఆదర్శ రాజకీయ జీవితం

అమరావతి: హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ ను దత్తన్న అని అభిమానంగా పిలుచుకుంటారని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. జెంటిల్ మెన్ కు ప్రతిరూపం బండారు దత్తాత్రేయ అని సిఎం కొనియాడారు. హైదరాబాద్ లో ' ప్రజల కథే నా ఆత్మకథ' బండారు దత్తాత్రేయ ఆటోబయోగ్రఫీ పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. సాధారణ కార్యకర్త నుంచి జాతీయ నేతగా ఎదిగారని, ఎన్నో పోరాటాలు చేశారని, ఉద్యమాలు, సంఘర్షణలు ఎదుర్కొన్నారని అన్నారు. దత్తాత్రేయ కోరుకుంది జనహితం.. ఆయనది లౌకికవాదం అని చెప్పారు. బండారు దత్తాత్రేయ పాటించేది మత సామరస్యం అని అలయ్ బలయ్ పేరుతో అన్నివర్గాలను ఏకతాటిపైకి తెచ్చారని ప్రశంసించారు. అందరినీ కలిపేందుకు దత్తాత్రేయ వేదిక రూపొందించారని, బండారు దత్తాత్రేయకు విరోధులు ఎవరూ ఉండరని అన్నారు. దత్తాత్రేయకు ఏ రాజకీయ పార్టీ అనే వ్యత్యాసం ఉండదని, దత్తాత్రేయది ఆదర్శ రాజకీయ జీవితమని తెలియజేశారు. ప్రజాసమస్యలపై ప్రభుత్వాలకు, సిఎంలకు లేఖలు రాశారని, లేఖలు రాయడంలో దత్తాత్రేయ అంబాసిడర్ గా నిలిచారని పేర్కొన్నారు. హేమాహేమీలతో ప్రయాణించడం అరుదైన అనుభవమని, హైదరాబాద్ అభివృద్ధి కోసం అనునిత్యం పనిచేశారని అన్నారు. ఉత్తర, దక్షిణ భారత్ ప్రజలతో దత్తాత్రేయ మమేకమయ్యారని, భారత్ నంబర్ వన్ గా అయ్యే రోజులు తొందర్లోనే ఉన్నాయని జోస్యం చెప్పారు. తెలుగుజాతి అగ్రస్థానంలో ఉండేందుకు దీక్ష తీసుకోవాలని చంద్రబాబు స్పష్టం చేశారు.

## పది, ఇంటర్ విద్యార్థులకు అవార్డులు.

విద్యావ్యవస్థలో నాణ్యతా ప్రమాణాలు పెంచటంతో పాటుగా విద్యార్థులతో పోటీతత్వాన్ని పెంపొందించేందుకు ఏపీ ప్రభుత్వం ఓ సరికొత్త ఆలోచన చేసింది. షైనింగ్ స్టార్స్ పేరుతో విద్యార్థులకు అవార్డులు అందించనుంది. పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఈ షైనింగ్ స్టార్స్ అవార్డులు అందించనున్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలతో పాటుగా ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీల్లో చదివే వారికి కూడా అవార్డులు అందించనున్నారు. షైనింగ్ స్టార్ అవార్డు కింద రూ.20 వేలు నగదు, మెడల్, సర్టిఫికేట్ అందిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా జూన్ 9వ తేదీన షైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించనున్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో జరిగే కార్యక్రమంలో ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పాల్గొననున్నారు. మరోవైపు షైనింగ్




స్టార్ అవార్డుల కోసం ఇటీవల వెల్లడైన పదో తరగతి, ఇంటర్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అధికారులు ఎంపిక చేస్తున్నారు. మండలాలు, జిల్లాల వారీగా విద్యార్థుల ఎంపిక ప్రక్రియ జరుగుతోంది.

అనంతరం జూన్ 9న రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 5 వేల 88 మంది విద్యార్థులను ప్రభుత్వం సత్కరించనుంది. పదో తరగతి పరీక్షలకు సంబంధించి 4,169 మంది విద్యార్థులకు.. అలాగే ఇంటర్మీడియట్ నుంచి 919 మంది విద్యార్థులకు షైనింగ్ స్టార్ అవార్డులు ప్రదానం చేస్తారు. షైనింగ్ స్టార్ అవార్డుల కోసం పదో తరగతిలో మండలాల వారీగా, ఇంటర్ అయితే జిల్లాలవారీగా విద్యార్థులను ఎంపిక చేస్తున్నారు. ఏయే జిల్లాకు సంబంధించి ఆయా జిల్లా కేంద్రాల్లో అవార్డుల ప్రదానోత్సవం ఉంటుంది.

**షైనింగ్ స్టార్ అవార్డుకు అర్హతలు**

మరోవైపు షైనింగ్ స్టార్ అవార్డు కోసం ప్రభుత్వం ఇటీవల మార్గదర్శకాలు విడుదల చేసింది. పదో తరగతిలో 500 మార్కులకు పైగా లేదా 83.33 శాతానికి పైగా సాధించిన వారిని షైనింగ్ స్టార్ అవార్డులకు ఎంపిక చేస్తారు. ఇక ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు అయితే 70 శాతం మార్కులు సాధించాల్సి ఉంటుంది.

పదో తరగతి విద్యార్థులన్ను మండలానికి ఆరుగురి చొప్పున ఎంపిక చేస్తారు. ఇక ఇంటర్‌లో 830 మార్కులకుపైగా సాధించిన వారికి అవార్డులు అందిస్తారు. ప్రత్యేక అవసరాలు కలిగినవారికి 700 మార్కులను కటాఫ్‌గా ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి జిల్లాకు 36 మంది: ప్రతి మండలంలో అత్యధిక మార్కులు సాధించిన మొత్తం ఆరుగురు పదో తరగతి విద్యార్థులకు అవార్డులు ఇస్తారు. ప్రతి మండలంలో ఇద్దరు ఓసీ , ఇద్దరు బీసీ, 1 ఎస్సీ, 1 ఎస్టీ విద్యార్థులను ఎంపిక చేస్తారు. ఇంటర్లో 830 మార్కుల పైన అధిక మార్కులు సాధించిన ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థులకు జిల్లాల వారీగా ఎంపిక చేసి అవార్డులు ఇవ్వనున్నారు.

## ఏపీలో తెల్ల రేషన్ కార్డు కలిగిన రైతులకు శుభవార్త..

పాడి రైతులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త వినిపించింది. పాడి రైతులకు అండగా ఉండేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా గోకులం షెడ్లు నిర్మిస్తున్నారు. అలాగే పశువుల దాహం తీర్చేందుకు నీటి తొట్టెలు ఏర్పాటు చేస్తున్నారు. తాజాగా పశువుల దాణాను కూడా ఏపీ ప్రభుత్వం రాయితీపై అందిస్తోంది. పశువులకు పశుగ్రాసం కొరత రాకుండా.. అలాగే పాల దిగుబడి తగ్గకూడదనే ఉద్దేశంతో ఏపీ ప్రభుత్వం 50 శాతం రాయితీతో పశువుల దాణాను అందిస్తోంది. అయితే ఇందుకు కొన్ని అర్హతలు, నియమ నిబంధనలను ఏపీ ప్రభుత్వం అమలు చేస్తోంది. తెల్లరేషన్ కార్డు కలిగిన పాడి రైతులకు మాత్రమే ఈ అవకాశం కల్పిస్తున్నారు. మరోవైపు ప్రభుత్వం 50 కేజీల బస్తా చొప్పున సమీకృత దాణాను రాయితీపై అందిస్తోంది. 50 కిలోల బస్తా పశువుల దాణా విలువ రూ.1110. అయితే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 50 శాతం రాయితీపై బస్తాను రూ.555లకే పాడి రైతులకు అందజేస్తోంది. రెండు ఆవులు లేదా గేదెలు, ఒక దూడకు 50 కిలోల బస్తా చొప్పున అందిస్తున్నారు. మొత్తంగా మూడు బస్తాలను ఒకసారి అందిస్తున్నారు. అంటే 150 కిలోల పశువుల దాణాను ఒకసారి కింద రాయితీపై అందిస్తున్నారు.

కొత్త సినిమా చూపించనున్న పవన్.! యాక్షన్‌లోకి దిగిన అధికారులు

మూడు విడతలుగా 450 కిలోల పశువుల దాణా 50 శాతం రాయితీపై అందించనున్నారు. తెల్లరేషన్ కార్డు కలిగిన సన్న, చిన్నకారు రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఇందుకోసం రైతు సేవా కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకోవాలని చెబుతున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ నిష్పత్తి ఆధారంగా పశువుల దాణా కేటాయించనున్నారు.

## ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అలర్ట్

- వార్డు, గ్రామ సచివాలయ సేవలు నిలిపివేత
- నాలుగు రోజుల తర్వాత తిరిగి ప్రారంభం

ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం కీలక అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయాల్లో ఆన్‌లైన్ సేవలు నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. అయితే శాశ్వతంగా కాదు. తాత్కలికంగా సచివాలయ ఆన్‌లైన్ సేవలు నిలిపివేస్తున్నట్లు ప్రకటన విడుదల చేశారు. మరో మూడు రోజుల పాటు ఈ సేవలు అందుబాటులో ఉండవని.. ఆ తర్వాత సచివాలయ సేవలు తిరిగి ప్రారంభమవుతాయని తెలిపారు. అనగా జూన్ 10, మంగళవారం నాటి రాత్రి వరకు గ్రామ, వార్డు సచివాలయ సేవలను నిలిపివేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రామ, వార్డు సచివాలయాల శాఖ డైరెక్టర్ ఎం. శివప్రసాద్ ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ మేరకు ఓ అధికారిక ప్రకటన విడుదల చేశారు. కారణమేంటి..

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. ఏపీ సేవ పోర్టల్‌ను మైక్రోసాఫ్ట్ అజార్ క్లోడ్ నుంచి రాష్ట్ర డేటా సెంటర్‌కు తరలిస్తుంది. ఈ డేటా మార్పిడి ప్రక్రియ వల్ల.. నాలుగు రోజుల పాటు అనగా జూన్ 7 నుంచి 10 మంగళవారం రాత్రి వరకు రాష్ట్రవ్యాప్తంగా సచివాలయాలు, మీ సేవా కేంద్రాల్లో కొన్ని ముఖ్యమైన ఆన్‌లైన్ సేవలను తాత్కలికంగా నిలిపివేస్తున్నట్లు.. అధికారులు ప్రకటించారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించుకోవాలని తెలిపారు.

నిలిచిపోయే సేవలు ఏవంటే..

గ్రామ, వార్డు సచివాలయాలల్లో ఈ నాలుగు రోజుల పాటు తాత్కలికంగా.. రేషన్, రైస్ కార్డులు, ఆదాయ, వృద్ధాప్య, మ్యారేజ్, నివాస స్థలం ధ్రువీకరణ పత్రాల మంజూరు, రెవెన్యూ వాటర్ ట్యాక్స్, మ్యూటేషన్లు, పట్టణ పరిపాలనకు సంబంధించిన సేవలు.. ఇలా మొత్తం పది ఆన్‌లైన్ సర్వీసులకు అంతరాయం కలగనుంది. ఇక్కడ పేర్కొన్న సేవలు తప్ప మిగతా అన్ని సర్వీసులు.. మీసేవ కేంద్రాల్లో అందుబాటులో ఉంటాయని అధికారులు వెల్లడించారు.

అయితే డేటా మార్పిడి కార్యక్రమ ప్రభావం.. అన్ని ప్రభుత్వ సేవలపై పడదని అధికారులు తెలిపారు. మరీ ముఖ్యంగా.. ఆధార్ అప్‌డేట్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, బ్యాంక్ సేవలు, నాన్-రెవెన్యూ ఆధారిత సేవలు.. ఇలాంటివన్ని మీసేవా కేంద్రాల్లో రోజువారి మాదిరే అందుబాటులో ఉంటాయని తెలిపారు.

సచివాలయాల్లో తాత్కలికంగా సేవలు నిలిపివేస్తున్న నేపథ్యంలో ప్రజలు




దీనికి అనుగుణంగా నడుచుకోవాని సూచించారు. త్వరలోనే సేవలను మళ్లీప్రారంభిస్తామని తెలిపారు. ఇందుకు సంబంధించి మరింత సమాచారం కోసం https://ap.gov.in లేదా గ్రామ సచివాలయం అధికారిక పోర్టల్స్‌ను సందర్శించాలని సూచించారు.



## దేశవ్యాప్తంగా6 వేలు దాటిన కరోనా యాక్టివ్ కేసుల సంఖ్య

న్యూఢిల్లీ జూన్ 8 : ప్రపంచదేశాలను గడగడలాడించిన కరోనా మరోసారి భారత్‌లో విజృంభిస్తోంది. దేశవ్యాప్తంగా కొత్తగా 1,131 కోవిడ్ కేసులు నమోదయ్యాయి. ఈ క్రమంలో యాక్టివ్ కేసుల సంఖ్య 6 వేలు దాటింది.

ఆదివారం ఉదయం 8 గంటల నాటికి కరోనా యాక్టివ్ కేసుల సంఖ్య 6,133గా ఉన్నట్లు ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ప్రస్తుతం కేరళలో 1950, గుజరాత్‌లో 822, బెంగాల్‌లో 693, మహారాష్ట్రలో 595, కర్ణాటకలో 366, ఎపిలో 86, తెలంగాణలో 10 యాక్టివ్ కేసులు ఉన్నాయి. దక్షిణాది రాష్ట్రాల్లో కోవిడ్ కారణంగా ఆరుగురు మృత్యువాతపడ్డారు. కేరళలో ముగ్గురు, కర్ణాటకలో ఇద్దరు, తమిళనాడులో ఒకరు మృతి చెందారు. దీంతో ప్రజల్లో మరోసారి భయాందోళనలు మొదలయ్యాయి. కేరళలో గత 24 గంటల్లో 192 కేసులు నమోదు కాగా.. గుజరాత్‌లో 107, బెంగాల్‌లో 58, కర్ణాటకలో 15, ఆంధ్రప్రదేశ్‌లో 12 కొత్త యాక్టివ్ కేసులు వెలుగుచూశాయి. అత్యధిక పాజిటివ్ కేసుల్లో కూడా కేరళ ముందు స్థానంలో ఉంది. ఆ తర్వాత ఢిల్లీ, మహారాష్ట్ర, గుజరాత్, పశ్చిమబెంగాల్, కర్ణాటక, ఉత్తర్‌ప్రదేశ్, రాజస్థాన్ ఉన్నాయి. అయితే ప్రస్తుతం కేసుల వ్యాప్తికి కారణమైన ఒమిక్రామ్ సబ్‌వేరియంట్లు, లీనియేజ్‌లు అప్పర్ రెస్పిరేటరీ పైనే ప్రభావం చూపుతుంన్నందున ఎక్కువగా భయపడాల్సిన అవసరం లేదని నిపుణులు అంటున్నారు.

## ట్రాఫిక్ కష్టాలకు చెక్.. అస్త్రం యాప్ ప్రారంభం..

ట్రాఫిక్ కష్టాలకు చెక్పెట్టేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. సాంకేతికత సాయంతో వాహనదారుల ఇబ్బందులు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత అస్త్రం యాప్‌ను ప్రారంభించారు. విశాఖపట్నం వాసిగా ట్రాఫిక్ కష్టాలను తాను ప్రత్యక్షంగా చూసినట్లు వంగలపూడి అనిత తెలిపారు. ట్రాఫిక్ ఇబ్బందులను పరిష్కరించాలనే ఉద్దేశంతో.. పబ్లిక్ ఫ్రెండ్లీగా ఉండేలా యాప్ తేవాలని ఆలోచించినట్లు వంగలపూడి అనిత చెప్పారు. ఈ క్రమంలోనే అస్త్రం యాప్ తీసుకువచ్చినట్లు వంగలపూడి అనిత వెల్లడించారు. మూడు నెలల్లోగా అస్త్రం యాప్‌ను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెస్తామని వివరించారు. ఈ యాప్ పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే విశాఖ వాసులకు ట్రాఫిక్ కష్టాలు తప్పినట్టే..మరోవైపు ఎన్టీఆర్ జిల్లా పోలీసులు సైతం ఇప్పటికే అస్త్రం యాప్‌ను ప్రారంభించారు. విజయవాడ వాసులను ట్రాఫిక్ కష్టాల తప్పించేందుకు అస్త్రం




యాప్‌ను గతేడాది అక్టోబర్ నెలలో ప్రారంభించారు. యాక్షనబుల్ ఇంటెలిజెన్స్ ఫర్ సస్టైనబుల్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ పేరుతో పైలెట్ ప్రాజెక్టు కింద విజయవాడలో ఈ యాప్ అందుబాటులోకి తెచ్చారు. డ్రోన్లు, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా.. ట్రాఫిక్ పోలీసులకు వాహనాల రాకపోకలపై సమాచారం అందిస్తూ.. ట్రాఫిక్ రద్దీని నియంత్రించనున్నారు. అస్త్రం యాప్‌ను హైదరాబాద్‌కు చెందిన ఇంజనీరింగ్ కన్సల్టెంట్ ఆర్కాడిస్‌తో కలిసి రూపొందించారు. గూగుల్ మ్యాప్స్, మై మ్యాప్స్, ఓలా, ఉబర్ నుంచి అస్త్రం యాప్.. ట్రాఫిక్ అప్‌డేట్‌ల సమాచారాన్ని సేకరిస్తుంది. అలాగే వాట్సాప్, టెలిగ్రామ్ ద్వారా రియల్ టైమ్‌లో ట్రాఫిక్ సిబ్బందిని అలర్ట్ చేస్తుంది. ఎక్కడైనా ట్రాఫిక్ సమస్యలు ఏర్పడితే.. ట్రాఫిక్ పోలీసులు ఆ ప్రదేశానికి చేరుకుని 10 నిమిషాల కంటే తక్కువ సమయంలో చేరుకుని.. ట్రాఫిక్‌ను క్లియర్ చేసేలా దీనిని రూపొందించారు. ఒకవేళ ట్రాఫిక్ సమస్య పెద్దగా ఉంటే ప్రత్యామ్నాయ మార్గాలను ప్లాన్ చేసుకోవడానికి వీలుగా వాహనదారులకు.. వాహనాలు ఎన్ని కిలోమీటర్ల మేర నిలిచిపోయాయనే వివరాలను ఈ యాప్ చేరవేస్తుంది. కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి ప్రత్యేక బృందం ట్రాఫిక్ కదలికలను పర్యవేక్షిస్తూ.. ట్రాఫిక్‌కు తగిన విధంగా గ్రౌండ్ లెవల్ సిబ్బందిని అప్రమత్తం చేస్తుందని అధికారులు చెప్తున్నారు.

### తిరుమల శ్రీవారి దర్శనానికి 24 గంటల సమయం

తిరుపతి: తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. ఆదివారం సెలవుదినం వెంకన్న సర్వదర్శనం కోసం తిరుమలకు అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. దీంతో స్వామివారి దర్శనం కోసం వైకుంఠ కాంప్లెక్స్ లోని అన్ని కంపార్టుమెంట్లు నిండిపోయి వెలుపల క్యూ లైన్‌లో భక్తులు వేచి ఉన్నారు. ఈ క్రమంలో స్వామివారి సర్వదర్శనానికి భక్తులకు 24 గంటల సమయం పడుతోంది. ఇక, శనివారం తిరుమల వెంకన్నను 88,257 మంది భక్తులు దర్శించుకున్నారు. వీరిలో 45,068 మంది భక్తులు శ్రీవారికి తలనీలాలు సమర్పించారు. నిన్న హుండీ ఆదాయం రూ.3.68 కోట్లుగా ఉందని టిటిడి అధికారులు వెల్లడించారు.

## సంపాదకీయం

### బెడిసికొట్టిన స్నేహబంధం

స్వచ్ఛమైన ప్రేమానురాగాలు, అభిమానం, ఆప్యాయతలే స్నేహానికి పెట్టుబడులు. అది కాదని, పరస్పర స్వార్థ ప్రయోజనాలను ఆశించి చేసే స్నేహబంధం మూణ్నాళ్ల ముచ్చటగానే మిగులుతుంది. ఇందుకు డొనాల్డ్ ట్రంప్ –ఎలాన్ మస్క్‌లను ఉదాహరణగా చెప్పుకోవచ్చు. నిన్నటివరకూ చెట్టాపట్టాలేసుకుని తిరిగిన ఈ స్నేహితులు ఇప్పుడు ఉప్పూనిప్పూలా మారి, ఒకరిపై ఒకరు బహిరంగంగా ఆరోపణలు గుప్పించుకుంటున్నారు. తన మద్దతు లేకుంటే, ఈసారి ట్రంప్ గెలిచేవారు కాదని మస్క్ అంటే, టెస్లా వ్యాపార విస్తరణకోసం మస్క్ ఒత్తిడి తెచ్చారని, తాను అంగీకరించకపోవడంతో ఇప్పుడు తనతో విభేదిస్తున్నారని ట్రంప్ అంటున్నారు. నిజానికి ఈ ఇద్దరి మధ్య గాఢమైన అనుబంధం ఎప్పుడూ లేదు. ఒకప్పుడు ట్రంప్ పేరు చెబితేనే మస్క్ మండిపడేవారు. అధ్యక్ష పదవికి ట్రంప్ సరిపోరని బాహాటంగానే విమర్శించేవారు. ఇదంతా 2016 నాటిమాట. ఆ తర్వాత ట్రంప్ గెలిచే సూచనలు ఉన్నాయని పసిగట్టిన మస్క్, ఆయనకు దగ్గరయ్యారు. ట్రంప్ గెలిచీ గెలవగానే ఆర్థిక సలహా మండలిలో సభ్యుడిగా మస్క్‌ను నియమించారు. అయితే పారిస్ వాతావరణ ఒప్పందంనుంచి అమెరికా తప్పుకోవాలన్న ట్రంప్ నిర్ణయంతో విభేదించారు. ఈ చర్య అమెరికాకు నష్టం కలిగిస్తుందంటూ ప్రకటించి, పదవినుంచి వైదొలగారు. ఐదేళ్ల తర్వాత మరొకసారి వీరి మధ్య స్నేహబంధం చివుళ్లు వేసింది. ఈసారి కూడా స్వార్థ ప్రయోజనాలే అందుకు కారణమయ్యాయి. టెస్లా కంపెనీ విస్తరణ కోసం మస్క్, ఎన్నికల ప్రచారంలో నిధులకోసం ట్రంప్ దగ్గరయ్యారు. ప్రసిద్ధ శాస్త్రవేత్త థామస్ అల్వా ఎడిసన్‌తో మస్క్‌ను పోలుస్తూ ప్రపంచం గర్వించదగిన మేధావులలో ఆయన ఒకరంటూ అప్పట్లో ట్రంప్ చేసిన వ్యాఖ్యలపట్ల మేధావివర్గం ముక్కున వేలేసుకుంది. ఈసారి కూడా ట్రంప్ పదవీ బాధ్యతలు చేపట్టిన వెంటనే మస్క్‌కు కీలకమైన డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ (డోజ్) నిర్వహణ బాధ్యతలు అప్పజెప్పారు. ప్రభుత్వ వ్యవస్థలో సమూలమైన మార్పులు చేయడం ద్వారా ఖర్చులు తగ్గించడమే ఈ విభాగం లక్ష్యం. ప్రభుత్వ వ్యయాన్ని 2 లక్షల కోట్ల మేరకు తగ్గిస్తానని శపథం బూనిన మస్క్ గత ఆరు నెలల్లోనే వేలాది ఫెడరల్ ఉద్యోగుల పొట్టగొట్టడమే కాకుండా, ఎన్నో ప్రభుత్వ శాఖలను మూసివేయించారు. అయితే అకస్మాత్తుగా డోజ్ పదవికి ఆయన రాజీనామా చేయడం కలకలం సృష్టించింది. అమెరికా చట్టాల ప్రకారం ఎవరికీ 130 రోజులకుమించి ఈ హోదాను ఇవ్వకూడదు. అందువల్లనే మస్క్ వైదొలగుతున్నట్లు అప్పట్లో ప్రచారం జరిగినా, ట్రంప్‌తో పొసగడం లేదని, అందుకే మస్క్ రాజీనామా చేస్తున్నారని అప్పట్లోనే వార్తలు గుప్పుమన్నాయి. అది నిజమేనని తదనంతర పరిణామాలు రుజువు చేశాయి. ట్రంప్ ఇటీవల పట్టుబట్టి తెచ్చిన 'వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్ యాక్ట్' కు నిరసనగా మస్క్ తన పదవికి రాజీనామా చేశారు. ఈ బిల్లుకు ఇటీవల కాంగ్రెస్ దిగువ సభ ఆమోదం కూడా తెలిపింది. వ్యయ నియంత్రణకోసం డోజ్ పనిచేస్తుండగా, వ్యయాన్ని పెంచే ఈ బిల్లును తీసుకువచ్చినందుకు ఆయన తీవ్రస్థాయిలోనే నిరసన వ్యక్తం చేశారట. తాను పట్టిన కుందేటికి మూడే కాళ్లని మొండిగా వాదించే ట్రంప్ బిల్లును వెనక్కి తీసుకోవడానికి ససేమిరా అంగీకరించకపోవడంతో ఇద్దరికీ మధ్య చెడింది. దీనిపై మస్క్ బహిరంగంగానే తన అసంతృప్తిని వ్యక్తం చేస్తూ, ఈ బిల్లును ఆమోదించినందుకు కాంగ్రెస్ దిగువ సభ సభ్యుల్ని కూడా తప్పుపట్టారు. 'ఇది చాలా చెడ్డ బిల్లు. అయినా ఓటేశారంటే అది మీకే అవమానం' అంటూ విమర్శించారు. ఈ బిల్లు కారణంగా ద్రవ్యలోటు 2.5 ట్రిలియన్ డాలర్లకు పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే ఓపెన్ ఎఐ అనే కృత్రిమ మేధ సంస్థకు, యుఎఇకి మధ్య ఒప్పందాన్ని మస్క్ నిరసించినా, ట్రంప్ పట్టించుకోకపోవడం కూడా ఇద్దరి మధ్య దూరం పెరిగేందుకు కారణమైంది. ప్రస్తుతం ఈ ఇద్దరూ సోషల్ మీడియా వేదికగా ఆరోపణాస్త్రాలు సంధించుకుంటున్నారు. ట్రంప్‌తో విభేదించడంతో మస్క్‌కు చెందిన టెస్లా కంపెనీ మార్కెట్ విలువ 152 బిలియన్ డాలర్ల మేరకు తరిగిపోయింది. ఈ ఇద్దరి మధ్య గొడవల నేపథ్యంలో సామాజిక మాధ్యమాల్లో జోకులు పేలుతున్నాయి. ట్రంప్– మస్క్‌ల మధ్య 'కాల్పుల విరమణ' కు మోడీ ప్రయత్నించాలంటూ పలువురు నెటిజన్లు సరదాగా చేస్తున్న కామెంట్లు కార్యరూపం దాల్చే అవకాశం ఉండకపోవచ్చు. ఎందుకంటే, స్నేహం ముసుగులో స్వార్థ ప్రయోజనాల కోసం పాకులాడే ఈ ఇద్దరు పెద్ద మనుషులు మళ్లీ ఎప్పుడైనా ఒకటికావచ్చు!

# ఒంటరితనాన్ని ఓడించలేమా !

ఒంటరితనం ఓ మానసిక భావోద్వేగ ప్రక్రియ. కొందరికి ఒంటరితనం లేదా ఏకాంతం ఓ అద్భుత అవకాశంగా నిలిస్తే మరి కొందరిలో ఒంటరితనం ఓ అవాంఛనీయ అనారోగ్యకర సమస్యగా నిలుస్తున్నది. దాదాపు 50 శాతం జనాభా అంతర్ముఖులుగా ఒంటరితనాన్ని కోరుకుంటారు, అనారోగ్యాల బారిన పడతారు. కొందరికి ఒంటరితనం వరమయితే మరి కొందరికి అది శాపంగా మారుతోంది. పరిమిత ఒంటరితనం శారీరక, మానసిక వికాసానికి, సానుకూల భావనలు జనించడానికి దోహదపడుతుంది. మితి మీరిన ఒంటరితనం ప్రమాదకరంగా మారి చివరికి ప్రాణాంతకం కూడా అవుతుంది. ఒంటరితనాన్ని మనకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నాలు చేస్తే అది వ్యక్తి సంపూర్ణ శ్రేయస్సుకు ఉపకరిస్తుంది. ఒంటరితనానికి, ఏకాంతవాసానికి తేడా ఉన్నది. ఒంటరితనం అనేది ఒక భావోద్వేగ ప్రతికూల స్థితి. తాను ఇతరులతో కనెక్ట్ కావాలని కోరుకున్నప్పటికీ, వారి చుట్టు ఎవరూ లేరని భావించడాన్ని ఒంటరితనం అనవచ్చు. ఏకాంతం అనేది ఒక వ్యక్తి కావాలని ఒంటరిగా ఉండడం, తమ చుట్టు పక్కలకు దూరంగా ఉంటూ ఆలోచనలు చేయడం అని అర్థం చేసుకోవాలి. ఏకాంతం అనేది ఒక ఆశావహ ప్రయోజనకర మానసిక స్థితి.

ఒంటరితనం అవగాహన వారోత్సవాలు :

ఒంటరితనం అనేది రుగ్మతగా మారితే అత్యంత ప్రమాదకరం అవుతుందని, దాని పట్ల ప్రజలకు కనీస పరిజ్ఞానం అందించడానికి ప్రతి ఏట 09 నుంచి 15 జూన్ వరకు "ఒంటరితనం అవగాహన వారోత్సవాలు లేదా లోన్లీనెస్ అవేర్‌నెస్ వీక్" పాటించడం జరుగుతోంది. 2025 ఒంటరితనం అవగాహన వారం ఇతివృత్తంగా "ఒంటరితనాన్ని ఐక్యతతో ఎదుర్కొందాం" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తారు. సహజమైన మానవ భావోద్వేగ ఒంటరితనం పట్ల ప్రజల్లో కళంకంగా భావించబడుతున్న వేళ దానిని అధిగమించడానికి పౌర సమాజం కూడా కృషి చేయాలి. ఒంటరితనం పట్ల నిర్భయంగా, బహిరంగంగా చర్చలు చేయాలి. ఒంటరితనం వలయంలో చిక్కిన అభాగ్యులతో మాట్లాడుతూ వారితో మానవ సంబంధాలు, సంభాషణలు పెరిగే విధంగా చూద్దాం.

ఒంటరితనం దుష్ప్రభావాలు:

నిశ్శబ్ద రుగ్మతగా సమాజంలో వ్యాపిస్తున్న ఒంటరితనాన్ని ఒక దురాచారంగా లేదా ప్రతిష్టకు మచ్చగా నిలుస్తున్న వేళ దాని పట్ల అవగాహన కల్పించడం జరగాలి. దీర్ఘకాలం పాటు ఒంటరితనాన్ని అనుభవించిన వారిలో తీవ్రమైన అనారోగ్యాలు కలుగుతాయి. ఒంటరితనం హద్దులు మీరితే మతిమరుపు, హృదయనాళ అనారోగ్య సమస్యలు, స్ట్రోక్, నిరాశ, ఆందోళన, అకాల మరణాలు, అలసట, ఆత్మన్యూనత భావం, మానసిక ఒత్తిడి లాంటి అనారోగ్యాలు కలుగుతాయి. ఒంటరితనం ఫలితంగా శారీరక, మానసిక, భావోద్వేగ, సామాజిక ప్రతికూలతలతో పాటు మానవ సంబంధాల సమస్యలు ఉత్పన్నం అవుతాయి.

ఏకాంతవాసం వల్ల ప్రయోజనాలు:

కొందరు వ్యక్తుల్లో ఒంటరితనం లేదా ఏకాంతవాసం పలు ప్రయోజనాలను కూడా కలిగిస్తుంది. వ్యక్తిగత ఎదుగుదల, ఆత్మ విమర్శ చేసుకునే అవకాశం, గత లోపాలను సరిదిద్దుకునే ఆలోచనలు, రేపటి ప్రణాళికల రచనలు, తనలోని బలాలు/బలహీనతలను విశ్లేషించుకునే సదవకాశం, లక్ష్యాసాధన మార్గాల అన్వేషణలు, తన గూర్చి తాను ఆలోచించుకోవడం, సృజనశీల ఆలోచనలు, ఉత్పత్తికి ఊతం, ఏకాగ్రత పెరుగుదల, ఇతరుల ప్రభావాలకు దూరంగా స్వతంత్ర భావాలకు పట్టం కట్టడం, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం, సమతుల సామాజిక సంబంధాల్లో ప్రగతి, ఆత్మ విమర్శకు అవకాశం, విశ్రాంతి దొరకడంతో రేపటికి శక్తిని కూడగట్టుకోవడం లాంటి అనేక ప్రయోజనాలు ఒంటరితనానికి లేదా ఏతడకాంతవాసానికి ఉంటాయి.

ఒంటరితనాన్ని ఓడించడం ఎలా ?

ఒంటరితనాన్ని ఓడించి చురుకుగా, సరదాగా సమాజంతో మమేకం అవుతూ జీవితాన్ని ఆస్వాదించడానికి కొని చిట్కాలను తెలుసుకుందాం. మిత్రులు, బంధువులు, కుటుంబ సభ్యులతో కలివిడిగా ఉండడం, చొరవ తీసుకొని ఇతరులతో మాట్లాడడం, మన అభిరుచులకు తగిన బంధువులు/మిత్రులతో ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ వేదికల్లో గడపడం, మనకు ఇష్టమైన పనులను చేసి ఆలడనందాన్ని పొందడం, మన భావాలను దగ్గరి వారితో పంచుకోవడం/పరిష్కార మార్గాలను తెలుసుకోవడం, ఒంటరిగా, ముభావంగా ఉండే వారికి దగ్గర కావడం లాంటి చర్యలు ఒంటరితనమనే రుగ్మతను దూరం చేస్తాయి. ఒంటరితనాన్ని పరిమితం చేస్తూ, పౌర సమాజంతో దగ్గరవుతూ, సంతోష సాగరంలో మునుగుతూ, జీవితాన్ని సుసంపన్నం చేసుకుంటూ, ఎంపిక చేసుకున్న లక్ష్యాలను అధిగమిస్తూ, అందరి మన్ననలు పొందుతూ, చలాకీగా ప్రవర్తిస్తూ ఆయుకారోగ్యాలతో జీవితాంతం ఆనందంగా ఉందాం, ఆనందాన్ని పంచుదాం.

# తిరుమల జ్యేష్ఠాభిషేక మహోత్సవాలు



ఏడాది పొడవునా 365 రోజుల్లో 470కి పైగా ఉత్సవాలు తిరుమలలో జరుగుతాయి. వీటిలో సింహ భాగం సేవలు మలయప్ప స్వామికే. మూలవిరాట్టు ప్రతినిధిగా, ఉత్సవ మూర్తిగా ఎన్నో అభిషేకాలు, స్నపన తిరుమంజనాలు ఆయనకే. అంగాలు (నేత్రాలు, ముక్కు, చెవులు వంటివి), మహాంగాలు (శిరస్సు, కంఠం, ఉదరం, బాహువులు వంటివి), ఉపాంగాలు (కేశాలు, నఖం వంటివి), ప్రత్యాంగాలు (శంఖు చక్రాలు, మకుటం, పీఠం వంటివి) తరుగులకు గురయ్యే అవకాశం ఉంది. ఈ విధంగా జరగకుండా చూసేందుకు ఉత్సవ.మూర్తిని రక్షించే ప్రక్రియను భృగువు క్రియాధికారంలో వివరించారు. ఆ రక్షించే ప్రక్రియే జ్యేష్ఠాభిషేకం. దీన్ని సుగంధ తైల సమర్పణోత్సవం, అభిదేయక అభిషేకం అని కూడా పిలుస్తారు. నిత్యకల్యాణం పచ్చతోరణంలా విరాజిల్లే ఆనంద నిలయంలో జ్యేష్ఠాభిషేకానిది ప్రత్యేక స్థానం. ఏటా జ్యేష్ఠ మాసంలో జ్యేష్ఠా నక్షత్రానికి ముగిసేలా మూడు రోజులపాటు జరిగేదే ఈ ఉత్సవం. చంద్రుడు జ్యేష్ఠా నక్షత్రంలో కలిసి ఉన్న మాసంలో విశేషమైన సుగంధతైల సమర్పణం చేయాలని భృగువు వివరించారు. దీనివల్ల విష్ణుమూర్తి దివ్య తేజస్సుతో వెలుగొందుతారని చెప్పారు. దీని ప్రకారమే తిరుమలలో జ్యేష్ఠా భిషేకం జరుగుతోంది. జ్యేష్ఠాభిషేకం ప్రారంభం నాడు యధావిధిగా సుప్రభాతం, తోమాలసేవ, సహస్ర నామార్చన, నైవేద్యం, రెండో అర్చన, రెండో నివేదన జరిగిన అనంతరం మలయప్ప స్వామివారు ఆనంద నిలయం గర్భాలయం నుంచి నిత్య కల్యాణం జరిగే వేంకటరమణ కల్యాణ మంటపానికి చేరుకుంటారు. స్వామివారి సన్నిధిలో యాగశాలలో శాంతిహోమం చేస్తారు. శత కలశ ప్రతిష్ఠ, ఆవాహన, నవకలశ ప్రతిష్ఠ, ఆవాహన పూజలు నిర్వహిస్తారు. తర్వాత నివేదనలు, హారతులు సమర్పించి కంకణ ప్రతిష్ఠ చేస్తారు. అనంతరం స్వామి వారికి ఆర్ఘ్యపాద ఆచమనీయం సమర్పించి కంకణ ధారణ చేస్తారు. తర్వాత హోమాన్ని పూర్తి చేసి హోమ తిలకాన్ని స్వామివారికి దిద్దుతారు. వేద పండితులు శ్రీసూక్తం, పురుష సూక్తం, భూ సూక్తం వంటివి పఠిస్తుండగా శుద్ధ జలాలలో అభిషేకం చేస్తారు. తర్వాత పాలు, పెరుగు, తేనె, కొబ్బరి నీళ్లు, పసుపు నీళ్లతో, శత కలశాల్లోని జలాలతో స్వామికి స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. చివర్లో స్వామి, అమ్మవార్లను చందనంతో అలంకరిస్తారు. తర్వాత నవ కలశాల్లోని జలాలతో అభిషేకిస్తారు. ఆ జలాలను అర్చక స్వామి శిరస్సుపై చల్లుకుని భక్తులందరిపై పురోభవ అని చిలకరిస్తారు. తర్వాత స్వామికి వస్త్రాలంకరణ, నివేదన జరుగు తాయి. ఇలా రెండో, మూడో రోజు కూడా జరుగుతుంది. జ్యేష్ఠాభిషేకం చివరిరోజు స్వామివారికి స్వర్ణ కవచం ధరింపజేస్తారు. వివిధ సేవలు, ఉత్సవాలను జరిపించుకుంటూ భక్తులకు దర్శనమిచ్చే శ్రీదేవి, భూదేవి సమేత మలయప్ప స్వామివారు ఎప్పుడూ కవచాన్ని ధరించి ఉంటారు. కేవలం జ్యేష్ఠాభిషేక సమయంలోనే స్వర్ణ కవచాన్ని తొలగిస్తారు. ఈ ఒక్క సందర్భంలోనే మలయప్ప నిజరూపంలో దర్శనమిస్తారు. ఏడాది పొడవునా కేవలం శుద్ధజలంతో మాత్రమే మలయప్ప స్వామికి శిరస్సు పై నుంచి అభిషేకం జరుగుతుంది. ఈ జ్యేష్ఠాభిషేకంలో మాత్రమే స్వామిని అన్ని ద్రవ్యాలతో అభిషేకిస్తారు. దీనిని 'అభిధేయక అభిషేకం' అని కూడా అంటారు. ఈ ఏడు తిరుమల శ్రీవారి ఆలయంలో జూన్ 9 నుండి 11వ తేదీ వరకు మూడు రోజుల పాటు జ్యేష్ఠాభిషేకం జరుగనుంది. మొదటిరోజు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామికి హోమాలు, అభిషేకాలు, పంచామృత స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. తర్వాత స్వామి, అమ్మవార్లకు వజ్రకవచం అలంకరించి పురవీధుల్లో ఊరేగిస్తారు.

రెండో రోజు ముత్యాల కవచ సమర్పణ చేసి ఊరేగిస్తారు. మూడో రోజు కూడా తిరుమంజనాదులు పూర్తిచేసి బంగారు కవచాన్ని సమర్పించి ఊరేగింపు నిర్వహిస్తారు. ఈ బంగారు కవచాన్ని మళ్లీ జ్యేష్ఠాభిషేకంలోనే తీస్తారు. అంతవరకు సంవత్సరం పొడవునా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు బంగారు కవచంతోనే ఉంటారు.

# సుదీర్ఘ రాజకీయ అనుభవశాలి ఆచార్య రంగా

గోగినేని రంగనాయకులు... ఈ పేరు అంతగా ప్రాచుర్యం లేనిది. ఈ పేరు చెపితే దేశంలో గుర్తు పట్టే వారు దాదాపు ఉండక పోవచ్చు. ఆయన ఒక నిబద్దత కలిగిన పాతతరం రాజకీయ నాయకులు.


ఆయనను భారత రైతాంగ ఉద్యమపితగా భావిస్తారు. సుదీర్ఘ పార్లమెంటేరియన్‌గా గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లోకి ఎక్కిన ప్రజాప్రతినిధి. లోక్‌సభలోనూ, ఇటు రాజ్యసభలోనూ 60 ఏళ్ళు రైతుల పక్షాన పోరాడిన నాయకులు. రాజకీయ అవగాహన కలిగిన వారికి ఇప్పుడు ఆయనెవరో స్ఫురణకు వచ్చి ఉంటుంది. రైతాంగ విధానాలకు మద్దతు నిచ్చిన ఆయనే సుధీర్ఘ రాజకీయ నేపథ్యం ఉన్న ఆచార్య ఎన్.జి.రంగా.

ఆచార్య రంగా (నవంబరు 7, 1900 – జూన్ 9, 1995) భారత స్వాతంత్ర్య సమర యోధులు, పార్లమెంటు సభ్యులు, రైతు నాయకుడు. 1935లో తొలిసారి కేంద్ర శాసనసభకు సభ్యులై అప్పటి నుంచి మరణించే వరకు నిరంతరం పార్లమెంటేరియన్ గానే కొనసాగారు. రంగా, 1900, నవంబరు 7 న గుంటూరు జిల్లా నిడుబ్రోలులో గోగినేని నాగయ్య, అచ్చమాంబ దంపతులకు జన్మించారు. నిడుబ్రోలులో ప్రాథమిక విద్యను ముగించుకొని, గుంటూరు ఆంధ్రా క్రిష్టియన్ కళాశాల నుండి పట్టభద్రు లైనారు. 1924లో భారతీ దేవితో రంగా వివాహం జరిగింది. 1926 లో ఆక్స్‌ఫర్డ్ విశ్వ విద్యాలయం నుండి అర్థ శాస్త్రములో బి.లిట్ పొంది భారత దేశానికి తిరిగి వచ్చిన తర్వాత మద్రాసు లోని పచ్చయప్ప కళాశాలలో ఆర్థిక శాస్త్ర ఆచార్యునిగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు. ఆయన ప్రధానంగా హేతువాది. 1930లో మహాత్మా గాంధీ పిలుపుకు స్పందించి రంగా భారత స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు. 1933లో రైతు కూలీ ఉద్యమానికి నేతృత్వం వహించారు. కిసాన్ కాంగ్రెస్ పార్టీని స్థాపించారు. రైతుకూలీల పరిస్థితిపై గాంధీతో చారిత్రాత్మక చర్చలు జరిపారు. ఈ చర్చలలోని ముఖ్యాంశాలపై "బాపు దీవెనలు" అన్న పేరుతో రంగా ఒక పుస్తకాన్ని వెలువరించారు. ఆంధ్రలో తొలిసారి రాజకీయ పాఠశాలలను ప్రారంభించిన ఖ్యాతి రంగాదే. నిడుబ్రోలులో రామనీడు పేరుతో రాజకీయ పాఠశాలను ఏర్పాటు చేసారు. 1933వ సం.లో రంగా స్థాపించిన రాజకీయ విద్యాలయాన్ని మహాత్మాగాంధీ ప్రారంభించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రులు నారా చంద్రబాబు నాయుడు , కొణిజేటి రోశయ్య కూడా రంగా శిష్యులే. ఆ పాఠశాల గత మధుర స్మృతులకు సజీవ సాక్ష్యంగా నేటికి నిడుబ్రోలులో కొనసాగుతుంది. తొలి రాజకీయ పాఠశాలలో పుచ్చలపల్లి సుందరయ్యతో సహా కొందరు కమ్యూనిసులూ పాల్గొన్నారు. రంగా ఆంగ్లంలోను, తెలుగులోను మంచి రచయిత. 'హరిజన నాయకుడు' అనే నవల కూడా రాశారు. ఆంధ్ర రాజకీయాలలో గాంధీ అనుచరుడిగా పట్టాభి సీతారామయ్య ఉండగా, రంగా గాంధీకి సన్నిహితుడు కాలేక పోయారు. అయినా పార్టీ సిద్ధాంత పరంగా గాంధేయుని గానే కొనసాగారు. సుభాస్ చంద్రబోస్ అంటే ఇష్టపడేవారు. 1937 నుంచి వాహిని అనే పత్రికను నడిపారు. 1938 నాటికే ఇందులాల్ యాగ్నిక్‌తో కలిసి కిసాన్ సభలు నిర్వహించారు. ప్రకాశం పంతులుతో కలిసి ఆంధ్ర రాజకీయాలలో కీలక పాత్ర వహించిన రంగాకు చాలా మంది శిష్యులు ఉండేవారు. గౌతు లచ్చన్న, పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి, కందుల ఓబుల రెడ్డి, చేగిరెడ్డి బాలిరెడ్డి, ఎన్.వి. నాయుడు, నీరుకొండ రామారావు, బీశెట్టి అప్పారావు, పి.రాజగోపాల నాయుడు ఇత్యాదులు ఎందరో రంగా పిలుపు నందుకొని రాజకీయాలలో ప్రవేశించారు. స్వాతంత్ర్య పోరాటంలో నిర్విరామంగా పాల్గొన్న రంగా అనేక పర్యాయాలు జైలు పాలయ్యారు. జైళ్ళలోకూడా రాజకీయ ఖైదీలకు పాఠశాలలు నిర్వహించారు. ఇంగ్లాండ్‌లోని ఆక్స్‌ఫర్డ్ విశ్వ విద్యాలయంలో ఉన్నత విద్యాభ్యాసం చేశారు.

మద్రాసు లోని పచ్చయప్పాస్ కళాశాలలో ఆర్థిక శాస్త్రాచార్యుడిగా చేరి నాలుగేళ్ళ పాటు ఉన్నప్పుడు రంగాకు విద్యార్థిగా అన్నాదొర్కె తమిళనాడు ముఖ్యమంత్రి) ఉండేవారు.

రంగా, అంతర్జాతీయ వ్యవసాయ ఉత్పత్తిదారుల సమాఖ్య వ్యవస్థాపకులలో ఒకరు. 1946లో కోపెన్ హేగెన్‌లో జరిగిన ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ సదస్సులో, 1948లో శాన్ ఫ్రాన్సిస్కోలో జరిగిన అంతర్జాతీయ శ్రామిక సంస్థ సదస్సులోనూ, 1952లో ఒట్టావాలో జరిగిన అంతర్జాతీయ కామన్వెల్త్ పార్లమెంటరీ సదస్సులోను, 1954లో న్యూయార్కులో జరిగిన ఇంటర్నేషనల్ పెజెంట్ యూనియన్, 1955లో టోక్యోలో జరిగిన ఆసియన్ కాంగ్రెస్ ఫర్ వరల్డ్ గవర్నమెంటులోను భారత దేశం తరఫున ప్రతినిధిగా పాల్గొన్నారు. స్వాతంత్ర్యానంతరం తొలి ఎన్నికలు వచ్చేనాటికి ముఠా తగాదాల కారణంగా రంగా కాంగ్రెస్ పార్టీ నుంచి బయటకు వచ్చి కృషికార్ లోక్ పార్టీ స్థాపించారు. ఆ ఎన్నికలలో చిత్తూరు, శ్రీకాకుళం జిల్లాల్లో మాత్రమే కృషికార్ లోక్ పార్టీ అభ్యర్థులు గెలిచారు. తరువాత సహకార రంగ వ్యవసాయానికి బద్ధ వ్యతిరేకి అయిన రాజాజీతో కలిసి స్వతంత్ర పార్టీని స్థాపించారు. రంగా స్వతంత్ర పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులై ఒక దశాబ్దం పాటు నిర్వహించారు. 1962 సార్వత్రిక ఎన్నికలలో పార్టీ 25 స్థానాలలో గెలిచి బలమైన ప్రతి పక్షముగా రూపుదిద్దు కొన్నది. 1972లో రంగా తిరిగి కాంగ్రెస్ (ఐ)లో చేరి, ఇందిరా గాంధీ కి సన్నిహితులై చివరి వరకూ కాంగ్రెస్ లోనే కొనసాగారు.

నెహ్రూ నాయకత్వాన్ని, ఆయన ప్రతిపాదించిన సహకార వ్యవసాయాన్ని కాదని దేశ వ్యాప్తంగా స్వతంత్ర పార్టీ ఏర్పడగా, దానికి తొలి అధ్యక్షులుగా ఆచార్య రంగా ఉన్నారు. రాజగోపాలా చారి, మినూ మసానీ, పీలూ మోడీ, రత్నస్వామి, బెజవాడ రామచంద్రా రెడ్డి మొదలైనవారు ఎందరో రంగాతో చేతులు కలిపారు. కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా ఏర్పడిన పార్టీలో డాక్టర్ మర్రి చెన్నారెడ్డి కూడా తొలిదశలో ఉన్నారు. క్రమేణా స్వతంత్ర పార్టీకి రంగా దూరం అవుతూ వచ్చారు. జాతీయ నాయకులలో అంబేద్కర్‌తో రంగా సన్నిహితంగా ఉండేవారు. రాజ్యాంగ సభకు



అంబేద్కర్ పేరును ప్రతిపాదించడంలో ఆయన కీలకపాత్ర వహించారు. ఆంధ్రలో సంస్కరణ వివాహాలను రంగా ప్రోత్సహించారు.

1952 నుండి 62 వరకు తెనాలి, 62 నుండి 67 వరకు చిత్తూరు, 67 నుండి 70 వరకు శ్రీకాకుళం, 80 నుండి 84, 84 నుండి 89 వరకు, 89 నుండి 91వరకు మూడుసార్లు వరుసగా గుంటూరు లోకసభ నియోజకవర్గ స్థానాలకు ప్రాతినిథ్యం వహించారు.

1946లో కోపెన్ హేగన్‌లో జరిగిన వ్యవసాయ సమాఖ్యలో పాల్గొన్నారు. 1952లో కామన్వెల్త్ పార్లమెంటరీ సమావేశంలో పాల్గొని అటావా నగరంలో ప్రసంగించారు. 1954లో న్యూయార్క్‌లో జరిగిన అంతర్జాతీయ రైతు సమాఖ్యలో ప్రధానోపన్యాసం చేశారు. 1955లో టోక్యోలో జరిగిన 'ఏషియన్ కాంగ్రెస్ ఫర్ వరల్డ్ గవర్నమెంట్' సభలో సుదీర్ఘోపన్యాసం చేశారు. రైతు సమస్యల్ని అంతర్జాతీయ సభల దృష్టికి తీసుకువచ్చారు. పొగాకు, పత్తి రైతుల, చేనేత కార్మికుల సమస్యలకు అధిక సమయాన్ని వినియోగించారు. ఇంగ్లీషులోనూ, తెలుగులోనూ పుంఖాను పుంఖంగా రచనలు చేశారు. రైతులు విప్లవోద్యమాలలో నిర్వహించిన పాత్రను అధ్యయనం చేసి రివల్యూషనరీ పెజంట్స్, ది క్రెడో ఆఫ్ వరల్డ్ పెజంట్స్ అనే గ్రంథాలు రాశారు.

రంగా సుదీర్ఘ కాలం పార్లమెంట్ సభ్యునిగా రికార్డు సృష్టించి, గిన్నీస్ బుక్‌లోకి ఎక్కారు. సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎలాంటి పదవులు లేకుండా ప్రతిష్ఠాత్మకమ్మైన నీతివంతమ్మైన రాజకీయాన్ని పాటించి,95 సంవత్సరాల వయస్సులో ఆయన అనారోగ్యంతో 1995 జూన్ 9వ తేదీన నిడుబ్రోలులోని ఆయన స్వగృహమైన గోభూమిలో తుది శ్వాస విడిచారు.

# తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నగ్రామస్తులు



పెద్దపల్లి జిల్లా: జూన్, 8, (వుదయం) ప్రతినిధి: కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మొట్లపల్లి గ్రామంలో వేసవి కాలంలో ఎండలు పెరిగినప్పటినుంచే తాగునీటి సమస్య గంభీరంగా మారింది. చాలా ఇంట్లకు కనీసం తాగునీరు అందడం లేదు. ఈ ప్రాథమిక సమస్యను కూడా పరిష్కరించడంలో పాలకులు విఫలమవుతున్నారు. గ్రామస్తులు ఎన్నిసార్లు అడిగినా సిబ్బంది సరైన సమాధానం ఇవ్వకుండా, వెటకారం చేస్తూ, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.

పంచాయతీ సిబ్బంది, నల్లాల డ్రైవర్ నుంచి మున్సిపాలిటీ సిబ్బంది వరకు ప్రజలు అడిగిన సాధారణ ప్రశ్నలకు కూడా సమాధానం ఇవ్వకపోవడం, “చూడుదాం” అన్నట్లుగా ప్రవర్తించడం సమస్యను మరింత తీవ్రతరం చేస్తోంది. సమస్యలు చెప్పాలంటే గ్రామస్తులు భయపడే పరిస్థితి ఏర్పడింది. సిబ్బంది సరైన సమాధానాలు ఇవ్వకపోవడం, అధికారపరమైన తీరు లోపించడం వల్ల గ్రామస్తులు ఇంకా ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలు తక్షణమే అధికారులు, స్థానిక నాయకులు, సిబ్బంది బాధ్యతగా వ్యవహరించి సమస్యను పరిష్కరించాలంటూ డిమాండ్ చేస్తున్నారు. అడిగిన ప్రశ్నలకు మర్యాదపూర్వకంగా, స్పష్టంగా సమాధానం ఇవ్వాలని, అవసరమైతే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామని చెబుతున్నారు. ముగింపు: సిబ్బంది ప్రవర్తనలో మార్పు రావాలని, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# వాకిటి శ్రీహరికి మంత్రి పదవి పై పేటలో సంబరాలు





నారాయణపేట టౌన్ జూన్ 8 (వుదయం ప్రతినిధి) మక్తల్ ఎమ్మెల్యే ముదిరాజ్ ముద్దుబిడ్డ వాకిటి శ్రీహరికి మంత్రి పదవి దక్కడంతో నారాయణపేట జిల్లా కేంద్రంలోని గొడుగు గేరి వీధిలో తన కుటుంబ సభ్యులు, నారాయణపేట కాంగ్రెస్ నాయకులు ఆదివారం సంబరాలు జరుపుకున్నారు. గొడుగు గేరి అభయాంజనేయ స్వామి ఆలయము దగ్గర కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు. జిల్లా కేంద్రంలో నూతనంగా ప్రారంభించిన బోయ ఎంకటి హాట్ కప్స్ టి కేఫ్ లో చరవాణి ముందు పెట్టుకొని చూస్తున్న కాంగ్రెస్ శివన్న సైన్యం నాయకులు సైతం సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి వేణుగోపాల్, శివన్న సైన్యం టీం సభ్యులు కురువ మనోజ్, గడ్డం వినోద్, మసి పవన్, సిద్ధాన్ లక్ష్మణ్, గొల్ల లక్ష్మణ్, అవుటి వీరేష్, జాజాపూర్ కార్తీక్, సాయి ప్రతాప్ , వంశీ, అనిల్ తో పాటు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు లబ్ధిదారులకు ముగ్గులు పోయించిన.

**-ఏఎంసీ చైర్మన్ నరకుడు వెంకటయ్య....**





పర్వతగిరి (వర్ధన్నపేట) జూన్ 8 (వృదయం ప్రతినిధి): ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర ప్రక్రియ ఇండ్ల నిర్మాణాలకు ముగ్గులు పోసిన వర్ధన్నపేట ఎఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య %డ% కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం %డ% కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పోషాల వెంకన్న గౌడ్ ఆదివారం వర్ధన్నపేట మండలం లోని వివిధ గ్రామాలలో రంధన్ తండా, చంద్రు తండా,ఇల్లంద, కట్రీయాల,చెన్నారం,దివిటిపెల్లి గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో బాగంగా మంజూరు అయిన ఇండ్ల నిర్మాణాలకు ముగ్గులు పోయడం జరిగింది. ఈ సందర్భంగా ఎఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య %డ% మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం %డ% జిల్లా సీనియర్ నాయకులు పోషాల వెంకన్నగౌడ్ లు విలేఖర్లతో మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజక వర్గ అభివృధి ప్రదాత,పేదల పెన్నిధి,బలహీన వర్గాల ఆశా జ్యోతి వర్ధన్నపేట శాసన సభ్యులు కేఆర్ నాగరాజు గారి ఆదేశాల మేరకు మండలంలోని గ్రామాలు తిరిగి ఇందిరమ్మ ఇండ్ల కు ముగ్గులు పోయడం జరిగింది ఈ కార్యక్రమములో బండారి సతీష్ గౌడ్, కునూర్ సుధాకర్ గౌడ్, ఓబీసీ జిల్లా కార్యదర్శి గజ్జెల సదయ్య,మైనార్టీ మండల అధ్యక్షుడు %డ% మాజీ ఉప సర్పంచ్ %డ% ఇందిరమ్మ కమిటీ సభ్యుడు ఎండి అక్బర్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాంపెల్లి రవీందర్,తీగల సునీత గౌడ్, తాటికాయల కుమారస్వామి,దొమ్మటి రాము గౌడ్,ఎలికట్టే చిన్న రాజు లు పాల్గొనడం జరిగిందని తెలిపారు.

# భూమి పూజ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి.





ధర్మసాగర్ జూన్, 8, (వుదయం) ప్రతినిధి హనుమకొండ జిల్లా, ధర్మసాగర్ మండల కేంద్రంలో రెడ్డి రైతు పొదుపు సహాయ సహకార సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి,రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి , ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భవన నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, రెడ్డి రైతు పరపతి సంఘం భవన నిర్మాణాన్ని రెండు, మూడు అంతస్తులలో మహిళలకు, కుల సంఘానికి, రైతులకు ఉపయోగపడే విధంగా నిర్మాణం చేయాలని సూచించారు. భవన నిర్మాణానికి 10లక్షలు మంజూరు చేస్తున్నానని, త్వరలోనే మరో 10లక్షలు మంజూరు ఇస్తానని హామీ ఇచ్చారు. ధర్మసాగర్ రెడ్డిలకు మంచి గుర్తింపు ఉందని అన్నారు. రాజకీయంగా ఎన్ని విభేదాలు ఉన్నా కుల సంఘంగా అందరూ ఒక్కటిగా నిలవాలని సూచించారు. 6నెలలో భవన నిర్మాణం పూర్తి చెసి ప్రారంభోత్సవం చేసుకోవాలని తెలిపారు. గడిచిన ఏడాది కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి 800 కోట్ల నిధులు తీసుకువచ్చానని, మార్చి 16న సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా వచ్చి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారని తెలిపారు. రానున్న రోజులలో మరిన్ని నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని, దానికి మీ అందరి సహకారం ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ రాజిరెడ్డి, రైతు సంఘం అధ్యక్షులు రాంచంద్రారెడ్డి, జయపాల్ రెడ్డి, రెడ్డి సంఘం నాయకులు, రెడ్డి కులస్తులు, స్థానిక ప్రజా ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నవత శివాజీని సన్మానించిన ఆరే సంక్షేమ సంఘం నాయకులు..



పరకాల జూన్ 8(వుదయం ప్రతినిధి): ఆరే సంక్షేమ సంఘం పరకాల మండల మరియు పట్టణ శాఖ తరపున ఆరే సంక్షేమ సంఘం హనుమకొండ జిల్లా కార్యదర్శిగా మరియు పరకాల ఎరువులు పురుగు మందులు విత్తనాల డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన వాడికారి శివాజీ నవత బ్రదర్ షాపు ప్రొప్రైటర్ ని ఆరే కుల సంక్షేమ సంఘం పరకాల మండల నాయకులు పూలమాలలతో శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పరకాల మండల అధ్యక్షులు ఎడ్డే రమేష్ బాబు ప్రధాన కార్యదర్శి అడ గాని జనార్దన్ రావు టౌన్ అధ్యక్షులు నాగుర్ల శ్రీనివాసరావు కత్మండి సాంబశివరావు,దేవకారి ప్రకాష్ రావు కథం సతీష్ , మటికే నాగేశ్వరరావు,లింగంపల్లి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# సురక్షితమైన ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



ఎమ్మెల్యే జారె జూన్ 8 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆదివారం నాడు దమ్మపేట మండలం మొద్దులగూడెం గ్రామాన్ని స్వయంగా సందర్శించి పరిశీలించారు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో జరిగే పనులను గమనించిన ఆయన నాణ్యతగా వేగంగా పనులు కొనసాగించాలని సంబంధిత అధికారులకు కాంట్రాక్టర్లకు సూచనలు చేశారు ప్రతి ఇంటి నిర్మాణంలో నాణ్యత అత్యవసరమన్నారు ప్రభుత్వ లక్ష్యం ప్రతి అర్హుడికి సురక్షితమైన నివాసం కల్పించడమని ఆ లక్ష్యం నెరవేరే క్రమంలో ఎటువంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు అనంతరం అదే గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన తంగెళ్లమూడి పోలయ్య కుటుంబాన్ని పరామర్శించి పార్టీ పరంగా అండగా నిలబడతామన్నారు అదేవిధంగా గండుగులపల్లి డబల్ బెడ్ రూమ్ కాలనీలో తాటి వారి వివాహ వేడుకలో పాల్గొని తాటి శ్రీను,కుమారి దంపతుల కుమారుడు నాగరాజు - రేవతి, నవ దంపతులను దీవించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రకృతి వ్యవసాయంతో లాభాలు పొందండి

**జిల్లా వైద్యాధికారి డాక్టర్ జయచంద్ర మోహన్**





నారాయణపేట టౌన్ జూన్ 8 (వుదయం ప్రతినిధి) ప్రకృతి వ్యవసాయంతో అనేక లాభాలు పొందవచ్చు అని నారాయణపేట జిల్లా వైద్యాధికారి, ప్రకృతి ప్రేమికుడు డాక్టర్ జయచంద్ర మోహన్ అన్నారు. ఆయన వ్యవసాయ క్షేత్రంలో ఆదివారం రైతులకు ప్రకృతి వ్యవసాయంపై పలు సలహాలు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సుభిక్ష అగ్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొత్తగా ప్రకృతి వ్యవసాయం చేయడానికి ముందుకు వచ్చిన 18 మంది రైతులకు ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కల్పించారు. 18 మంది రైతులకు ఒక్కొక్కరికి 25 కేజీల మనదేశ రకం మైసూరుమల్లిగా, కుజిపటాలియా, వరి విత్తనాలు అందజేశారు. అంతేకాక ప్రతి ఒక్క రైతుకి ముందుగా 5 కేజీల మన దేశ వరి విత్తనాలను 18 మంది రైతులకు ఉచితంగా అందజేశారు. ఆ తర్వాత మరో 20 కేజీలు అందులో 10 కేజీలు సుభిక్ష అగ్రి ఫౌండేషన్ సంస్థ తరఫున ఇప్పించారు. మిగతా పది కేజీలు రైతులే తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సుభిక్ష అగ్రి ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ శ్యాంసుందర్, రైతు మహిళ దామరగిద్ద వెంకటమ్మ, తాళంకేరి రైతులు సురేష్,సతీష్, రాజు, అంజప్ప, కావలి అంజప్ప, మాలప్ప, గౌల మహేష్,అమ్మపల్లి రైతులు సతీష్, బాలప్ప, రమేష్, కొత్తపల్లి రైతులు బంగి రమేష్, బంగి అశోక్, గొల్లపల్లి రైతులు కురుమయ్య, దేవా,కార్తీక్, మంతన్ కోడు వెంకట్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన వేసవి కరాటే శిక్షణ శిబిరం.



పరకాల జూన్ 8 (వుదయం ప్రతినిధి): క్రియేటివ్ కరటే డో ఆధ్వర్యంలో మే 1 నుండి జూన్ 8 వరకు హనుమకొండ జిల్లా పరకాలలో ఉచిత కరాటే తైక్వాండో శిక్షణ తరగతులు హనుమకొండ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా క్రీడా అధికారి అశోక్ నేతృత్వంలో 38 రోజుల పాటు ఉచిత కరటే శిక్షణ శిబిరం స్థానిక బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో నిర్వహించినట్లు క్రియేటివ్ కరాటే డో వ్యవస్థాపకులు మాడ సంపత్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శిక్షణలో బాలబాలికలు 60 మంది పాల్గొని టెక్నిక్స్ సెల్ఫ్ డిఫెన్స్ కటా స్పారింగ్ కర్ర సాము నాన్ చాక్స్ విభాగాలలో శిక్షణ పొందారు. నేటితో శిక్షణ శిబిరం పూర్తయిన నేపథ్యంలో విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది. ఇన్చార్జి సీనియర్ మాస్టర్స్ బొట్ల స్వామి. జూనియర్ మాస్టర్స్ బండి సాయి చరణ్ సాయి తేజ్. మేకల ప్రత్యూష రాజ్ లక్కం దీపక్ లు ఈ కార్యక్రమమును నిర్వహించడం జరిగింది.

# డాక్టరేట్ కాకర్లకు బాధ్యతను పెంచింది

**జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్**




నారాయణపేట టౌన్ జూన్ 8 (వుదయం ప్రతినిధి) కాకర్ల భీమయ్యకు డాక్టరేట్ అవార్డు రావడంతో మరింత బాధ్యత పెరిగిందని జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ అన్నారు. డాక్టరేట్ అవార్డు పొందిన కాకర్ల భీమయ్య నివాసంలో ఆదివారం ఆయనను ఘనంగా శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి తక్కువ సమయంలో డాక్టరేట్ పొందిన కాకర్ల భీమయ్యకు అభినందనలు తెలుపుతూ సమాజ సేవలో నిమగ్నమైన ఆయనకు సరైన అవార్డు వచ్చిందని కొనియాడారు. ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి సేవలు చేస్తున్నారని ఈ సేవలను గుర్తించిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ తమిళనాడు లోని కన్యాకుమారి వారు ఈ అవార్డును అందజేసినట్లు ఆయన గుర్తు చేశారు. ఇలాంటి సేవ కార్యక్రమాలను మరెన్నో చేసి అభివృద్ధి చెందాలని మరిన్ని అవార్డు పొందాలని ఆయన కొనియాడారు. అంతేకాక అఖిలభారత అయ్యప్ప దీక్ష రాష్ట్ర ప్రచార సమితి ఆధ్వర్యంలో సైతం ఎన్నో సేవలు చేస్తున్నారని, సురేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను, వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు పాత బస్టాండ్ ఆవరణలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి సేవలు చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. సమాజం కోసం పాటుపడుతూ సమాజంలో మరిన్ని సేవలు చేసేందుకు ఆ భగవంతుడు తనకు ఆయురారోగ్యాలు ఇవ్వాలని మరిన్ని అవార్డు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కోయిలకొండ విద్యాసాగర్, ప్రసాద్ గౌడ్, చింతనారాయణ, చింత వెంకటయ్య,రామిరెడ్డి, మిర్చి వెంకటయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# జనంసాక్షి ఎడిటర్ రెహమాన్ పై పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలి

**-ఇథనాల్ ఫ్యాక్టరీ యాజమాన్యం పై కఠిన చర్యలు తీసుకోవాలి**

**-టీయూడబ్ల్యూజే (ఐజేయు) నాగర్ కర్నూల్ తాలూకా అధ్యక్షుడు సందు యాదగిరి,ప్రధాన కార్యదర్శి సాయిలు సాగర్**





నాగర్ కర్నూల్ జూన్ 08(వుదయం ప్రతినిధి) జోగులంబ జిల్లా రాజోలు మండలం పెద్దధన్వాడ గ్రామంలో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా అక్కడి 12 గ్రామాల ప్రజలు నిరసన వ్యక్తం చేయగా, ఇరువర్గాల మధ్య జరిగిన ఘటనతో ఎలాంటి సంబంధం లేని జనంసాక్షి పత్రిక సంపాదకుడు రెహమాన్ పై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలని టీయూడబ్ల్యూజే (ఐజేయు) నాగర్ కర్నూల్ తాలూకా అధ్యక్షుడు సందు యాదగిరి, ప్రధాన కార్యదర్శి సాయిలు సాగర్ లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వారు మాట్లాడుతూ పర్యావరణానికి, జల కాలుష్యానికి కారణమవుతున్న ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా ప్రజలు చేస్తున్న పోరాటానికి జనంసాక్షి పత్రిక కవరేజీ ఇవ్వడాన్ని జీర్ణించుకోలేని ఇథనాల్ ఫ్యాక్టరీ యాజమాన్యం ఇచ్చిన తప్పుడు పిర్యాదు తో స్థానిక పోలీసులు కక్ష పూరితంగా హైదరాబాద్ లో ఉన్న జనంసాక్షి ఎడిటర్ పై అక్రమంగా కేసును బనాయించడం సరైంది కాదని,ఇది ముమ్మాటికీ ప్రశ్నించే వారి గొంతు నొక్కడమేనని మండిపడ్డారు. రహెమాన్ పై పెట్టిన కేసును వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఇథనాల్ ఫ్యాక్టరీ యాజమాన్యంపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని,యాజమాన్యం ఇచ్చిన తప్పుడు ఫిర్యాదు పై సమగ్ర విచారణ జరిపించి జనంసాక్షి సంపాదకుడు రెహమాన్ పై పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

# ములకలపల్లి మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె



జూన్ 8 అశ్వరావుపేట, (వుదయం ప్రతినిధి): అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ములకలపల్లి మండలంలో పర్యటించి పాలవాగు గ్రామంలో శ్రీ ముత్యాలమ్మ అమ్మవారు పోతురాజుల విగ్రహ ప్రతిష్టా మహోత్సవంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా గ్రామస్తులు ఆలయకమిటీ బాధ్యులు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం మండలకేంద్రంలో గద్దే బుచ్చిబాబు అరుణ దంపతుల మనవరాళ్లు మనస్వి - కనిస్క ల ఓణీల అలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు కమలాపురం గ్రామంలో గుజ్జుల వారి వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# నిధులు మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు





జయశంకర్ భూపాలపల్లి జూన్ 08(వుదయం ప్రతినిధి) మహాదేవపూర్ ఉమ్మడి మండల అభివృద్ధి కోసం నిధుల మంజూరుకు కృషి చేసిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు కుదురుపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ కోట లక్ష్మి నమ్మయ్య కృతజ్ఞతలు తెలుపుతూ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఎన్ఆర్ఈజీఎస్,15 ఫైనాన్స్, డబ్ల్యూ డి %డ%సీడీ నిధుల నుండి గ్రామపంచాయతీ నూతన భవనాలు అంగన్వాడి కేంద్రాల భవనాల నిర్మాణం కోసం మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు భూపాలపల్లి జిల్లా కలెక్టర్ మహాదేవపూర్ ఉమ్మడి మండలానికి నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు మహాదేవపూర్ మండలంలోని కుదురుపల్లి గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణం కోసం 20 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేశారని నిధులు మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు కుదురుపల్లి గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు అదే కాక మండలంలోని రాపల్లి కోట గ్రామానికి సంబంధించి గ్రామపంచాయతీ నూతన భవనం కోసం 20 లక్షలు మహాదేవపూర్ మండలంలోని నూతన అంగన్వాడి భవనాల నిర్మాణం కోసం పలుగుల -2 (12 లక్షలు) మద్దులపల్లి -1 (12 లక్షలు) అంబటిపల్లి- 2 (12 లక్షలు) బెగులూరు -2 (12 లక్షలు) రూపాయల నిధులను మంత్రి శ్రీధర్ బాబు మంజూరు చేయించారని దానితోపాటు పలిమెల మండలంలోని లెక్కల గడ్డ గ్రామపంచాయతీ నూతన భవనం కోసం 20 లక్షలు నిధులను మంజూరు చేయించారని మహాదేవపూర్ ఉమ్మడి మండలం అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు

# వండర్ కిడ్స్ ప్లే స్కూల్ ప్రారంభించిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి



హనుమకొండ, జూన్ 08(వుదయం జిల్లా ప్రతినిధి) : హనుమకొండ విజయపాల్ కాలనీలో వండర్ కిడ్స్ ప్లే స్కూల్ ను ఆదివారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. 60వ డివిజన్ వడ్డేపల్లి పరిధిలోని విజయ్ పాల్ రెడ్డి కాలనీలో ఏర్పాటు చేసిన వండర్ కిడ్స్ ప్లే స్కూల్ ను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ ప్రారంభ చిన్నారుల భవిష్యత్తు బలపడాలంటే నాణ్యమైన ప్రాథమిక విద్య కీలకం అని, ఇలాంటి సంస్థలు నగర విద్యావ్యవస్థలో గణనీయమైన పాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ పాతకోటి శ్రీనివాస్ మాట్లాడుతూ తమ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తామని, ఇప్పటికే తమ ప్లే స్కూల్ లో అడ్మిషన్లు ప్రారంభం అయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమాలలో వండర్ కిడ్స్ ప్లే స్కూల్ కరస్పాండెంట్ పాతకోటి శ్రీనివాస్ , సెక్రటరీ రమాదేవి, కార్పోరేటర్ లు దాస్యం అభినవ్ భాస్కర్, గుజ్జుల వసంత మహేందర్ రెడ్డి, స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు, స్థానికులు పాల్గొన్నారు.

# యువతను చైతన్య పరుస్తున్న యువ చైతన్య సైకిల్ యాత్ర



మధిర జూన్ 8(వుదయం ప్రతినిధి) యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని గంజాయి డ్రగ్స్ బెట్టింగు వీటన్నింటిని ప్రభుత్వాలు అరికట్టాలని, చెడు అలవాట్లకు యువత దూరంగా ఉండాలని యువతను చైతన్యపరుస్తూ ఖమ్మం జిల్లా డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పది రోజుల నుండి డివైఎఫ్ఐ యువ చైతన్య సైకిల్ యాత్ర పేరుతో జిల్లా మొత్తం డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ ఆధ్వర్యంలో సైకిల్ యాత్ర చేస్తున్నారు. దీనిలో భాగంగా ఆదివారం సైకిల్ యాత్ర కొనిజర్ల మండలం చిన్న మునగాల గ్రామానికి రావడం జరిగింది. ఈ యాత్రకు చిన్న మునగాల్లోనే గ్రామస్తులు యువత పెద్ద ఎత్తున పూలు చల్లుకుంటూ ఘన స్వాగతం పలికారు. సంఘీభావం తెలిపిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లపల్లి కృష్ణ కొణిజర్ల మండలం సిఐటియు కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు,మండల ప్రజా సంఘాల నాయకులు జోనబోయిన అంజయ్య, అన్నారపు వెంకటేశ్వర్లు, చిన్న మునగాల గ్రామ రైతు సంఘం నాయకులు చింతనిప్పు నరసింహారావు, కంపసాటి శివరామకృష్ణ, చెరుకుమల్లి పురుషోత్తం, పాపగంటి ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు

# మహిళలు తమ హక్కుల కోసం ఉద్యమించాలి

**అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి కందికొండ గీత**



నాగర్ కర్నూల్ జూన్ 08 (వుదయం ప్రతినిధి) సమాజంలో మహిళలు తమ హక్కుల కోసం ఉద్యమించాలని సమాజంలో అనేక మార్పులు చెందుతున్నప్పటికీ టెక్నాలజీ పెరుగుతున్నప్పటికీ కూడా మహిళలపై హింస ఎప్పటికప్పుడు దేశంలో రాష్ట్రంలో జిల్లాలలో జరుగుతున్న అఘాయిత్యాలపై ఎప్పటికప్పుడు ఐద్వా గలమెత్తి ప్రశ్నిస్తూ ఉందని ఆమె అన్నారు పాలక ప్రభుత్వాలు మాత్రం కొన్ని చట్టాలు తీసుకు వచ్చినప్పటికీ చట్టాలు కొందరికి చుట్టాలుగా పనిచేస్తున్నాయి కాబట్టే మహిళలపై అఘాయిత్యాలు పెరుగుతున్నాయని ఒకవైపు విద్య వైద్యం ఉద్యోగం లేక మరొకవైపు చేతునిండా పని లేక తినడానికి తిండి లేక సతమతమైపోతున్న వాళ్ళు ఎంతోమంది ఉన్నారు నరేంద్ర మోడీ సర్కార్ అధికారంలోకి రాకముందు నల్లధనాన్ని తీసుకొచ్చి నిరుపేదల అకౌంట్లో 15 లక్షల రూపాయలు వేసి నల్లధనాన్నంతా తెల్లగా మారుస్తానని హామీ ఇస్తే మొట్టమొదటగా సంతోష పడ్డది మహిళలై అని ఇకపై మన భారతదేశంలో నిరుద్యోగ సమస్యనే ఉండదని అలాగే వైద్యానికి ఎలాంటి లోటు ఉండదని హామీలు ఇచ్చినప్పుడు భారతదేశ భవిష్యత్తు మారిపోతుందని ఎదురు చూస్తున్నా ఎంతోమంది కలలను కాలరాస్తూ మహిళల కార్మికుల హక్కులను రైతుల హక్కులను కార్మికుల హక్కులను ఇలా ఎక్కడికక్కడ అణిచివేతకు గురి చేస్తూ ప్రజలను అయోమయంలోకి నెట్టేస్తున్న పరిస్థితి మన కళ్ళముందు కనపడుతుంది కాబట్టి భవిష్యత్తు తరానికి ఉద్యోగాలు రావాలన్నా విద్య అందాలన్నా సొంత ఇంటి కల నెరవేరాలన్నా నిరుపేదలకు రేషన్ కార్డులు పింఛన్లు కూలి రేట్లను ఉపాధి హామీ పని రోజులను పెంచాలంటే ఆందోళన కార్యక్రమాలు చేయాల్సిన అవసరం ఉంది అని రానున్న రోజుల్లో ఐద్వా మహిళా సంఘం మహిళల హక్కులపై ఉద్యమించాలని మహిళలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు నిర్మల ఉపాధ్యక్షులు ఆదిలక్ష్మి సహాయ కార్యదర్శి శివలీల జిల్లా కమిటీ సభ్యులు చెన్నమ్మ సైదమ్మ ఈశ్వరమ్మ గుండమ్మ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# బాలప్పకు చేయూతనిస్తాం బిస్మారాజ్ ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి



నారాయణపేట టౌన్ జూన్ 8 (వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం కంసాన్ పల్లి గ్రామానికి చెందిన బాలప్ప షుగర్ వ్యాధి కారణంగా రెండు కాళ్లను కోల్పోయారు. విషయాన్ని తెలుసుకున్న భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి, ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులతో కలిసి వారి నివాసానికి వెళ్లి బాలప్పను ఆదివారం పరామర్శించారు. త్వరలోనే ఫౌండేషన్ ద్వారా సహాయ, సహకారాలు అందిస్తామని రాజ్ కుమార్ రెడ్డి భరోసా ఇచ్చారు. రాజ్ కుమార్ రెడ్డి వెంట ఫౌండేషన్ సభ్యులు మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరసింహానాయుడు, ఎం.సంతోష్, శివరాజ్, కృష్ణ యాదవ్, నందకుమార్, వై.సంతోష్, వెంకటరావు, చామకూర నగేష్ గ్రామస్తులు రాజప్ప గౌడ్ తదితరులు ఉన్నారు.

# నూతన మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి లకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన...

**వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు.**



పర్వతగిరి, జూన్ 8 ( వృదయం ప్రతినిధి): వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హైదరాబాద్ లోని మంత్రి నివాసం నందు నూతనంగా మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కు పుష్పగుచ్ఛంఅందజేసిశుభాకాంక్షలుతెలియజేసినారు ఎమ్మెల్యే వెంట టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, గడ్డం విష్ణువర్ధన్, గారితో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సుల్తాన్ ఫార్మసీ మెడికల్ జనరల్ స్టోర్ మండల కేంద్రంలో ఓపెనింగ

**-డాక్టర్స్ అమీర్. ఇబ్రహీం ఆధ్వర్యంలో సుల్తాన్ ఫార్మసీ ఓపెనింగ్**



ఊర్కొండ న్యూస్ 08 (వుదయం ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం. ఈరోజు మండల కేంద్రంలో నూతనంగా మెడికల్ సుల్తాన్ ఫార్మసీ మెడికల్ అండ్ జనరల్ స్టోర్ ఓపెనింగ్ చేయడం జరిగింది. ముఖ్య అతిథులుగా ఊరుకొండ మండల రిపోర్టర్స్. ప్రజలు. యువకులు. క్రీడాకారులు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ బంగారు మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం.



కుత్బుల్లాపూర్, జూన్ 8,(వుదయం ప్రతినిధి),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 డివిజన్ సూరారం విలేజ్ పరిధిలోని అయ్యప్ప కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారు నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ బంగారు మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడూ సుఖ:సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కె.జంగారెడ్డి, కె.హనుమంత్ రెడ్డి, కె.హనుమంతరావు, మల్లికార్జున్, నిఖిల్ రెడ్డి, అంజి రెడ్డి, శివకుమార్, ఎన్ఎంసీ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, కోలన్ జీవన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాబన్, నదీమ్ , సురేందర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, అయ్యప్ప కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు మంత్రి శ్రీధర్ బాబు భరోసా



జయశంకర్ భూపాలపల్లి జూన్ 08(వుదయం ప్రతినిధి) మేడిగడ్డ బ్యారేజీ వద్ద గోదావరిలో ఈతకు వెళ్లి ప్రాణాలు కోల్పోయిన బాలుర బాధిత కుటుంబల సభ్యులకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు భరోసా కలిగించే విధంగా చర్యలు చేపట్టినట్లు సోషల్ మీడియాలో నాయకులు పోస్ట్ చేశారు మేడిగడ్డ బ్యారేజి వద్ద శనివారం గోదావరిలో గల్లంతైన ఆరుగురు బాలురులకు సంబందించి అంబటిపల్లి, కొర్లకుంట గ్రామాలకు చెందిన,మృతుల కుటుంబాలకు ఆదివారం ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల, మేరకు, వారి వ్యక్తిగత సహాయకులు, కొక్క ప్రవీణ్, కుమార్, మహదేవపూర్ ప్రభుత్వ హాస్పిటల్ లో మృతదేహాలకు దగ్గరుండి పోస్టుమార్టం సంబంధించి కిట్టు అందజేసి వారికి అన్ని విధాలుగా దగ్గరుండి, ఏర్పాట్లు చేసిన వారి కుటుంబ సభ్యులకు, మనోధైర్యాన్ని కల్పించినట్లు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

# కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహణ



పెద్దపల్లి జిల్లా:జూన్ 8, (వుదయం) ప్రతినిధి: ఆదివారం కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించబడింది. శిబిరానికి స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై, కంటి ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య, మాజీ జడ్పీటీసీ లంక సదయ్య, అరెల్లి రమేష్, బంగారు రమేష్, కొంతం మధుకర్, నవీన్, బంధాల శీను, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. శిబిరాన్ని పలువురు వాలంటీర్లు సమర్థంగా నిర్వహించడంలో తోడ్పాటునందించారు. కంటి సమస్యలు ఎదుర్కొంటున్నవారు ఉచితంగా పరీక్షలు చేయించుకోవడంతో పాటు అవసరమైన చికిత్సలపై వైద్యుల సలహాలు పొందారు. ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యం కోసం ఇలాంటి శిబిరాలను పునరావృతం చేయనున్నట్లు తెలిపారు. స్థానికులు ఈ శిబిరానికి విశేష స్పందనతో ముందుకు వచ్చారు. అవగాహన కార్యక్రమాలు కొనసాగించాలన్న అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.

# ఘనంగా హిందూ సామ్రాజ్య దినోత్సవ శోభాయాత్ర.



కుత్బుల్లాపూర్, జూన్ 8,(వుదయం ప్రతినిధి),352వ హిందూ సామ్రాజ్య దినోత్సవం సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రగతి నగర్ లో హిందూ సంఘాల ఆధ్వర్యంలో శోభాయాత్ర ఘనంగా జరిగింది. భారతదేశంలో హిందువులందరూ అరబ్, మొగల్ మతోన్మాద ఇస్లాం పాలకుల దారుణాలకు దిక్కుతోచని స్థితిలో ఉన్నప్పుడు ఒక ఆశాకిరణంలా జన్మించిన ఛత్రపతి శివాజీ మహారాజ్ హిందూ మహా సామ్రాజ్య పట్టాభిషిక్తుడైన జ్యేష్ఠ శుద్ధ త్రయోదశి రోజును మన దేశమంతా హిందూ సామ్రాజ్య దినోత్సవంగా వైభవంగా ప్రతి సంవత్సరం జరుపుకుంటున్నారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం (ఆర్ ఎస్ ఎస్) పిలుపుమేరకు వివిధ హిందూ సంఘాలు నిర్వహించిన శోభాయాత్రలో అశేషంగా హిందువులు పాల్గొన్నారు. ప్రగతి నగర్ కోతి బొమ్మల సెంటర్ నుంచి వివిధ రహదారుల గుండా జరిగిన ఈ శోభాయాత్రలో వివిధ సంస్థలు, పార్టీలకు చెందిన డాక్టర్ ఎమ్ ఆర్ ఎస్ రాజు, మధు జీ, కంతేటి సుబ్బారావు, సత్య కాటేపల్లి, రచ్చ చక్రధర్, లక్ష్మీ రామారావు, బిక్షపతి యాదవ్, శేషారావు, నరేంద్ర చౌదరి, శ్రీనివాస్ గుప్తా, దాసి నాగరాజు, సుమన్ రావు, కిశోర్, వెంకటేశ్, కౌశిక్ నాయుడు, లింగారెడ్డి, వినీత్, అశోక్, భారతి, శిల్ప, కల్యాణి, సూర్య నారాయణ, డాక్టర్ వెంకన్న, జనార్దన్ రెడ్డి, మధుసూదన్, రాజశేఖర్ రెడ్డి, బాలాజీ నాయక్, భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన





కాసిపేట జూన్ 8 (వుదయం విలేకరి) పేదలకు ఉచితంగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని ధర్మా రావు పేట ప్రజలు పేర్కొన్నారు ఆదివారం ధర్మా రావు పేట గ్రామపంచాయతీ పరిసర ప్రాంతాల ప్రజలకు సీతారామాంజనేయ ఆలయ ఆవరణలో మంచిర్యాల జిల్లా కేంద్రంలోని శంకర నేత్రాలయ కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు ఈ శిబిరానికి సుమారు వంద మంది ప్రజలకు డాక్టర్ అభిషేక్ ఉచితంగా కంటి పరీక్షలు, నిర్వహించి మందులు, కళ్ళల్లో వేసి చుక్కల మందులు అందజేశారు 35 మందికి శాస్త్ర చికిత్స అవసరము కాగా వారికి ఉచితంగా ఆపరేషన్ చేయడం జరుగుతుందని శంకర నేత్రాలయ కంటి హాస్పిటల్ వారు తెలిపారు పేదలకు ఉచితంగా కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులను ఈ సందర్భంగా వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి పిఎంపి అసోసియేషన్ కాసిపేట మండల ప్రెసిడెంట్ రాజమౌళి మాజీ సర్పంచ్ భూక్య రవి కాంగ్రెస్ పార్టీ నాయకులు చెనవేణి పావయ్య మాజీ ఉప సర్పంచ్ ఉడతల రాజయ్య ముత్యాల కుమార్ వెంకటయ్య సుధాకర్ నవీన్ వైద్య సిబ్బంది కిషోర్ తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.



పరకాల జూన్ 8 (వుదయం ప్రతినిధి): పరకాల పట్టణంలోని 8వ వార్డులోని సీతారాంపురం,9వ వార్డు లోని బస్టాండ్ దగ్గర,13వ వార్డులోని సి ఎస్ ఐ కాలనీ లో ఇందిరమ్మ ఇళ్ళకు భూమి పూజ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.అనంతరం కొబ్బరికాయ కొట్టి, ఇంటినిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ కాపీలను పంపిణీ చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామని అన్నారు.. పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. లబ్ధిదారులకు విడుదలవారీగా రూ 5లక్షలు అందజేయడం జరుగుతుందన్నారు.అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు.ఉచిత ఇసుకను పంపిణీ చేస్తామని అన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వద్దని, ఎవరైనా తీసుకుంటే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని, పదేళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకోవచ్చని అన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఇండ్లను నిర్మించుకోవాలని తెలిపారు.

# జులై 9 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

### సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు




నాగర్ కర్నూల్ జూన్ 08 (వుదయం ప్రతినిధి) కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా నాలుగు లేబర్ కొడుల రద్దు కనీస వేతనాల అమలు తదితర సమస్యల పరిష్కారం కోసం జులై 9 దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు పిలుపునిచ్చారు ఆదివారం నాడు జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో జరిగిన సిఐటియు జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో పలు అంశాలపై చర్చించడం జరిగింది ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 ఏళ్ల కాలంలో కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను విచ్ఛిన్నం చేసి నాలుగు లేబర్ కోడులను తీసుకువచ్చి కార్మికుల హక్కులను కాల రాసిందని ఆయన అన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడిచిపోతున్న ఇప్పటికీ కార్మికులకు కనీస వేతనాలు లేక చాలీచాలని వెతనాలతో జీవిస్తున్నారని ఆయన అన్నారు. మరొకవైపు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారతదేశం నాలుగో స్థానంలో ఉన్నామని గొప్పలు చెప్పుకుంటున్న మోడీ ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనాలు ఉద్యోగ భద్రత ఈ ఎస్ ఐ పి ఎఫ్ తదితర చిన్న చిన్న సమస్యలు పరిష్కరించలేని స్థితిలో మోడీ ప్రభుత్వం ఉందని ఆయన అన్నారు. మరొకవైపు పేదరికం లేని దేశంగా మార్చుతాను అని చెబుతున్న మోడీ పేదలు వాడే చిన్న చిన్న వస్తువుల పైన అధిక సుంకాలు వేసి మధ్యతరగతి యొక్క జీవితాలను విచ్ఛిన్నం చేస్తున్నారని ఆయన అన్నారు. దేశానికి సంపద సృష్టికర్తలు పెట్టుబడిదారులు అని మోడీ చెప్పడం మోడీ ఎవరి వర్గము అర్థం అవుతుందని ఆయన అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలు విడనాడాలని నాలుగు లేబర్ కోడలు రద్దు చేయాలని కనీస వేతనాలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పై సమస్యల పరిష్కారం కోసం దేశవ్యాప్తంగా జూలై 9వ తేదీన జరుగుతున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఆయన కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు జిల్లా ఉపాధ్యక్షులు వర్ధన్ పర్వతాలు డి ఈశ్వర్ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య శివ వర్మ శివరాములు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# సూర్యుడు సుర్రుమంటున్న ఆగని భూపూజలు

- ఆడబిడ్డల కన్నీట ఆనందభాష్పాలు
- నాడు నేడు కాంగ్రెస్తోనే పేదలకు గూడు
- మండల నాయకులు తాళ్లూరి హనుమ



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( వుదయం ప్రతినిధి)డోర్నకల్(ఉయ్యాలవాడ గ్రామీణం): ప్రతి నిరుపేదకు సొంతింటి కల నెరవేర్చుట కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని కాంగ్రెస్ మండల నాయకులు తాళ్లూరి హనుమ అన్నారు. ఆనాడు దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఊరు,వాడ అందరికీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కృషి చేశారని గుర్తు చేశారు.నేడు సీఎం రేవంత్ రెడ్డి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల కేటాయిస్తున్నట్లు తెలిపారు.ఉప సభాపతి రామచంద్రనాయక్ చొరవతో ఉయ్యాలవాడ గ్రామంలో 27 ఇండ్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలియజేశారు.సూర్యుడు సుర్రుమంటున్న గ్రామ పార్టీ అధ్యక్షుడు జవ్వాజి రామారావుతో కలిసి భూమిపూజలో పాల్గొన్నారు.ఆడబిడ్డలు సొంతింటి కల సహకారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ రుణపడి ఉంటామని మాజీ సర్పంచ్ తాళ్లూరి రామయ్య, సొసైటీ డైరెక్టర్ నరసింహా , పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, లబ్ధిదారుల పక్షాన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ రేణుకా ఎల్లమ్మ వారిని దర్శించుకున్న ఇండియన్ రైల్వే సర్వీసెస్ అధికారిణి పూదరి మనీష - దంపతులు



హుస్నాబాద్ (వుదయం) మే బీ08 హుస్నాబాద్ పట్టణానికి చెందిన 2019 బ్యాచ్ కి చెందిన ఇండియన్ ఇంజనీరింగ్ సర్వీసెస్ (ఐ ఈ ఎస్) ఆఫీసర్ పూదరి మనీష - మనోజ్ దేవేందర్ గౌడ్ దంపతులు శ్రీ రేణుకా ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్న సందర్భంగా వారికీ ఆలయ మర్యాదలతో స్వాగతం తెలిపిన పూజారులు అమ్మవారి ఆశీర్వాదాలు అందించారు, వీరు ప్రస్తుతం సౌత్ సెంట్రల్ రైల్వేస్ (ఎస్ సి ఆర్) సికింద్రాబాద్లో డి ఎస్ టీ ఈ గా విధులు నిర్వహిస్తున్నారు, కాగా తాను హుస్నాబాద్ లోనే పుట్టి పెరిగానని, ప్రాథమిక విద్యాభ్యాసం ఇక్కడే పూర్తయిందని తన చిన్నప్పటినుండి ప్రతి సంవత్సరం అమ్మ, నాన్న, చెల్లెలితో కలిసి శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లిని దర్శించుకుంటున్నానని, ఎంతో మహిమగల దేవత అని కోరుకున్న కోరికలు తీర్చే మా కులదేవత అని అన్నారు, ప్రతి సంవత్సరం వేసవి కాలంలో నెలరోజుల పాటు అత్యంత వైభవంగా జరిగే ఈ జాతరకు ఉత్తర తెలంగాణలోని చాలా ప్రాంతాల నుండే కాక మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాల ప్రజలు వచ్చి అమ్మవారిని దర్శించుకుంటారని చెప్పుకొచ్చారు. కాకతీయుల కాలం నాటి ఈ ఆలయం ఎంతో ప్రసిద్ధి చెందినది అని ఈ ఆలయ అభివృద్ధికి తన వంతు తోడ్పాటు ఎల్లవేళలా ఉంటుందని, అది తన అదృష్టం అని అన్నారు.

వీరితో పాటు వీరి తల్లిదండ్రులు శ్రీ పూదరి కుమారస్వామి,లావణ్య చెల్లెలు పూదరి మన్విత (ఎం బి బి ఎస్ ) లు అమ్మవారిని దర్శించుకున్నారు.వీరితో పాటు గీత పారిశ్రామిక సహకార సంఘం ( సొసైటీ ) అధ్యక్షులు పూదరి వరప్రసాద్ గౌడ్, ఆలయ ఉత్సవ కమిటీ డైట్కరెక్టర్లు పచ్చిమట్ల రాధ, కక్కెర్ల రవీందర్ గౌడ్ ఆలయ ఈవో పీసర కిషన్ రావు, అర్చకులు పరమేశ్వర్, సిబ్బంది కుమార్, రమేష్ ఆలయ పూజారులు, తదితరులు ఉన్నారు.

# వడ్లకొండ గ్రామంలో వివాహానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే ఆరూరి



పర్వతగిరి, జూన్ 8 ( వుదయం ప్రతినిధి ): వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన ఎర్రం మల్లమ్మ దూడయ్య, కుమారుడి వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వర్ధన్నపేట నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్ వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించినారు. అదేవిధంగా వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు పట్టాపురం యాకాంతం గౌడ్, పర్వతగిరి బిజెపి మండల పార్టీ ఉపాధ్యక్షులు పాయిలి యాకన్న, వల్లందాస్ వెంకటేశ్వర్లు, సాంబయ్య, రాంబాబు,రాజు, పార్టీ శ్రేణులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించిన పరకాల శాసనసభ్యులు.



పరకాల జూన్ 8 (వుదయం ప్రతినిధి): ఆత్మకూరు మండలం తిరుమలగిరి గ్రామం మరియు దామెర మండలంలోని దమ్మనపేట గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం కొబ్బరికాయ కొట్టి, ఇంటినిర్మాణ పనులను ప్రారంభించారు. ఇంటి నిర్మాణ పనులను లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రభుత్వం సూచించిన నిబంధనల మేరకు ఇండ్లను నిర్మించుకోవాలని తెలిపారు.లబ్ధిదారులకు విడుదలవారీగా రూ 5లక్షలు అందజేయడం జరుగుతుందన్నారు.అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు.ఉచిత ఇసుకను పంపిణీ చేస్తామని అన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన బిజెపి నాయకులు.



మధిర, జూన్ 8 (వుదయం ప్రతినిధి) శ్రీరస్తు ఫంక్షన్ హాల్ లో జరుగుతున్న బిజెపి మధిర మండల మాజీ అధ్యక్షులు గుండా చంద్రశేఖర్ రెడ్డి కుమారుల నూతన పంచల వేడుకల కార్యక్రమానికి హాజరై మధిర బిజెపి నాయకులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరరావు, బిజెపి మధిర మండల అధ్యక్షులు గద్దం శ్రీహరి చౌదరి, టౌన్ అధ్యక్షులు శివరాజు సుమంత్, జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు, ఎర్రుపాలెం మండలం బిజెపి మాజీ అధ్యక్షులు నూతక్కి నరసింహారావు, బాడిస అర్జునరావు, అనుమోలు సురేష్, వెంకటాచారి, కిస్టా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు....



పర్వతగిరి, జూన్ 8 (వృదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు హన్మకొండ మణిద్వీప గార్డెన్ లో జరిగిన ఐనవోలు గ్రామానికి చెందిన మోలుగురి బాబు కుమారుడి వివాహ వేడుకకు, భీమారం తులసి గార్డెన్స్ లో జరిగిన వనమాల కనపర్తి గ్రామానికి చెందిన ముత్తినేని రవి కుమార్తె వివాహ వేడుకకు మరియు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వ్యక్తిగత సహాయకులు అనిల్ కుమార్ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు లబ్ధిదారులకు అందించిన

### డాక్టర్ మట్టా రాగమయి దయానంద్



సత్తుపల్లి జూన్ 8 (వుదయం ప్రతి నిధి)ఆదివారం సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ సత్తుపల్లి మండలం కు చెందిన మొత్తం 23 మంది లబ్ధిదారులకు 6,47,000 రూపాయలు విలువగల చెక్కులను లబ్ధిదారులకు సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ అందజేశారు. పేద ప్రజలకు సంక్షేమ అభివృద్ధి, పథకాలు అందిస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రివర్యులు బట్టి కి, తుమ్మల కి, పొంగులేటి కి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ధన్యవాదాలు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య శ్రీ ద్వారా పేద ప్రజలు కు 10 లక్షలు రూపాయలు తో పాటు, ట్రీట్మెంట్ జరిగిన తరువాత వైద్య ఖర్చులు నిమిత్తం సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని ఎమ్మెల్యే రాగమయి దయానంద్ తెలిపారు.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు

# ఎస్సై రాజేందర్ ని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు




రాయపర్తి జూన్ 8( వుదయం ప్రతినిధి ): మండల . కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ముత్యం రాజేందర్ ని వారి కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి,శాలువాతో సన్మానించిన శుభాకాంక్షలు తెలిపారు.రాయపర్తి మండలంలోని శాంతి భద్రతలను కాపాడ్డానికి పోలీస్ శాఖ వారికి అన్ని రకాలుగా సహకరిస్తామని అన్నారు,ఎస్సై రాజేందర్ మాట్లాడుతూ చట్టాల పరిరక్షణకు అందరూ సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,బ్లాక్ అధ్యక్షుడు జాటోత్ హామ్యా నాయక్ ,మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెట బాబు, పాలకుర్తి దేవాలయ చైర్మన్ కృష్ణమాచార్యులు, మండల నాయకులు ఉల్లెంగల యాదగిరి, బీరాం వెంకట్ రెడ్డి , ఉల్లెంగల నర్సయ్య , ఎం వెంకటేశ్వర్లు, మహేందర్, ఎస్టీ సెల్ గుగులోతు శ్రీనివాస్ నాయక్, యూత్ మండల అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి అఫ్రోజ్, ఎఎంసి డైరెక్టర్లు ఖాజామియా ,దామోదర్, మహిళా మండల అధ్యక్షురాలు ఊగ మునిత , కాంచనపెల్లి వనజారాణి , రాజేందర్ ప్రసాద్ , యాకుబ్ నాయక్ తీగల సాయిలు,ఐ రెడ్డి ఎల్లారెడ్డి,ఎండి రఫీ, చెడుపాక యాకయ్య , పిరని ప్రవీణ్ , స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మంథని నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తున్న మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు



జయశంకర్ భూపాలపల్లి జూన్ 08(వుదయం ప్రతినిధి) మంథని నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తున్న రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు కాంగ్రెస్ మహాదేవపూర్ బ్లాక్ అధ్యక్షుడు కోట రాజబాబు కృతజ్ఞతలు తెలుపుతూ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఎన్ఆర్ఈజీఎస్,15 ఫైనాన్స్, డబ్ల్యూ డి %ఙ%సీడీ నిధుల నుండి మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు భూపాలపల్లి జిల్లా కలెక్టర్ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని 5 మండలాలకు 16 అంగన్వాడి కేంద్రాలకు నూతన భవనాలు మరియు 11 గ్రామపంచాయతీ నూతన భవనాలకు 4 కోట్ల 12 లక్షలను మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంజూరు చేయించారని అన్నారు దానిలో భాగంగా కాటారం మండలంలోని మద్దులపల్లి -20 లక్షలు ధర్మసాగర్ - 20 లక్షలతో నూతన గ్రామపంచాయతీ భవనాలకు అంగన్వాడి భవనాలు రేగుల గూడెం - బూడిది పల్లి 12 లక్షలు ఓడిపిలవంచ - 12 లక్షలు, ఇబ్రహీంపల్లి 12 లక్షలు జాదురావ్ పేట 12 లక్షల నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు మహాముత్తారం మండలంలోని బోర్ల గూడెం - 20 లక్షలు మాదారం 20 లక్షలు ములుగు పల్లి 20 లక్షలు నిమ్మగూడెం-

20 లక్షలతో నూతన గ్రామపంచాయతీ భవనాలతోపాటు మహా ముత్తారం మండలంలోని నూతన అంగన్వాడి భవనాల సంబందించి గండి కామారం -గొల్లపల్లి - 12 లక్షలు వజీన పల్లి హుజూర్నగర్ - 12 లక్షలు బోర్ల గూడెం -3 - 12 లక్షల నిధులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు మహాదేవపూర్ మండలంలోని రాపల్లి కోట - 20 లక్షలు కుదురుపల్లి - 20 లక్షలతో నూతన గ్రామపంచాయతీ భవనాల నిధులు మంజూరు చేయించినట్టు అదే క్రమంలో పలుగుల -2 (12 లక్షలు) మద్దులపల్లి -1 (12 లక్షలు) అంబటిపల్లి- 2 (12 లక్షలు)బెగులూరు -2 (12 లక్షలు)నూతన అంగన్వాడి భవనాల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించినట్లు వెల్లడించారు మలహార్ రావు మండలంలోని నూతన గ్రామపంచాయతీ భవనాలకు సంబంధంచి కొయ్యూరు -20 లక్షలు మల్లంపల్లి - 20 లక్షలు మల్లంపల్లి - (12లక్షలు) పెద్ద తుండ్ల - కిషన్ రావు పల్లి - (12 లక్షలు)వల్లెంకుంట - 3 (12 లక్షలు)పెద్ద తుండ్ల- 2 (12 లక్షలు)పెద్ద తుండ్ల - గాదం పల్లి నూతన అంగన్వాడి భవనాలు నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు పలిమెల మండలంలోని నూతన గ్రామపంచాయతీ భవనాలకు సంబందించి లెక్కల గడ్డ 20 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించినట్లు వెల్లడించారు నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ ఈ ప్రాంత ప్రజల శ్రేయస్సు కోసమే ఆలోచించే మంత్రి శ్రీధర్ బాబుకు కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# మండలాల్లో విస్తృతంగా పర్యటించిన హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మారగాని శ్రీనివాసరావు లి...





అన్నపురెడ్డిపల్లి, జూన్ 08:: (వుదయం ప్రతినిధి ) మండలంలో జరుగుతున్న పలు శుభకార్యాలలో శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయ పునర్నిర్మాణ వ్యవస్థాపకులు, హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, ఆలయాల అభివృద్ధి ప్రదాత మారగాని శ్రీనివాసరావు పాల్గొన్నారు. పెంట్లం గ్రామంలో నూతనంగా నిర్మించిన గౌడ కులస్తుల ఆరాధ్య దైవం కాటమయ్య దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు, సూర్య దినపత్రిక మండల రిపోర్టర్ చందు (ప్రిన్స్) నూతన గృహ నిర్మాణం సందర్భంగా తేనీటి విందులో పాల్గొని కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ అంకమ్మ తల్లి దేవాలయ చైర్మన్ పానుగంటి రాఘవులు మనవడి అన్న ప్రసన్న వేడుకలు పాల్గొని చిరంజీవిని ఆశీర్వదించారు,. నాగళ్ళ చెన్నయ్య కుమారుడు నరేష్ వివాహ వేడుకల్లో పాల్గొని నవ వధూవరులను ఆశీర్వదించారు. వెంకటాపురం గ్రామం లోని గ్రామపెద్ద తాటి వీరభద్రం సోదరుని కుమారుడు వివాహ వేడుకల్లో పాల్గొని నవ వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హరిహర ఫౌండేషన్ సభ్యులు, ఎమ్మెస్సార్ యూత్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు...

# నేడు కలెక్టర్ ఆదేశాల మేరకు బడిబాటలో భాగంగా పర్వతగిరి గ్రామ పంచాయితీ ఆవరణలో గ్రామ సభలో పాల్గొనండి.

### పర్వతగిరి జడ్పీహెచ్ఎస్ హెడ్మాస్టర్ పాక రమేష్ బాబు..




పర్వతగిరి, జూన్ 8 (వృదయం ప్రతినిధి): వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం గ్రామపంచాయతీ ఆవరణలో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారము బడిబాటలో భాగంగా గ్రామసభ నేడు సోమవారం 9 గంటలకు జిల్లా అధికారులతో నిర్వహించబడినది ఈ గ్రామ సభకు గ్రామ పెద్దలు, పూర్వ విద్యార్థులు,మహిళా సంఘాల సభ్యులు, ప్రభుత్వ అధికారులు, యూత్ సభ్యులు, అందరూ అత్యధిక సంఖ్యలో పాల్గొని తమ అమూల్యమైన స్థలాలు సూచనలు తెలియజేసి మన గ్రామంలోని బడి ఈడు పిల్లలందరూ మన ప్రభుత్వ పాఠశాలలో చదివే విధంగా అధిక సంఖ్యలో అడ్మిషన్ జరిగే విధంగా తమ వంతు సహాయ సహకారాలు తెలియజేయగలరని జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు తెలిపారు. ఈ సమావేశంలో ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా మిత్రులందరికీ హాజరు కావలసిందిగా కోరుచున్నాము.

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత...

**బుగ్గారం మండల బీజెపి అధ్యక్షులు మెడవేణి శ్రీధర్...**



జగిత్యాల జూన్ 08 (వుదయం విలేఖరి) పర్యావరణ పరిరక్షణ కేవలం ప్రభుత్వాలు కొన్ని సంస్థల బాధ్యత కాదని అది సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని బుగ్గారం మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మెడవేణి శ్రీధర్ అన్నారు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆదివారం మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా శ్రీధర్ మాట్లాడారు పర్యావరణ సమతుల్యత మూలంగా వర్షాలు సకాలంలో పడక కరువు కాటకాలు ఏర్పాడుతున్నాయన్నారు వర్షాలు సకాలంలో కురవాలంటే చెట్లను విరివిగా పెంచాలన్నారు మనందరి ఉమ్మడి భవిష్యత్తుకు పర్యావరణ పరిరక్షణ అత్యంత కీలకమైనదని పెరుగుతున్న కాలుష్యం అటవీ నిర్మూలన వాతావరణ మార్పులు మన ఆరోగ్యంపై భవిష్యత్ తరాలపై తీవ్ర ప్రభావం పడకూడదంటే పర్యావరణ సమతుల్యతను కాపాడటానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని విధిగా మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని అని శ్రీధర్ పిలుపునిచ్చారు యువత విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొనాలని ఆయన కోరారుపర్యావరణం పట్ల అవగాహన పెంచుకోవడం పర్యావరణ అనుకూల జీవనశైలిని అలవర్చుకోవడం ద్వారా మనం ఆరోగ్యకరమైన సురక్షితమైన ప్రపంచాన్ని నిర్మించవచ్చని మెడవెణి శ్రీధర్ అన్నారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు మందపల్లి శ్రీనివాస్ భారతీయ జనతా పార్టీ కార్యదర్శి చెట్ల సునీల్ శక్తి కేంద్ర ఇంచార్జ్ కేతి రవీందర్ రెడ్డి పార్టీ ఉపాధ్యక్షులు గడ్డం మహేష్ బూత్ అధ్యక్షులు వాడకపురం సతీష్ భూత్ అధ్యక్షులు గోలి లింగారెడ్డి బీజేవైఎం ఉపాధ్యక్షులు బంకరామ్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# జోగన్‌పల్లిలో ప్రజా పాలన వికసించిన రోజు...

**అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు...**
**జోగన్‌పల్లి గ్రామం ఇప్పుడు ఒక అభివృద్ధి చిత్రపటంగా మారింది..**



కోరుట్ల జూన్ 08 (వుదయం ప్రతినిధి) కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజల కలల్ని సాకారం చేసే విధంగా ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ జరిగింది అలాగే పేదవారికి ఆధారం ఇచ్చేలా ఇందిరమ్మ ఇల్లు పథకం కింద అర్హులైన కుటుంబాలకు ఇళ్లు కేటాయించడం జరిగింది ఆదివారం జోగన్‌పల్లిలో 34 ఇండ్లకు ముగ్గు వేసిన ఆనంద ఘడియలు ప్రజలలో ఆనందాన్ని ప్రభుత్వంపై నమ్మకాన్ని నింపాయి ఇది కేవలం ఇల్లు మాత్రమే కాదు ఒక గౌరవమైన జీవితం వైపు వేసిన అడుగు అన్నారు

**ప్రజా పాలన అంటే ఇదే**

ఇది కేవలం శాసనములు కాగితాల పాలన కాదని ఇది ప్రజల మనసును నెమ్మదిగా తాకే అభివృద్ధి రూపమన్నారు ఇళ్లు పేదవారి కల ఇందిరమ్మ ఇళ్లు మహిళల గౌరవానికి నిలువు తల ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో స్థిరమైన జీవన స్థాయికి చిహ్నాలు అన్నారు గ్రామస్తులు గౌరవంగా సొంత ఇంట్లో సంతోషంగా జీవించేందుకు కాంగ్రెన్ తీసుకున్న ఈ చర్యలు ప్రశంసనీయమైనవి ఇది కేవలం ఓ రోజు ఘట్టం కాదన్నారు ప్రజా పాలనలో నిలిచిపోయే ఓ సువర్ణాక్షరం ప్రజలలో ఆనందం నింపడం కోసం నిరంతరం కృషి చేస్తున్న కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు లకు లబ్ధిదారులు ఆనందభాష్పాలతో కృతజ్ఞతలు తెలియజేశారు

# స్పెషల్ గ్రాంట్ నిధుల మంజూరు...

**ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**



జగిత్యాల జూన్ 08 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణంలో నూతనంగా విలీనమైన ప్రాంతాలకు 20 కోట్లు నిధులు జగిత్యాల పట్టణానికి స్పెషల్ గ్రాంట్ కింద 50 కోట్ల నిధులు రాయికల్ మున్సిపల్ అభివృద్ధికి 15 కోట్లు మొత్తంగా 85 కోట్లు రాయికల్ జగిత్యాల పట్టణ అభివృద్ధికి కోరగానే నిధులు మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని వారి నివాసంలో కలిసి పుష్ప గుచ్ఛన్ని అందజేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి పని చేసి జగిత్యాల పట్టణ అభివృద్ధికి యావర్ రోడ్డు విస్తరణకు కృషి చేస్తానని మంజూరైన నిధులతో పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పన అభివృద్ధి కి కృషి చేస్తాననన్నారు

# రైతు మిత్ర...

**పంటల యాజమాన్య సమస్యలకు ప్రత్యక్ష పరిష్కారం...**
**జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**



జగిత్యాల జూన్ 08 (వుదయం ప్రతినిధి) రైతు సంక్షేమానికి కీలకమైన రైతు మిత్ర ఫార్మర్ ఫ్రెండ్ కార్యక్రమాన్ని జగిత్యాల జిల్లాలో మాత్రమే ప్రత్యేకంగా ప్రారంభించబోతున్నాం. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు వ్యవసాయ శాఖ అధికారులు రైతులతో ప్రత్యక్షంగా సమావేశమై వారి పంటల సమస్యలకు సమగ్ర పరిష్కారం అందించనున్నారు

కార్యక్రమాల వివరాలు

ప్రతి సోమవారం ఉదయం 10 గంటల 30 నిమిషాల మధ్యాహ్నం 1గంట 30 నిమిషాల వరకు వ్యవసాయ డివిజన్ హెడ్ క్వార్టర్స్ సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయం జగిత్యాల ధర్మపురి రోడ్ మెట్పల్లి ప్రత్యేక కార్యక్రమం ద్వారా రైతుల తమ పంటల నిర్వహణ మృత్తిక నీటి వనరులు చీడపీడలు వంటి అంశాలపై నిపుణులు మార్గదర్శన పొందుటకు అవకాశం ఉంటుంది

ముఖ్య ఉద్దేశాలు ..

పంటలకు సంబంధించి సమస్యలకు సమగ్ర పరిష్కారం అవసరాన్ని బట్టి ప్రత్యేక సలహాలు అందించనున్నారు నిపుణుల ప్రత్యక్ష మార్గదర్శన ద్వారా రైతు అవగాహన పెంపొందించబడుతుంది

కార్యాచరణ విధానం.

ప్రతి సోమవారం 2 -3 శాస్త్రవేత్తలు వ్యవసాయ శాఖ అధికారులు రైతులతో ప్రత్యక్షంగా సమావేశం అవుతారు రైతుల సమస్యల రికార్డులను ప్రామాణికంగా నిర్వహించడమే కాకుండా అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుంది. ఈ పైలెట్ ప్రాజెక్టు తేదీ 9 6 2025వ తేదీన జిల్లాలోని ప్రతి అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ కార్యాలయంలో ప్రారంభమవుతుంది రైతులందరూ ఇటి అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ సూచించారు

# వెంకటాపూర్ లో పండగల ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ...



కోరుట్ల జూన్ 08 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామంలో ఆదివారం ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులు వాళ్ల బంధువులు మిత్రులు ఆత్మబంధువులు కాంగ్రెస్ నాయకులను ఆహ్వానించి వాళ్లకు సమక్షంలో ఇందిరమైన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ మాలాంటి పేదవాళ్ల సొంతింటి కలను నిజం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు సబండ వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తూ సంపూర్ణ తెలంగాణ నిర్మాణం కోసం కృషి చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మంత్రివర్గం జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిన్పల్లి సత్యం రావుకి గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులకు గ్రామ కాంగ్రెస్ వివిధ గోదార నాయకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు అనంతరం పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు ప్రజా సంక్షేమం కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న జువ్వాడి సోదరులకు ధన్యవాదాలు తెలియజేశారు కోరుట్ల నియోజకవర్గంలో దువ్వాడ సోదరుడు చేసిన అభివృద్ధి తద్వార ప్రజల్లో వారికి పెరుగుతున్న మద్దతు చూసి ఓర్వలేక కొందరు పనిగట్టుకుని విషం చిమ్ముతున్నారని ఇది సబబు కాదని ప్రజానీకానికి అన్ని స్పష్టంగా అర్థం అవుతున్నాయన్నారు ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బర్కం నర్సయ్య గ్రామ శాఖ అధ్యక్షులు చిట్టిబాబు ఆలయ కమిటీ చైర్మన్ కటుకం రాజేష్ నేత ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాజీ ఉపసర్పంచ్ విట్టల రవీందర్ రెడ్డి ధ్యాగ గంగాధర్ మహమ్మద్ నబీ బలుసు నారాయణ వన్నెల రాజ్ కుమార్ గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రసత్ భాష కాంగ్రెస్ బూత్ ఎన్రోలర్ పిట్టల రమేష్ బర్కం రాజేందర్ బలుసు రాజారెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు మమ్మద్ నజీర్ బండ్ల రమేష్ కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదార నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్



జగిత్యాల జూన్ 08 (వుదయం ప్రతినిధి) హైదరాబాద్ రాజ్ భవన్ లో ప్రభుత్వ విప్ ధర్మపురి నియోజకవర్గ శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కేబినెట్ విస్తరణలో భాగంగా మంత్రి గా చోటు కల్పించగా వారిని కలిసి పుష్పగుచ్ఛన్నీ అందజేసి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్

# ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు యానాం రాకేష్ పుట్టినరోజు వేడుకలు...



మెట్ పల్లి జూన్ 08 (వుదయం విలేఖరి) టీయూడబ్ల్యూజే (ఐజేయు) ప్రింట్ మీడియా మెట్ పల్లి కార్యవర్గ సభ్యులు యానాం రాకేష్ పుట్టినరోజు వేడుకలు ప్రెస్ క్లబ్ కార్యాలయంలో నిర్వహించారు ఈకార్యక్రమంలో అధ్యక్షులు బూరం సంజీవ్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ ఉపాధ్యక్షులు జంగం విజయ్ సాజిద్ పాషా గౌరవాధ్యక్షులు మాసుల ప్రవీణ్ గౌరవ సలహాదారులు దాసం కిషన్ క్యాషియర్ మక్సూద్ జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయోద్దీన్ కార్యవర్గ సభ్యులు పానుగంటి మహేందర్ కుర్ర రాజేందర్ యానం రాకేష్ రఫీ ఉల్లా సోహెల్ హైమద్ ముత్యాల రమేష్ బాశెట్టి హరీష్ విజయసాగర్ సభ్యులు బొల్లం రాజు ఆదిల్ పాషా ఏసవేణి గణేష్ ఎండి అభిద్ తదితరులు పాల్గొన్నారు

# న్యూ విషన్ స్కూల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



నాగర్ కర్నూల్ జూన్ 08 (వుదయం ప్రతినిధి) జిల్లాలోని తాడూరు మండల పరిధిలోని ఐతోల్ గ్రామంలో ఆదివారం నాడు న్యూ విషన్ స్కూల్ ని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు , యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్ ,మాజీ కౌన్సిలర్ శ్రీనివాసులు స్కూల్ యాజమాన్యం, తదితరులు పాల్గొన్నారు..

## ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణం పట్ల డబ్ల్యూ ఏ టి జీ ప్రతినిధులు తెలంగాణ ఎన్ఆర్ఐ బృందం దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ రెండు నిమిషాలు సంతాపం ప్రకటించినారు.

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు...



[redacted] లోటు అని తెలిపారు.

పార్టీ సీనియర్ నేత జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి మరణానికి చింతిస్తూ తన సంతాపాన్ని ప్రకటించారు. వారి మరణం పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎంతో కష్టపడి రాజకీయాల్లో అంచలంచెలుగా ఎదిగిన మాగంటి గోపీనాథ్ ఎంతో సౌమ్యుడుగా ప్రజానేతగా పేరు సంపాదించారని తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా నిత్యం [redacted] ఉంటూ, హైదరాబాద్ నగర [redacted] నాయకుడిగా మాగంటి తనదైన [redacted] మాజీ మంత్రి ఎర్రబెల్లి [redacted] మాగంటి జ్ఞాపకాలను స్మరించుకున్నారు. మాగంటి గోపీనాథ్ మరణంతో శోకతప్తులైన కుటుంబ సభ్యులు, మిత్రులు, అభిమానులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

అమెరికా పర్యటనలో భాగంగా వాషింగ్టన్ తెలంగాణ అసోసియేషన్ డబ్ల్యూ ఏ టి జి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో మాజీ మంత్రి రెబెల్ దయాకర్ రావు తో పాటు ఎమ్మెల్సీ ఎల్.రమణ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు

# మహిళా చట్టాలపై అవగాహన సదస్సు...



జగిత్యాల జూన్ 08 (వుదయం ప్రతినిధి) తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు న్యాయవాది హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో మహిళా చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు ఆదివారం జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన అవగాహన సదస్సులో 16 మంది వివిధ రంగాలకు చెందిన విశిష్ట మహిళలను రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కృష్ణా రెడ్డి హరి ఆశోక్ కుమార్ పి హన్మంత రెడ్డి లు సన్మానించారు ఈసందర్భంగా హరి ఆశోక్ కుమార్ పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై మాట్లాడుతూ కార్యాలయాల్లో కంపెనీల్లో పని చేస్తున్న మహిళా ఉద్యోగినులు ఎవరైనా వేధింపులకు గురైతే ధైర్యంగా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేధింపుల నిరోధక కమిటీకి ఫిర్యాదు చేయాలన్నారు నిందితులకు 50 వేల రూపాయలు జరిమానా తో పాటు పదోన్నతులు నిలిపి వేయడం సస్పెన్షన్ కు కమిటీ సిఫార్సు చేస్తే జిల్లా అధికారి అమలు చేస్తారన్నారు బాధిత మహిళ క్రిమినల్ కేసు పెట్టాలని కోరితే ఆమెకు అధికారులు పూర్తిగా సహకరించాలన్నారు సఖి కేంద్రం ను వినియోగించుకోవాలన్నారు ఈ సదస్సులో రిటైర్డ్ తహశీల్దార్ పిసి హన్మంత్ రెడ్డి శ్రావణి సంస్థ అధ్యక్షులు దిండిగాల విఠల్ మహిళా సంఘాల జేఏసీ జిల్లా నేతలు కస్తూరి శ్రీమంజరి గంగం జలజ సింగం పద్మ బక్కశెట్టి లక్ష్మీ బైరి రాధ విజయ తదితరులు పాల్గొన్నారు

# చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమంలో విషాదం

హైదరాబాద్: ఆదివారం నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమం ప్రారంభమైన విషయం తెలిసిందే. తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి ఆస్తమా బాధితులు ఈ మందు కోసం వచ్చారు. అయితే ఈ చేప ముందు పంపిణీ కార్యక్రమంలో విషాదం చోటు చేసుకుంది. మెదక్ జిల్లా నుంచి చేప మందుకోసం వచ్చిన సత్యనారాయణ (75) అనే వృద్ధుడు ప్రాణాలు కోల్పోయారు. చేప మందు కోసం క్యూలైన్‌లో నిలుచున్న సత్య నారాయణకు గుండెపోటుతో కుప్పకూలిపోయారు. వైద్యులు పరీక్షించి వెంటనే సిపిఆర్ చేసినప్పటికీ ఆయన ప్రాణాలు కాపాడలేకపోయారు. దీంతో అక్కడ విషాదఛాయలు అలుముకున్నాయి.

# దేశంలో ఐదు వేలు దాటిన కోవిడ్ కేసులు

న్యూఢిల్లీ : దేశంలో క్రియాశీలక కోవిడ్ కేసుల సంఖ్య ఐదు వేలు దాటేసిందని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ శుక్రవారం డేటా విడుదలచేసింది. కేసుల సంఖ్యలో కేరళ ప్రథమ స్థానంలో ఉండగా, గుజరాత్ రెండో స్థానంలో ఉంది. కేసులు పెరుగుతున్న నేపథ్యంలో కోవిడ్‌ను ఎదుర్కొనేందుకు ఎంత సంసిద్ధలమై ఉన్నామో తెలుసుకునేందుకు కేంద్రం మాక్ డ్రిల్స్ కూడా నిర్వహిస్తోంది. గత 24 గంటల్లో మరో నాలుగు తాజా కేసులు నమోదు కావడంతో దేశంలో కోవిడ్ క్రియాశీలక కేసుల సంఖ్య 5364కు చేరుకుంది. కాగా చాలా వరకు కేసులు అంత తీవ్రమైనవి కావని, హెూంకేర్‌తోనే వాటిని మేనేజ్ చేసినట్లు అధికార వర్గాలు తెలిపాయి. జనవరి నుంచి ఇప్పటి వరకు దేశంలో 55 కోవిడ్ మరణాలు నమోదయ్యాయి. మే 22 నాటికి దేశంలో 257 యాక్టివ్ పేషంట్స్ నమోదయినట్లు సమాచారం. ఆరోగ్య సేవల డైరెక్టర్ జనరల్ డాక్టర్ సునీతా శర్మ అధ్యక్షతన జూన్ 2 నుంచి 3 వరకు అనేక టెక్నికల్ రివ్యూల మీటింగ్స్ జరిగాయి. దేశంలో కోవిడ్19 పరిస్థితి, సంసిద్ధతపై ఈ సమీక్షలు జరిగాయని సమాచారం. ఆసుపత్రుల్లో చేరిన సీవియర్ అక్యూట్ రెసిపిరేటరీ ఇల్‌నెసస్(సారీ)కి వైద్య పరీక్షలు తప్పనిసరి అని, ఇన్‌ఫ్లుయెంజా వంటి అనారోగ్యానికి(ఐఎల్ఐ)కి కూడా వైద్య పరీక్షలు తప్పనిసరి అని సిఫార్సు చేశారు. మార్గదర్శకాల ప్రకారం

# ఘనంగా జరిగిన మధిర జూనియర్ కళాశాల గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు.





మధిర జూన్ 8 (వుదయం ప్రతినిధి) మధిర లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 55 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఆదివారం గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు భారీ ఎత్తున పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమం గతంలోనే నిర్వహించాల్సి ఉండగా కరోనా కారణంతో వాయిదా పడుతూ వచ్చింది ఎంతోమంది పూర్వ విద్యార్థుల కృషితో ఈ కార్యక్రమాన్ని ఆదివారం నాడు నిరాఘటంగా నిర్వహించారు. 1970 నుండి 2025 వరకు ఈ కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఆదివారం ఉదయం నుండి కళాశాల ప్రాంగణంలో సందడి వాతావరణం నెలకొంది. ఉదయం10 గం.కు జాతీయగీతం తో కార్యక్రమాలు ప్రారంభించారు. కళాశాల మాజీ ప్రిన్సిపాల్ కర్ణాటి రామ్మోహన రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాల్లో ముందుగా ఈ కాలేజీలో చదవవిన నిష్ణాతులైన పూర్వ విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ముఖ్యంగా ఈ కాలేజీలో చదివిన డాక్టర్లు, సైంటిస్టులు, వివిధ హెూదాల్లో ఉన్న ఇతర రంగ ప్రముఖులను కమిటీ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఈ కాలేజీలో విద్యను బోధించిన అధ్యాపకులను సన్మానించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 50 సంవత్సరాల తర్వాత ఈ కాలేజీలో సందడి వాతావరణం లో పూర్వ విద్యార్థులను కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎన్నో సంవత్సరాల తర్వాత వివిధ హెూదాల్లో ఉన్న విద్యార్థులను చూస్తుంటే మనసు ఉప్పొంగు తుందన్నారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తమ కళాశాలలో చారిత్రాత్మకంగా జరిగిన ఈ ఉత్సవాల్లో పాల్గొనటం చాలా సంతోషంగా ఉందన్నారు. అంతేకాక తమ స్నేహితులను కలుసుకోవటం ఆనందంగా ఉందన్నారు ఉత్సవాలకు వచ్చిన అధితులకు ఎక్కడ అవాంతరాలు జరగకుండా తగురీతిలో ఏర్పాటు చేశారు. ఐదు కమిటీల ద్వారా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ప్రణాళికలతో తగు ఏర్పాట్లు చేశారు.

ఈ ఉత్సవాలలో సాంస్కృతిక కార్యక్రమాలు బాగా ఆకట్టుకున్నాయి. ఎండ ఎక్కువ ఉండడడంతో నిర్వాహకులు వచ్చిన అతిథులకు ఇబ్బందులు కలగకుండా మంచినీళ్లు మరియు మజ్జిగ ప్యాకెట్లు విరివిగా అందించారు. దూర ప్రాంతాల నుంచి కూడా విద్యార్థులు రావడంతో చిరకాల మిత్రులు సంతోషం వెల్లబుచ్చారు. ఈ ఉత్సవాలలో మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకొని మరి కొంతమధుర స్మృతులను తమ వెంట తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు,రిటైర్డ్ లెక్చరర్ లు, అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే అభం శుభం తెలియని పిల్లలు ప్రాణాలు కోల్పోయారు

**మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**





జయశంకర్ భూపాలపల్లి జూన్ 08(వుదయం ప్రతినిధి) ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే అభం శుభం తెలియని పిల్లలు ప్రాణాలు కోల్పోయారని మేడిగడ్డ ఘటనకు ప్రభుత్వవే బాధ్యత వహించాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ డిమాండ్ చేశారు ఆదివారం ఆయన మహాదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మేడిగడ్డ బ్యారేజ్ వద్ద గల్లంతైన యువకుల కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మేడిగడ్డ ప్రాజెక్టను కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగానే పక్కన పెట్టిందని, అక్కడ వరద ప్రవాహం పెరుగుతుందని తెలిసినా కనీస అక్కడ ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టలేదని ఆరోపించారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే అభం శుభం తెలియని ఆరుగురు పిల్లలు ప్రాణాలు కోల్పోయారని, ఇందుకు ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఒక్కో బాధిత కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా అందించి అన్ని విధాల ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మేడిగడ్డ ప్రాజెక్టు వద్దకు పర్యాటకుల తాకిడి పెరిగే అవకాశం ఉందని, ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా అక్కడ ప్రభుత్వం రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆరెస్ పార్టీ నాయకులు లింగంపల్లి శ్రీనివాస్ రావు, ఆన్కారి ప్రకాష్, సంద్ర రాజు, అలీమ్ ఖాన్, వంశీ,తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# కళాశాలల అభివృద్ధికి సమిష్టిగా కృషి అవసరం...

**రాష్ట్ర ఉపాధ్యక్షులు రేమిడి మల్లారెడ్డి**




జగిత్యాల జూన్ 08 (వుదయం ప్రతినిధి) ప్రభుత్వ జూనియర్ కళాశాలల అభివృద్ధికి అధ్యాపకులందరూ సమిష్టిగా కృషి చేయాలని తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ 475 రాష్ట్ర ఉపాధ్యక్షులు రేమిడి మల్లారెడ్డి అన్నారు మేడిపల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాన్ని ఆదివారం ఆయన జగిత్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొట్టాల తిరుపతిరెడ్డి అత్తినేని శ్రీనివాస్ లతో కలిపి ఆయన సందర్శించారు అనంతరం జగిత్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలలోని బడుగు బలహీన విద్యార్థుల ఉన్నతి కోసం ప్రభుత్వం నూతన జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేస్తున్నదని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు ప్రభుత్వ కళాశాలల్లో చదివిన విద్యార్థులు నేడు అనేక రంగాల్లో రాణిస్తున్నారన్నారు

**రెండవ ఇంక్రిమెంట్ వెంటనే మంజూరు చేయాలి .**

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అంకితభావంతో విధులు నిర్వర్తిస్తున్న క్రమబద్ధీకరించబడ్డ జూనియర్ లెక్చరర్స్ కి సహజ న్యాయం సూత్రాలకు అనుగుణంగా నిబంధనల ప్రకారం కచ్చితంగా రావాల్సిన రెండవ ఇంక్రిమెంటును అందరూ రాక్షసనందాన్ని పొందాలని అడ్డుకోవడం చాలా విదంగా ఉందన్నారు ప్రభుత్వం రెండవ ఇంక్రిమెంట్ను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని సామరస్య పూర్వక వాతావరణాన్ని దెబ్బతీయొద్దని ఆయన కోరారు కలిసికట్టుగా పని చేస్తే కళాశాలల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు

# బడిబాట కార్యక్రమం ద్వారా బడి వయసు గల ప్రతి ఒక్కరు పాఠశాలలో ఉండేలా చర్యలు

## జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ. పురుషోత్తం



మంచిర్యాల జిల్లాజూన్ 8 (వుదయం ప్రతినిధి)పభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేసే దిశగా తలపెట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమము ద్వారా బడి వయసు గల ప్రతి ఒక్కరూ పాఠశాలలో ఉ ండే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ. పురుషోత్తం తెలిపారు. ఆదివారం బడిబాట కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని దండేపల్లి మండలం కొర్విచెల్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిధిలో పాఠశాల నుండి భీమన్నగూడ వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి మాట్లాడుతూ జిల్లాలో బడిబాట కార్యక్రమ విజయవంతానికి అందరం కలిసి సమిష్టిగా కృషి చేద్దామని అన్నారు. 8వ తేదీ నుండి 10వ తేదీ వరకు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పిల్లలను బడిలో చేర్పించడం, పాఠశాలలో విద్యార్థులకు కల్పించే సౌకర్యాలను వివరించడం, భవిత కేంద్రాలకు పిల్లలకు పంపించే విధంగా చర్యలు తీసుకోవడం, ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించి ఉట్నూర్ లోని కొమురంభీం కాంప్లెక్స్ లోని వికాసం ప్రత్యేక పాఠశాలలో చేర్పించడం జరుగుతుందని తెలిపారు. 11వ తేదీన 10వ తేదీ వరకు జరిగిన కార్యక్రమ పురోగతిపై చర్చించి, 12వ తేదీ నుండి కార్యచరణ ప్రకారంగా రోజువారి కార్యక్రమాలపై చర్చించి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. 12వ తేదీన పాఠశాలల పున:ప్రారంభించబడి విద్యా సంవత్సరం ప్రారంభమవుతుందని, బడిబాట కార్యక్రమం ఆవశ్యకత తెలిసేలా పండగ వాతావరణంలో పాఠశాలలను అందంగా ముస్తాబు చేయడం, తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించి ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయడం, నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు, వర్క్ పుస్తకాలు, ఏక రూప దుస్తుల పంపిణీ కార్యక్రమాలు, గత విద్యా సంవత్సరంలో విద్యా సంబంధిత అంశాలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసలు అందించడం జరుగుతుందని తెలిపారు. నవ సాక్షర భారత్ లో భాగంగా నిర్వహిస్తున్న ఉల్లాస్ కార్యక్రమాన్ని వివరిస్తూ నిరక్షరాస్యులకు చదువు చెప్పడం, 10వ తరగతి, ఇంటర్మీడియట్ పూర్తి చేయని విద్యార్థులు ఓపెన్ స్కూలింగ్ ద్వారా చదువు పూర్తి చేసేలా వారికి అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్యా శాఖ డి.ఆర్.పి. రెడ్డీమల్ల ప్రకాశం, కొండు జనార్దన్, నలుమాసు సుధాకర్, రావనవేని రవి, గొంటి భూమన్న, ఆర్.శ్రీనివాస్, విజయ్ చందర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్యకి స్వాగతం పలికిన మధిర ఆర్యవైశ్యులు



మధిర జూన్ 8 (వుదయం ప్రతినిధి) జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య కల్లూరు వాస్తవ్యుడు ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు పసుమర్తి చంద్రావు ప్రమాణ స్వీకారం సందర్భంగా వచ్చిన సందర్భంగా మధిర ఆర్యవైశ్యులు శ్రీరామ తాతయ్యకి స్వాగతం పలికి ఘనంగా శాలువాతో సత్కరించారు . ఈ కార్యక్రమంలో వాసవి ఆర్యవైశ్య కళ్యాణమండ అధ్యక్షులు కురువెళ్ల కృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు, శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం ప్రధాన కార్యదర్శి నాళ్ళ శ్రీనివాసరావు, మన తెలంగాణ టౌన్ రిపోర్టర్ పబ్బతి జగదీష్, గుర్రం నరసింహారావు తదితరులు పాల్గొని స్వాగతం పలికినారు

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యం.

**నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.**



ఖానాపురం జూన్05(వుదయం ప్రతినిధి): మండలంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను విడుతల వారీగా నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమని నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మండల ప్రజలకు తెలిపారు. మండలంలోని బండమీదిమామిడి తండా, మనుబోతులగడ్డ, కొత్తూరు, రంగాపురం, మంగళవారిపేట గ్రామాలలోని అర్హులైన ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే దొంతి పాల్గొని ఆయా గ్రామాల లబ్ధిదారులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని 21 గ్రామపంచాయతీ పరిధిలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను విడుదలవారీగా ఆయా గ్రామాల లబ్ధిదారులకు అందజేస్తామని తెలుపుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో లబ్ధిదారులు ప్రభుత్వ నియమ నిబంధనలను తప్పక పాటించాలని తెలిపారు. అనంతరం ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి రెవిన్యూ సదస్సులను రైతులు తప్పక సద్వినియోగ పరుచుకోవాలని మండల రైతులకు ప్రజలకు ఎమ్మెల్యే దొంతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, ఇన్చార్జి ఎంపీడీవో సునీల్ కుమార్ రాజ్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్కే ముస్తఫా, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు చెడిపాక ఉపేందర్, గ్రామ పార్టీ అధ్యక్షులు బోడ వెంకన్న, బొమ్మగాని నవీన్ గౌడ్, ఎస్ కే కమాలుద్దీన్, పిండి కుమార్, జాటోత్ నరసింహనాయక్, ఎస్కే లాల్ సాబ్, సునావత్ మోహన్ నాయకులు వేములపల్లి వెంకటప్రసాదరావు, మూడు పూల్ సింగ్, మండవ ప్రసాదరావు, వీరమనేని సాగర్ రావు, కోరే రాములు, వల్లే రవి, ఎర్రబెల్లి బలరాం, భూక్య నరసింహ, పులిగిల్ల నాగరాజు, మచ్చ వెంకన్న, రాగం మల్లేష్, కట్ల లింగయ్య, ఎద్దు కుమారస్వామి,బైరు సునీల్, మూడు వెంకన్న, మూడు మురళి, చాగంటి యాకన్న, పులిగిల్ల బాలకృష్ణ, మక్క చిన్న వెంకన్న, గుగులోత్ సదన్, ఎద్దు చిన్న మల్లేష్, రేఖ శ్రీనివాస్, బొచ్చు రాజన్న, వెన్నం జగన్ రెడ్డి, ఎద్దు మహేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓఈసిడి సదస్సు నుంచి డైరెక్టర్ కేశవులను తొలగించాలి

## -గిరిజన జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ ధారావత్ డాక్టర్ రాజేష్ నాయక్



హైదేరాబాద్ జూన్ 8 : గత ప్రభుత్వ కాలం నుంచి తెలంగాణ సీడ్ సర్టిఫికేషన్ అథారిటీ ఎండిగా 10 ఏళ్లు కొనసాగిన డాక్టర్ కేశవులు అక్రమాలు, అవకతవకలపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని గిరిజన జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ ధారావత్ డాక్టర్ రాజేష్ నాయక్ డిమాండ్ చేశారు. ఈనెల 9 నుంచి 13 వరకు జరిగే ఓఈసీడి అంతర్జాతీయ సదస్సు నుండి సైతం ఇతను తొలగించాలని ఆయన కోరారు. శనివారం బషీర్ బాగ్ దేశోద్ధారక భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీలో ప్రొఫెసర్ గా పని చేస్తున్న డాక్టర్ కేశవులు నిబంధనలకు విరుద్ధంగా జీవోలు తెచ్చుకొని డిప్యూటేషన్ పై పదేళ్లుగా ఓఈసిడి( ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కోపరేషన్ అండ్ డెవలప్మెంట్) డైరెక్టర్ గా, సీడ్ కంపెనీ ఎండిగా కొనసాగుతున్నాడని తెలిపారు. గత ప్రభుత్వంలోని మంత్రులు పోచారం శ్రీనివాస్, నిరంజన్ రెడ్డి లకు లక్షలలో డబ్బులు ముట్ట చెప్పి ఈ పదవుల్లో కొనసాగినట్లు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇతని లీలలు తెలిసిన ముఖ్యమంత్రి, సీడ్ కంపెనీ ఎండి పదవిని తొలగించిన, ఓఈసిడి డైరెక్టర్ గా మాత్రం కొనసాగుతూనే ఉన్నట్లు తెలిపారు. ఈ సంస్థ సదస్సులు పేరిట దాదాపు 20 దేశాలు తిరిగి ప్రజల సొమ్మును దుర్వినియోగం చేశాడని ఆరోపించారు. కనుక ఇతని అవినీతిపై వ్యవసాయ యూనివర్సిటీ విసి, వ్యవసాయ మంత్రి, ప్రిన్సిపల్ సెక్రటరీ, సీడ్ కార్పొరేషన్ చైర్మన్ లను కలిసినట్లు తెలిపారు. ఈ శాఖ ఆఫీసు నుండి తన ఇంటి ఉద్యోగులకు జీతాలు సైతం చెల్లిస్తున్నట్లు తమ వద్ద ఆధారాలున్నాయన్నారు. కనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ ఘటనపై ప్రత్యేక దృష్టి సారించి విచారణ జరపాలని కోరారు.

# మృతుని కుటుంబానికి 10,000 ఆర్థిక సాయం

**మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ**



వెల్దండ జూన్ 9, (వు దయం ప్రతినిధి) మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన డెరంగుల రమేష్ శనివారం మృతి చెందాడు సమాచారం తెలుసుకున్న కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమళ్ళ కృష్ణ మృతుని మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తన వంతుగా 10,000/- వేలా రూపాయలను ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు

# పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించిన ముదిరాజ్ లు



కోరుట్ల జూన్ 08 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలో ఆదివారం ముదిరాజు సంఘం 2 ఆధ్వర్యంలో ముదిరాజ్ కులస్తుల ఆరోగ్య దైవమైన పెద్దమ్మ తల్లి కి బోనాలు సమర్పించారు ఇంటికి ఒక బోనం చొప్పున డప్పు చప్పుల నడుమ మహిళలు యువకులు బోనాల ను తలపై పెట్టుకుని ఊరంతా ఊరేగింపుగా తిరిగి పెద్దమాలయానికి వెళ్లి పెద్దమ్మ తల్లికి పూజలు చేసి బోనం సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు ద్యావత్ పూజారులు పోతరాజుల విన్యాసాలు చూపరులను ఆకట్టుకునే సకాలంలో వర్షాలు పడి పాడిపంటలతో అందరూ బాగుండాలని పెద్దమ్మతల్లిని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# రోడ్డును అలుముకున్న చెట్లను తొలఓంచిన మాజీ ఉప సర్పంచ్



కొండపాక జూన్ 8 (వుదయం ప్రతినిధి)దుద్దెడ గ్రామం నుండి అంకిరెడ్డిపల్లితో పాటు పలు గ్రామాలకు అనుసంధానంగా వేసినా రోడ్డులో నిత్యం అనేక వాహనాలలో ప్రజలు రాకపోకలు చేస్తుంటారు. ఈ రోడ్డుకి ఇరువైపులా చెట్లు, పనికిరాని చెట్ల పొదలు అస్తవ్యస్తంగా పెరిగి రోడ్డుని కమ్మేయడం వల్ల రోడ్డుపై ప్రయాణిస్తున్న ప్రజలకు పలుమార్లు ప్రమాదాలు సంభవించిన విషయం గమనించి, సొంత ఖర్చులతో డోజర్ ట్రాక్టర్ ను ఉపయోగించి రోడ్డుపైకి ఎగబాకిన చెట్లని తొలగించి తన మంచితనాన్ని, సామాజిక బాధ్యతని నిరూపించాడు మండల పరిధిలోని అంకిరెడ్డిపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్, కాంగ్రెస్ నాయకుడు జాలిగామ నర్సింగరావు. గ్రామానికి సంబంధించి ఎలాంటి మంచి కార్యాన్ని అయినా వీలైనంత మటుకు తన భుజాలపై వేసుకొని, అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉ ంటూ, ప్రజల బాగు కోసం ఆలోచించే మంచి మనసున్న మనిషి అంటూ ఈ సందర్భంగా నర్సింగారావును గ్రామస్తులు ప్రశంసించారు.

# ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట గ్రామసభ.

**మండల విద్యాశాఖ అధికారిని శ్రీదేవి.**



ఖానాపురం జూన్08(వుదయం ప్రతినిధి): మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలోని సోమవారం ఉదయం 11 గంటలకు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట గ్రామ సభ నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారిని డి శ్రీదేవి తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులతో పాటు పాఠశాలల ఉపాధ్యాయ బృందము, ముఖ్య నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులు, యువజన సంఘాలు, మహిళా సంఘాలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల ఎంఈఓ తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ.

టెంకాయ కొట్టి పనులను ప్రారంభించిన జువ్వడి కృష్ణారావు





కోరుట్ల జూన్ 08 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గ పరిధిలోని కోరుట్ల మండలం చిన్న మెట్పల్లి పైడిమడుగు జోగిని పెల్లి గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ఇటీవల ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులు ఆదివారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేపట్టారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు విచ్చేసి టెంకాయ కొట్టి ఇందిరమ్మ ఇండ్ల పనులను ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను ఇటీవల అందజేయడం జరిగిందని ఇందులో భాగంగా ఆదివారం లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం చేపట్టగా ఇట్టి కార్యక్రమంలో పాల్గొని టెంకాయ కొట్టి పనులను ప్రారంభించడం జరిగిందన్నారు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టాలని నిర్మాణాలు ఏ విధంగా జరిగితే ఆ విధంగా ఆ ఇంటి యజమాని బ్యాంకు ఖాతాలో డబ్బులు జమవుతాయన్నారు కావున అర్హులైన ప్రతి ఒక్కరు త్వరగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలని కోరారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అంటేనే పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అనునిత్యం కృషి చేస్తుందన్నారు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడమే కాకుండా అర్హులైన లబ్ధిదారులు అందరికీ కూడా రేషన్ కార్డులు మంజూరు చేస్తూ రేషన్ దుకాణాల ద్వారా లబ్ధిదారులందరికీ సన్నబియ్యాన్ని పంపిణీ చేపట్టిందన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు తోపాటు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి ఆశిరెడ్డి రాజేశం కే డి సి సి బి మాజీ డైరెక్టర్ ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జనార్దన్ గంగాధర్ హరీష్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇండ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా వాణి రద్దు..



జగిత్యాల జూన్ 08 (వుదయం ప్రతినిధి) జగిత్యాల కలెక్టరేట్లో తేదీ 9 6 2025 సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ బి సత్య ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావొద్దని విజ్ఞప్తి చేశారు భూ భారతి అవగాహనా సదస్సులు జగిత్యాల జిల్లాలోని అన్ని మండలములో నిర్వహిస్తున్నందున అధికారులు భూ భారతి అవగాహన సదస్సులలో ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ బి సత్యప్రసాద్ ప్రకటనలో వెల్లడించారు

## సర్వరోగ నివారిణి..
## ఆ సమస్యలకు బ్రహ్మాస్త్రమే..

ప్రకృతి ఎన్నో రకాల సహజ ఔషధ మొక్కలను ప్రసాదించింది.. ఈ మొక్కలు ఎన్నో అనారోగ్య సమస్యలకు దివ్య ఔషధంలా పనిచేస్తాయి. అలాంటి పవర్‌ఫుల్ ఔషధ మొక్కల్లో తిప్పతీగ ఒకటి.. తిప్పతీగతో తిప్పలన్నీ దూరం చేసుకోవచ్చని పేర్కొంటున్నారు ఆయుర్వేద నిపుణులు. ప్రకృతి ఎన్నో రకాల సహజ ఔషధ మొక్కలను ప్రసాదించింది.. ఈ మొక్కలు ఎన్నో అనారోగ్య సమస్యలకు దివ్య ఔషధంలా పనిచేస్తాయి.. అలాంటి పవర్‌ఫుల్ ఔషధ మొక్కల్లో తిప్పతీగ ఒకటి.. తిప్పతీగతో తిప్పలన్నీ దూరం చేసుకోవచ్చని పేర్కొంటున్నారు ఆయుర్వేద నిపుణులు.. తిప్పతీగ.. ఆకులు, కాండం, వేర్లు.. అన్ని విలువైనవే.. వీటిలో ఎన్నో ఔషధ గుణాలు దాగున్నాయి.. దీనిని ఆయుర్వేదంలో ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. తిప్పతీగతో జ్యూస్, పౌడర్, కాప్సూల్స్ ను తయారు చేస్తారు. తిప్పతీగను ఎలా తీసుకున్నా శరీరానికి మంచిదే.. అందుకే.. తిప్పతీగను తిరుగులేని శక్తివంతమైన ఔషధ మొక్కగా అభివర్ణిస్తారు. తిప్పతీగ రసం తీసుకోవడం వల్ల జీర్ణశక్తి పెరుగుతుంది. ఇది శరీరానికి శక్తిని అందించి.. మూలకాలను మెరుగుపరచడానికి, పోషించడానికి సహాయపడుతుంది. అలాగే.. తిప్పతీగలోని ఔషధ గుణాలు.. మధుమేహం, చర్మవ్యాధులు, కీళ్ల వ్యాధులు, నులిపురుగులు, జ్వరం మొదలైన వాటి నుంచి ఉపశమనం కలిగిస్తాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. తిప్పతీగను రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల చాలా సమస్యలు నయమవుతాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.. తిప్పతీగను తీసుకోవడం వల్ల కలిగే అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలేంటో ఈ కథనంలో తెలుసుకోండి.తిప్ప తీగలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలున్నాయి.. ఇవి తరచుగా వచ్చే దగ్గు, జలుబు, టాన్సిలిటిస్ వంటి సాధారణ శ్వాసకోశ సమస్యలతో పోరాడతాయి..
తిప్పతీగ తీసుకోవడం ద్వారా ఉబ్బసం రోగులకు కూడా ఉపశమనం లభిస్తుంది.. ఛాతీ బిగుతుగా ఉండడం, శ్వాస ఆడకపోవడం, దగ్గు, గురక వంటి లక్షణాలను తిప్పతీగ తగ్గించి ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది.తిప్పతీగ ఆకులతోపాటు బెల్లం కలిపి తీసుకుంటే.. మలబద్ధకం సమస్య దూరమవుతుంది.. జీర్ణ వ్యవస్థ మెరుగుపడుతుంది.డయాబెటిస్ కూడా తిప్పతీగ మంచిగా పనిచేస్తుంది. దీని జ్యూస్ రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను మెరుగుపరచడం ద్వారా మధుమేహాన్ని నియంత్రిస్తుంది.తిప్పతీగ శరీరంలో రోగ నిరోధకశక్తిని మెరుగుపర్చి అనేక వ్యాధులను నియంత్రిస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అయితే.. తిప్పతీగ కషాయాన్ని ఉదయాన్నే తాగితే చాలా మంచిది.. అయితే.. ఏమైనా అనారోగ్య సమస్యలుంటే వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు.

-ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ.
-పేద ప్రజల అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయం.
-కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల జూన్ 08 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మున్సిపాలిటీలో విలీనమైన ఎకిన్ పూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ఇటీవల ప్రొసిడింగ్ పత్రాలను అందజేయగా ఆదివారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం చేపట్టారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు విచ్చేసి టెంకాయ కొట్టి ఇందిరమ్మ ఇండ్ల పనులను ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను ఇటీవల అందజేయడం జరిగిందన్నారు ఇందులో భాగంగా ఆదివారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం చేపట్టగా ఇట్టి కార్యక్రమంలో పాల్గొని టెంకాయ కొట్టి పనులను ప్రారంభించడం జరిగిందన్నారు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టాలని నిర్మాణాలు ఏ విధంగా జరిగితే ఆ విధంగా ఆ ఇంటి యజమాని బ్యాంకు ఖాతాలో డబ్బులు జమవుతాయన్నారు కావున అర్హులైన ప్రతి ఒక్కరు త్వరగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలని కోరారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత ఎన్నికల్లో వచ్చిన ప్రతి ఒక్క హామీని కూడా నెరవేరుస్తుందన్నారు అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడమే కాకుండా అర్హులైన లబ్ధిదారులు అందరికీ కూడా రేషన్ కార్డులు అందజేస్తూ రేషన్ దుకాణాల ద్వారా లబ్ధిదారులందరికీ సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు కృష్ణారావుతో పాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ నాయకులు బన్న రాజేష్ వెంకటి మ్యాదరి లక్ష్మణ్ జాగిలం భాస్కర్ వెంకట్ రెడ్డి శ్రీ వెంకటేశ్వర దేవాలయం చైర్మన్ ఎతిరాజం నర్సయ్య డైరెక్టర్ కట్కం దివాకర్ తదితరులు పాల్గొన్నారు

# విజయ వంతంగా ముగిసిన రైతు మహోత్సవ కార్యక్రమం



హుస్నాబాద్ (వుదయం) మే :08 హుస్నాబాద్ పట్టణంలో గత మూడు రోజులపాటు విజయవంతంగా నిర్వహించిన రైతు మహోత్సవ కార్యక్రమం ముగింపు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...రైతు మహోత్సవ కార్యక్రమం గత 3 రోజులుగా హుస్నాబాద్ పట్టణంలో విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. హుస్నాబాద్ పట్టణంలో ఎంపిక చేయవలసిన కారణం సిద్దిపేట జిల్లాతో పాటు చుట్టూ కరీంనగర్ జనగాం హన్మకొండ జిల్లాల నుండి వచ్చిన రైతులు 3 రోజుల పాటు ఎంతో ఉత్సాహంగా పాల్గొని వ్యవసాయంలో లేటెస్ట్ టెక్నాలజీ వివద మార్పులు గూర్చి చాలా క్లుప్తంగా తెలుసుకున్నారు. మరెన్నో అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు.మహారాష్ట్ర రైతాంగం అరటి సాగుకు 1980- 85 ప్రాంతంలో డ్రిప్ ను ఉ పయోగించేవారు. ఒక ఎకరం 1500 మొక్కల అరటి నాటడం. నీళ్లు ఎక్కువ అందించడం వల్ల ఒకే సైజ్ లో అరటి మొక్క ఎదుగుతాయనే అనే విషమును పూర్తి అవగాహన చేసుకొని మేరీ రకమైన పంటను పండించారు. అరటి సాగులో దేశంలో 13 శాతం ప్రపంచం లో 2శాతం అక్కడి నుండే వస్తుంది. వాతావరణం అనుగుణంగా కొంచెం మార్పు చేస్తే ఎంతో లాభాలు పొందవచ్చు అనే విషయాన్ని మహారాష్ట్ర రైతులు నిరూపించారు.నేను పనిచేసిన కామారెడ్డి జిల్లాలో లో ఎకరం లో 30 గుంటలు వరి 10 గుంటలు చేపల పెంపకం, కూరగాయలు పండ్లమొక్కలు పెట్టారు. గోవులు ఆవులు ఒక షెడ్ వేసి వాటి పేడ మూత్రం వాటిని ట్యాంక్ లో నింపుకుని మొక్క వేర్ల దగ్గర పిచికారి చేశారు దానివల్ల ఆర్గానిక్ ఫార్మింగ్ వల్ల అధిక లాభాలు పొందారు. రైతు నేర్చుకోవడం, నేర్చుకున్న దాన్ని అవలంబించుకునే స్వభావంతో వ్యవసాయం లాభసాటిగా చేస్తున్నారు. 3 రోజులో సేంద్రీయ పద్ధతుల్లో వ్యవసాయ యాంత్రీకరణ, ఒక పంట నుండి దిగుబడి ఎలా సాధించగలం.వివిధ స్టాల్ లలో వివిధ విత్తనాలు, నూతన సాంకేతిక పద్ధతిలో వ్యవసాయం చేసే విధానాల గూర్చి అందరు రైతులు పూర్తి అవగాహన తెలుసుకున్నారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ ఉద్యానవనం పశుసంవర్ధక శాఖ మత్స్య శాఖ బ్యాంకింగ్ ఇతర ప్రైవేటు రంగాల ప్రతినిధులు ప్రతి ఒక్కరు భాగస్వామ్యం అయినందుకు ధన్యవాదాలు ఇలాంటి కార్యక్రమాలు చాలా జరుపుకుని ఈ ప్రాంతం సస్యశ్యామలం కావాలని ఆకాంక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్కు శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమాన్ని కృషి చేసిన వివిధ శాఖల అధికారులకు ప్రజాప్రతినకు శాలువాద సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ లింగమూర్తి, ఏం సి చైర్మన్,తిరుపతి రెడ్డి,వైస్ చైర్మన్ బంక చందు, సింగల్ విండో చైర్మన్,శివయ్య వివిధ శాఖల అధికారులు వివిధ ప్రాంతాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గడ్డం వివేక్ కు మంత్రి పదవి రావడంతో తెలంగాణ ఉద్యమకారులు సంతోషం వ్యక్తం"



పెద్దపల్లి జిల్లా: జూన్ 8 (వుదయం) ప్రతినిధి: తెలంగాణ ఉద్యమానికి విశేషంగా సేవలందించిన గడ్డం వివేక్ (వెంకట్ స్వామి) కి మంత్రి పదవి రావడాన్ని పెద్దపల్లి జిల్లా తెలంగాణ ఉద్యమకారులు హర్షంగా స్వీకరించారు. జిల్లా ఉపాధ్యక్షులు జనగామ రవి, పాలకన్ని కనుకయ్య, బెజ్జాల ప్రభాకర్ తో పాటు పలువురు నేతలు సంతోషం వ్యక్తం చేశారు. జనగామ రవి మాట్లాడుతూ, "తెలంగాణ ఉద్యమకారులకు గర్వకారణం. ఉద్యమ త్యాగాలకు గుర్తింపు లభించినట్లే," అని అన్నారు. పాలకన్ని కనుకయ్య మాట్లాడుతూ, "ఇది ఉద్యమకారుల గొప్పతనానికి ప్రభుత్వం ఇచ్చిన గుర్తింపు," అని అభిప్రాయపడ్డారు. బెజ్జాల ప్రభాకర్, "ఇది ఉద్యమకారుల విజయానికి ప్రతీక," అని పేర్కొన్నారు. తెలంగాణ ఉ ద్యమకారులు, గడ్డం వివేక్ నియామకాన్ని జిల్లా కేంద్రంలో సంతోషంగా ఆహ్వానించారు. ఉద్యమ సమయంలో చేసిన త్యాగాలకు గుర్తింపు లభించిందని, మంత్రి పదవిలో ఆయన మరింత అభివృద్ధి పనులు చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# మంత్రి సోదరుడి కనుసన్నలోనే అక్రమ దందాలు.?

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్




జయశంకర్ భూపాలపల్లి (మంథని)జూన్ 08(వుదయం ప్రతినిధి) మంథని ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి సోదరుడి కనుసన్నల్లోనే అక్రమ దందాలు కొనసాగుతున్నాయని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. మంథనిలోని రాజగృహలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డబ్బు సంపాదనే లక్ష్యంగా మంత్రి సోదరుడు నియోజకవర్గంలో అక్రమ ఇసుక, మట్టి దందాలను ప్రొత్సహిస్తున్నారనీ అన్నారు.ఎన్నికల సమయంలో నోట్ల కట్టలతో వచ్చి ప్రజలను మభ్య పెట్టి ఓట్లు దండుకొని అధికారం చేజిక్కించుకోవడం అధికారంలోకి వచ్చిన ఇలా అక్రమ దందాలను ప్రొత్సహిస్తూ డబ్బు సంపాదనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారన్నారు అని ఆరోపించారు. ఈ అక్రమ దందాలపై తాను ఆధారాలతో సహా ఎన్ని సార్లు రుజువు చేస్తున్నప్పటికీ ఎన్నికల సమయంలో నియోజకవర్గ ప్రజలు వాళ్లనే నమ్మడం నిజంగా బాధకరమన్నారు. మంథని ఎమ్మెల్యే, ఆయన సోదరుడి అన్యాయాలు, అక్రమాలను భయట పెడుతూ ప్రజల దృష్టికి తీసుకెళ్తామన్నారు. జిల్లా కేంద్రమైన పెద్దపల్లిలో మట్టి, ఇసుక తవ్వకాలను బంద్ చేస్తుంటే మంథనిలో మాత్రం కొత్త రూల్స్?? అమలు చేస్తున్నారన్నారన్నారు. మంథనిలోని రెడ్డి చెరువుల్లో 7 ఇటుక బట్టీల పేరిట మట్టి తీసేందుకు అనుమతులు తీసుకొని మంత్రి తన సామాజిక వర్గానికి చెందిన వారికి అప్పగించారని, చెరువులో 90 లారీల మట్టిని తీసేందుకు పర్మిషన్లు పొంది 11 రోజుల పాటు రాత్రి, పగలు అనే తేడా లేకుండా మట్టిని తరలించారని అన్నారు. 5303అనే ఒక్క నెంబర్‌పైన రెండు, మూడు ఇటుక బట్టీలకు మట్టి తీసుకెళ్తున్నట్లు ఆర్డర్ కాపీ ఇచ్చారని, ఈ ఆర్డర్‌పై ఎవరి సంతకం ఉండాలి అనేది కూడా క్లారిటీ లేదన్నారు. జిల్లా మొత్తం ఒక రూల్ అయితే మంథనిలో మాత్రం కొత్త రూల్స్?? అమలు చేస్తున్నారన్నారు. దీనిపై సైతం తాము న్యాయపరంగా పోరాటం చేసేందుకు సిద్ధమవుతున్నామన్నారు. గత ఏడాది కూడ బిట్టుపల్లి చెరువులో కూడ ఇదే విధంగా మట్టి తవ్వకాలు చేపడితే తమ నాయకులు వెళ్లి అధికారులకు సమాచారం ఇచ్చినా కూడా ఎవరు పట్టించుకోలేదన్నారు. మంథని నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులు, పోలీసులు మంత్రి కనుసనల్లో పని చేస్తున్నారని విమర్శించారు. అక్రమ దందాలను ప్రొత్సహించడమే తండ్రి ఆశయాల కోసం పని చేసినట్టా అని ఆయన ప్రశ్నించారు. మంత్రి, ఆయన సోదరుడు చేస్తున్న ఆగడాలన్నింటిని ప్రజలు గమనిస్తున్నారని, వారికి ప్రజలే తగిన గుణపాఠం చెప్తారన్నారు. మంథని నియోజకవర్గంలో కొనసాగుతున్న అక్రమ దందాలను అరికట్టడటంతో పాటు ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందేందుకు నిరంతరం పోరాటం చేస్తున్నామన్నారు.

# డిప్యూటీ స్పీకర్ గా డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్ర నాయక్, నియామకం..

కాంగ్రెస్ నాయకులు భారీ ర్యాలీ...



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( వుదయం ప్రతినిధి) తెలంగాణ డిప్యూటీ స్పీకర్ గా డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్ర నాయక్, నియామకం పై మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ పట్టణంలో కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు బాణాసంచా కాల్చి ర్యాలీ నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు..
ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ యాదవ్, డోర్నకల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు ఖాదర్ బాబా మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి సర్కార్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్ర నాయక్, సేవలను గుర్తించి అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ గా నియమించినందుకు రాహుల్ గాంధీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గారికి ధన్యవాదాలు తెలిపారు.. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సమానా న్యాయం జరుగుతుందని మరొకసారి నిరూపదామైందన్నారు.. ఈరోజు జరిగిన మంత్రివర్గంలో దళిత గిరిజన నాయకులను గుర్తించి మంత్రివర్గంలో చోటు కల్పించడం తెలంగాణ సమాజం హర్షం వ్యక్తం చేస్తుందన్నారు.. ప్రజలకు కాంగ్రెస్ పార్టీపై మరింత నమ్మకం పెరిగిందని వారు చెప్పారు..ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ సాధనాల వెంకటేశ్వర్లు, సొసైటీ వైస్ చైర్మన్ శెట్టి వెంకన్న, పట్టణ ఉపాధ్యక్షుడు హరికృష్ణ, మాజీ వైస్ చైర్మన్ కోటిలింగం, మాజీ మార్కెట్ డైరెక్టర్ కాలా సుశీల్ కుమార్ జైన్, శీలం శ్రీనివాస్, తాళ్లూరి హనుమ, కాసం శేఖర్, మాజీ మాదా శ్రీనివాస్, ఆంగోతి వెంకన్న, మామిడి నాగరాజు, కోబల్, మహేష్, గండు బాబు, పచ్చిపాల గోపి, రాము, వినోద్, కాంగ్రెస్ యువజన నాయకులు దాసరి నాని, మున్నా, యాకయ్య, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మంత్రిడా. వాకిటి శ్రీహరికి నరసింహరాజు సన్మానం



హైదరాబాద్ జూన్ 8 : సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం బొల్లారం మున్సిపాలిటీ 10వ వార్డు మాజీ కౌన్సిలర్ కె. నరసింహరాజు గారు ఈరోజు తెలంగాణ రాష్ట్రం మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి అన్నా గారిని తెలంగాణ ప్రభుత్వా%శీ% కొత్త మంత్రిగా నియమించారు ఈ సంధర్బంగా రాజ్ భవన్ లో అయినను గౌరవంగా కలుసుకుని సత్కరించారు...

# ఆమె ఆరోగ్యం కుటుంబానికి భాగ్యం

'మన దేశంలో ప్రతి ఎనిమిది నిమిషాలకు ఒక మహిళ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌తో మరణిస్తుంది. రొమ్ము క్యాన్సర్‌తో బాధపడుతున్న ప్రతి ఇద్దరు మహిళల్లో ఒక మహిళ మృత్యువాత పడుతుంది. ఇందుకు కారణం ఆలస్యంగా క్యాన్సర్‌ను గుర్తించడం. అన్ని రంగాల్లో దూసుకుపోతూ ఎన్నో సమస్యల బారి నుంచి తనను తాను కాపాడుకుంటూ మనుగడ సాగిస్తున్న మహిళలు తమ ఆరోగ్యాన్ని మాత్రం కాపాడుకోలేకపోతున్నారు. ఇందుకు కారణం అవగాహన లోపం, నిర్లక్ష్యం' అంటున్నారు ప్రముఖ సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ గీతా నాగశ్రీ. మన రాష్ట్రంలో ఏకైక మహిళా సర్జికల్ గైనిక్ అంకాలజిస్ట్ అయిన ఆమె కన్సల్టెంట్‌గా కాంటినెంటల్, వివేకానంద హస్పిటల్స్‌లో పనిచేస్తూ, మహిళల్లో క్యాన్సర్‌పై అవగాహన కల్పించడానికి ఎక్కువ సమయం కేటాయిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తూ అనేక అవార్డులు అందుకున్న ఆమె పరిచయం..పుట్టి పెరిగింది కొత్తగూడెంలో. నాన్న సుబ్బారావు, మండల విద్యాధికారి. అమ్మ భారతి,హెడ్‌మాస్టర్. అమ్మనాన్న ఇద్దరు బోధనారంగంలో ఉండటంతో చిన్నతనం నుంచే చదువే మా ప్రపంచం. కొత్తగూడెంలోని సెయింట్ జోసఫ్ హైస్కూల్‌లో పదోతరగతి వరకు చదివాను. ఆ తర్వాత ఇంటర్ గుంటూరులో పూర్తి చేసి గుంటూరు మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్‌లో చేరాను. అందరికీ వైద్యం... చిన్నప్పటి నుంచి డాక్టర్ కావాలన్న కలను నిజం చేసుకోవడం కోసం ఎంతో కష్టపడ్డాను. అమ్మనాన్న ప్రోత్సాహం, పట్టుదలతో చదవడం వల్ల మంచిర్యాంక్‌తో సీటు తెచ్చుకోగలిగాను. కేవలం ఎంబిబిఎస్ డాక్టర్‌గా కాకుండా స్పెషలైజేషన్ చేయాలనుకున్నా ను. గైనకాలజీలో పీజీ చేయడానికి పాండిచ్చేరిలోని ప్రతిష్టాత్మకర మైన మెడికల్ కాలేజ్ జిప్మర్ చేరాను. దక్షిణ భారత్‌లోనే క్యాన్సర్ చికిత్సకు మంచి పేరున్న ఆ కాలేజీ లో పీజీ చేస్తున్న సమయంలో మూడోదశలో ఉన్న క్యాన్సర్ కేసులే ఎక్కువగా వచ్చేవి. వారిని చూస్తున్నప్పుడు నాకు రెండు విషయాలు స్పష్టంగా తెలిసేవి. అవగాహన లోపం, మహిళల ఆరోగ్యంపై నిర్లక్ష్యం. ఈ రెండు కారణాలతో మూడోదశలో క్యాన్సర్‌ను గుర్తిస్తున్నారు అన్నది వాస్తవ పరిస్థితి. ఇలాంటి స్థితిలో వచ్చేవారికి మెరుగైన వైద్యం అందించాలన్న తపన ఉండేది. దాంతో గైనిక్ సర్జికల్ ఆంకాలజీ లో స్పెషలైజేషన్ చేయాలని నిర్ణయించుకున్నాను.



నా నిర్ణ యానికి అమ్మనాన్న కూడా మద్దతు ఇవ్వడంతో ఎంసిహెచ్‌లో చేరడానికి ఎంట్రెన్స్ రాశాను. రెండోర్యాంక్ రావడంతో బెంగళూరులోని కిద్వారు ఇనిస్టిట్యూట్‌లో ఎంసిహెచ్ పూర్తి చేశాను. సమాజానికి తీరనిలోటు..ఇంటికి దీపం ఇల్లాలు, ఆడవారి చదువు ఇంటికి వెలుగు ఇలా ఇంట్లో మహిళ ప్రాధాన్యత చెప్పే ఎన్నో సూక్తులు ఉన్నాయి. ఇంటిని తీర్చిదిద్దడంలో మహిళల పాత్ర కీలకం. భార్యగా, తల్లిగా, చెల్లిగా, బిడ్డగా ఆమె పాత్ర ఇంటికే కేంద్రబిందువు. అందుకే మహిళ అనారోగ్యం పాలైతే కుటుంబమంతా విచారంలో మునిగిపోతుంది. భర్త, పిల్లలతో పాటు కుటుంబసభ్యులంతా ఇబ్బందులు పడతారు. కేవలం ఇంటికే కాదు సమాజానికి కూడా తీరనిలోటుగా మారుతుంది. మహిళల ఆరోగ్యం సమాజప్రగతికి ఎంతో అవసరం. ప్రతి మహిళ ఇంటిని చూసుకున్నంత జాగ్రత్తగా తన ఆరోగ్యం గురించి కూడా పట్టించుకోవాలి. సదస్సులు ఏర్పాటుచేస్తూ..మన దేశంలో చాలావరకు మహిళకు వచ్చే క్యాన్సర్లల్లో గర్భాశయ ముఖద్వార, రొమ్ము క్యాన్సర్ ఎక్కువగా ఉన్నాయి. ఇటీవల కోలన్ క్యాన్సర్, నోటి క్యాన్సర్ కూడా సోకుతున్నాయి. కేవలం సమస్య వచ్చిన తర్వాతనే కాకుండా ముందుగానే స్క్రీనింగ్ టెస్టులు చేయించడం ద్వారా నూటికి 90శాతం క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని ముందుగానే గుర్తించి జాగ్రత్తలు తీసుకోవచ్చు. క్యాన్సర్ లక్షణాల పై అవగాహన కల్పించడానికి ఎక్కువగా సదస్సులు ఏర్పాటు చేస్తున్నాం. మహళలు ఎక్కువగా పనిచేసే కార్యాలయాల్లోనూ, పనిప్రదేశాల్లోనూ సమావేశాలు నిర్వహిస్తూ.. వారికి క్యాన్సర్ నివారణపై, ముందుగా లక్షణాలు గుర్తించడంపై అవగాహన కల్పిస్తున్నాం. ఇందుకోసం ' అస్మిన్ క్యాన్సర్ కేర్ ఫౌండేషన్ ' ఏర్పాటుచేశాం. గత రెండేళ్లుగా అనేక సమావేశాలు ఏర్పాటుచేస్తున్నాం. ఉచితంగా బుక్‌లెట్ ?స పంపిణీ చేస్తున్నాం. ఎన్జీవోలతో కలిసి..ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న క్యాన్సర్ బాధితుల సంఖ్యను దృష్టిలో పెట్టుకుని క్యాన్సర్‌పై అవగాహన కల్పించడానికి, క్యాన్సర్ రోగులకు మానసికంగా ధైర్యం ఇవ్వడానికి వీలుగా ప్రతిఏటా అక్టోబర్ నెలలో క్యాన్సర్ అవగాహన కార్యక్రమాలు ప్రపంచ మంతా జరుగుతాయి. ఈ సందర్భంగా మన రాష్ట్రంలోని అనేక స్వచ్ఛంద సంస్థలతో కలిసి 'విక్టోరియస్ ఉమెన్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. ఈ సందర్భంగా క్యాన్సర్ బారిన పడి కోలుకున్నవారితో టాక్ ఏర్పాటుచేస్తున్నాం. క్యాన్సర్‌పై అవగాహన పెంచడానికి, మెరుగైన చికిత్స అందించడానికి అవసరమైన సూచనలు, సలహాలు తీసుకునేలా ప్యానల్ డిస్కషన్స్ నిర్వహిస్తున్నాం. అన్ని స్థాయివారిలోనూ..క్యాన్సర్ రావడానికి కారణాలు ఎన్నో ఉన్నాయి. 30శాతం క్యాన్సర్లు పొగాకు ఉత్పత్తుల వాడకం కారణంగా వస్తాయి. పొగాకు ఉత్పత్తుల కారణంగా ప్రతి ఏటా దాదాపు మూడులక్షల మంది మహిళలు క్యాన్సర్ బారిన పడుతున్నారు. ఐదు నుంచి పది శాతం హెరిడిటీ కారణంగా వస్తాయి. ఇలాంటి వారిలో జెనటిక్ టెస్ట్ ద్వారా ముందుగా క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని తెలుసు కోవ చ్చు. ప్రస్తుతం వస్తున్న ఎన్నో రకాల క్యాన్సర్లకు జీవనశైలిలో వస్తున్న మార్పులే కారణం. పేద, ధనిక అన్న తారతమ్యం లేకుండా అన్ని స్థాయిలలోని మహిళలు ఈ మహ్మమారి బారిన పడుతున్నారు. సంపన్న కుటుంబాల్లోనూ నిర్లక్ష్యం వారిని బలి తీసుకుంటుంది. పూర్తిస్థాయిలో..అన్నిరంగాల్లో దూసుకుపోతున్న మహిళలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో మాత్రం వెనుకబడి పోతున్నారు. ఆరోగ్యవంతమైన జీవితాన్ని వారికి అందించే దిశగా మహిళల్లో క్యాన్సర్ సమస్యలపై పూర్తిస్థాయిలో పనిచేసేలా క్యాన్సర్ నివారణ ట్రస్ట్‌ను ఏర్పాటుచేయాలన్న ఆలోచన ఉంది. మద్దతునిచ్చేలా..క్యాన్సర్ రావడానికి స్పష్టమైన కారణాలు చెప్పలేం. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా కొన్నిసార్లు క్యాన్సర్ బారిన పడతారు. అయితే క్యాన్సర్ గురించి అవగాహన ఉంటే మొదటిదశలోనే గుర్తించడం సాధ్యమవుతుంది. మొదటిదశలో గుర్తించి క్యాన్సర్ అని నిర్ధారించిన తర్వాత చికిత్స తీసుకునేవారిలో అత్యధిక శాతం మంచి త్వరగా కోలుకుంటారు. రెండోదశలో గుర్తిస్తే 50శాతం, మూడోదశలో గుర్తిస్తే 30శాతం తర్వాతగా కోలుకునే అవకాశం ఉంటుంది.

క్యాన్సర్‌ను గుర్తించడంలో ఆలస్యం జరిగే కొద్ది క్యూర్ రేట్ తగ్గుతుంది. క్యాన్సర్ అని తెలియగానే చాలామంది మానసికంగా బలహీన పడిపోతారు. అలాంటి వారికి మద్దతు ఇచ్చేందుకు 'క్యాన్సర్ సపోర్ట్ గ్రూప్ ' ఏర్పాటు చేశాను. ఇందులో డాక్టర్లు, సైక్రియాస్టిట్‌లు, కోలుకున్న పేషంట్లు ఉంటారు. వీరంతా కలిసి క్యాన్సర్ బారిన పడిన వారికి మానసికంగా ధైర్యం ఇవ్వడంతో పాటు వారి సందేహాలు నివృత్తి చేస్తూ, మద్దతుగా ఉంటారు. క్యాన్సర్ కన్నా.. క్యాన్సర్ వచ్చిందన్న భయం చాలాసార్లు వారికి ఇచ్చే చికిత్స ఫలితాలు కనిపించకుండా చేస్తుంది.అందుకే మానసికంగా వారికి మద్దతు చాలా అవసరం.స్క్రీనింగ్ తప్పనిసరి..ప్రతి మహిళ కుటుంబసభ్యుల ఆరోగ్యంతో పాటు తన ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి. నలభై ఏండ్లు పై బడిన ప్రతి మహిళ ఏడాదికి ఒకసారి మమోగ్రఫి, మూడేండ్లకు ఒకసారి పాప్‌స్మియర్ టెస్ట్ చేయించుకోవాలి. ఈ స్క్రీనింగ్ టెస్ట్‌లతో క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని పదేండ్ల ముందే కనిపెట్టవచ్చు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇచ్చిన పిలుపు 'ఐ యామ్, ఐ విల్' . ఈ నినాదం మేరకు ప్రతి మహిళ, యువతి క్యాన్సర్ బారిన పడకుండా ఉండేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. రెగ్యులర్ స్క్రీనింగ్ ద్వారా చాలావరకు క్యాన్సర్ మరణాలను నివారించవచ్చు.

# ఇలా చేస్తే పురుగులు పరార్





పురుగులు రానే రావు.మీ కుండీలలో దాక్కునే లేదా మీ గార్డెన్‌లో ఉండే పురుగులను పారదోలటానికి మీ ఇంట్లో ఉండే వస్తువులతోనే ఆ పని చేయవచ్చు. ఎలాగో చూద్దాం. ఒక ప్లాస్టిక్ కవర్‌లో ఆపిల్ జ్యూస్‌ను, వెనిగర్‌ను పోసి, ఆ కవర్‌కు చిన్న చిన్న రంధ్రాలు చేసి ఒక గ్లాసులో ఉంచాలి.. ఎక్కడైతే పళ్లను తొలిచే పురుగులు కనబడతాయో అక్కడ ఈ గ్లాసులను ఉంచాలి. అవి ఆపిల్ వాసనకు అట్రాక్ట్ అయి గ్లాసు దగ్గరికి వచ్చి, గ్లాసులో ఇరుక్కుపోతాయి.ఇలా చేస్తే గొంగళి మాయం.. వెనిగర్ గొంగళిపురుగుల నివారణకు మంచి మందుగా పనిచేస్తుంది. వెనిగర్‌ను స్ప్రే చేస్తే చాలు అవి మొక్కల దరిచేరవు. ఇంకొక రకంగా కూడా వీటిని నివారించవచ్చు. ఒక చిన్న పాత్ర తీసుకుని దానిలో 'బీరు'ను పోసి గార్డెన్ నేలలో గుంత తవ్వి.. అందులో పెట్టడం వల్ల నత్తలు పైకి వచ్చే సాహసం చేయవు.గార్డెన్‌లో నీరు నిల్వ ఉండడం వల్ల గానీ, ఇతర కారణాల వల్ల గానీ దోమల బెడద ఎక్కువగా ఉండి గార్డెన్‌లోకి వెళ్లాలంటేనే ఇబ్బందికరంగా ఉంటుంది. అలాంటప్పుడు సిట్రోనెల్లా క్యాండిల్‌తో దోమలను తరిమేయవచ్చు.ఎలా చేయాలి..?ఏం కావాలి: సోయా వ్యాక్స్, ఒత్తులు, సిట్రోనెల్లా ఆయిల్, కంటైనర్లు. వీటితో పాటు ఒత్తులను నిటారుగా ఉంచడానికి పెన్సిల్, పెన్, టేపు అవసరం. తయారీ విధానం: సోయా వ్యాక్స్‌ను తగిన ఉష్ణోగ్రత వద్ద కరగబెట్టి, కంటైనర్‌లో పోయాలి. వ్యాక్స్ చల్లబడే సమయానికి ఒత్తులను అందులో నిటారుగా ఉంచాలి. దానికి పెన్సిల్ సహాయం తీసుకోవాలి. వ్యాక్స్ గట్టిపడిన తరువాత అది ఉపయోగించుకోవడానికి అనువుగా ఉంటుంది. వీటిని గార్డెన్‌లో ఉంచి వెలిగించినప్పుడు.. వాటి నుంచి వచ్చే వాసనకు దోమలు మాయమవడం ఖాయం.


# మృదువైన కురులకు...




ఆహారం: రోజూ తీసుకునే ఆహారంలో పోష కాలు సమతూకంలో ఉండాలి. నార్మల్ హెయిర్ గలవారు చేపలు, చికెన్, పప్పు ధాన్యాలు, మొలకెత్తిన గింజలు తీసుకోవాలి. పొడి జుట్టు గలవారు పచ్చికూరగాయలు, ముడిబియ్యంతో వండిన అన్నం, అరటి పండ్లు, నట్స్, విటమిన్ 'ఇ' క్యాప్యుల్స్ తప్పనిసరి. జుట్టు జిడ్డుగా ఉండేవారు తాజా ఆకుకూరలు–కూరగాయలతో చేసిన సలాడ్స్, పండ్లు–పెరుగు తీసుకోవాలి.షాంపూ: పొడి జుట్టు గలవారు మాడుపై ఉన్న సహజ నూనెలు పీల్చేయలేని షాంపూలను వాడాలి. షాంపూతో పాటు కండిషనర్ తప్పనిసరిగా వాడాలి. అప్పుడే వెంట్రుకలు ఎక్కువగా పొడిబారకుండా ఉంటాయి. జుట్టు జిడ్డుగా ఉండేవారు వారానికి మూడుసార్లు షాంపూతో తలస్నానం చేయాలి. గుడ్డు: కోడిగుడ్డులో ఉండే పోషకాలు జుట్టు ఆరోగ్యాన్ని పెంచుతాయి. మాయిశ్చరైజర్‌ని కోల్పోనివ్వవు. వారానికి ఒకసారి పొడిజుట్టుగలవారు గుడ్డులోని పసుపు సొనను, జిడ్డు గలవారు తెల్లసొనను ప్యాక్ వేసి 15 నిమిషాల తరువాత వెచ్చని నీటితో శుభ్రపరచుకోవాలి.చుండ్రు నివారణకు: దుమ్ము, వాతావరణ, శుభ్రత లోపాలు చుండ్రుకు కారణం అవుతుంటాయి. 2 టీ స్పూన్ల బ్రౌన్ షుగర్‌లో టీ స్పూన్ హెయిర్ కండిషనర్ కలిపి మాడుకు పట్టించాలి. పదినిమిషాల తర్వాత శుభ్రపరచుకోవాలి. వారానికి ఒకసారి ఇలా చేస్తుంటే చుండ్రు తగ్గుతుంది.

# మంచు కరిగే వేళలో..







చార్‌ధామ్ ద్వారాలు తెరుచుకున్నాయి..అమరనాథుడి దర్శనానికి తరుణం ఆసన్నమైంది..కైలాసగిరికి తరలి వెళ్లే సమయమూ దగ్గరికొచ్చింది..భక్తుల మనసెరిగి.. మంచు కరిగి మహాధామాలకు దారి చూపుతోంది. మరెన్నో విహార కేంద్రాలు మంచు చెర వీడి మనోహరంగా దర్శనమిచ్చే కాలమిది! ఆరేడు నెలలుగా అంటిపెట్టుకున్న తుషారం పరారవ్వడంతో.. అక్కడి గిరులు మరింత హుషారుగా కనిపిస్తాయి సెలయేళ్ల ప్రవాహం జోరందుకుంటుంది..కొండగాలిలో చలి మాయమైనా.. గిలిగింతలు కొనసాగుతాయి..ఆహ్లాదకర వాతావరణంలో అద్భుతాలను ఆస్వాదించాలని భావిస్తున్నారా..? ఎందుకాలస్యం..చుట్టూ అందాలే: అల్మోరా, ఉత్తరాఖండ్ చుట్టూ హిమాలయాలు.. కుమావూ పర్వత సానువుల్లో కొలువై ఉన్న అందమైన ప్రాంతం అల్మోరా. కోసి నది ఒడ్డునుండే ఈ పర్వత ప్రాంతం ఆధ్యాత్మిక కేంద్రాల నెలవు. సముద్రమట్టానికి 1650 అడుగుల ఎత్తులో ఉన్న అల్మోరాకు ఘనమైన చరిత్ర ఉంది. ఇక్కడి ఆలయాలను శతాబ్దాల కిందట నిర్మించారు. చాంద్ వంశీయుల పాలనలో అల్మోరా పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. నందాదేవి ఆలయం, కాసర్ దేవి ఆలయం, సమీపంలోని జగేశ్వరధామ్ మరెన్నో గుళ్లు యాత్రికులతో కిటకిటలాడుతుంటాయి. హిమాలయాల సౌందర్యం ఇక్కడి నుంచి మరింత అద్భుతంగా కనిపిస్తుంది. ఆహ్లాదకరమైన వాతావరణం మనసును తేలిక పరుస్తుంది. స్వామి వివేకానంద కాసర్‌దేవి ఆలయ ప్రాంతంలో కొన్నాళ్లు ధ్యానం చేశారని చెబుతారు. ప్రకృతి ప్రేమికులకు, సాహస యాత్రికులకు కావాల్సినంత కాలక్షేపం లభిస్తుందిక్కడ. ట్రెక్కింగ్, రివర్ రాఫ్టింగ్ విన్యాసాల్లో పాలుపంచుకోవచ్చు. గోవింద్ వల్లభ్ పంత్ మ్యూజియం, బిన్సార్ జంతు సంరక్షణ కేంద్రం దర్శనీయ స్థలాలు. బిన్సార్ పార్క్‌లో జీరో పాయింట్ నుంచి అల్మోరా పరిసరాలతో పాటు అల్లంత దూరంలోని కేదార్‌నాథ్, నందాదేవి తదితర పర్వతాలనూ వీక్షించవచ్చు.

లి అల్మోరా నుంచి ప్రముఖ పర్యాటక కేంద్రం రాణిఖేత్ 45 కి.మీ దూరంలో, నైనిటాల్ 63 కి.మీ. దూరంలో ఉంటాయి. చేరుకునేదిలా: దిల్లీ నుంచి పంత్‌నగర్‌కు నాన్‌స్టాప్ విమాన సర్వీసులు ఉన్నాయి. అక్కడి నుంచి నైనిటాల్ మీదుగా అల్మోరా (116 కి.మీ.) రోడ్డు మార్గంలో చేరుకోవచ్చు.

లిదిల్లీ నుంచి ఉత్తరాఖండ్‌లోని రామ్‌నగర్‌కు రైళు న్నాయి. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో నైనిటాల్ మీదుగా అల్మోరా (105 కి.మీ.) కు వెళ్లొచ్చు. శివయ్య శీతకాల విడిది: కిన్నౌర్, హిమాచల్‌ప్రదేశ్ హిమాచల్‌ప్రదేశ్‌లోని కిన్నౌర్.. హిమాలయాల మధ్యలో ఉంటుంది. సముద్ర మట్టానికి 18వేల అడుగుల ఎత్తులో, టిబెట్ సరిహద్దులో ఉంటుంది. శీతకాలంలో దట్టమైన మంచుతో నిండుగా ఉండే ఈ ప్రాంతం మే చివరి నాటికి అద్భుతంగా దర్శనమిస్తుంది. హిమసీమ సొగసులకు పచ్చదనం తోడవ్వడంతో కిన్నౌర్ భూలోక స్వర్గాన్ని తలపిస్తుంది. అందుకే కాబోలు.. ఆదిదేవుడు కూడా కిన్నౌర్‌కు తరలి వచ్చాడు. శీతకాలం విడిదిగా దీనిని ఎంచుకున్నాడు. కిన్నౌర్‌లోనూ ఓ కైలాసగిరి ఉంది. ఇది పరమేశ్వరుడి రెండో కైలాస సదనం. ఇక్కడి పర్వతంపై ఉండే శిలను శివలింగంగా భావిస్తారు. కిన్నెర కైలాస్‌గా పిలిచే పర్వతం టిబెట్‌లోని కైలాసగిరిని పోలి ఉండటం విశేషం. గిరిపైనున్న శిల ఉదయం తెలుపు, మధ్యాహ్నం పసిడి వన్నె, సాయంత్రం నీలిరంగులీనుతుంది. ఈ అద్భుతాన్ని చూసేందుకు పర్యాటకులు క్యూ కడుతుంటారు. కిన్నౌర్ పరిసరాల్లో



బౌద్ధ ఆరామాలు కోకొల్లలు. కల్ప, నాకో గ్రామాల్లో వీటిని చూడొచ్చు. సాంగ్లా, చాంగో లోయల్లోనూ ఆరామాలు ఉన్నాయి. సట్లెజ్, బాస్పా, స్పిటి నదులు లోయల్లో వేగంగా పరుగులు తీస్తుంటాయి

. వీటిలో రాఫ్టింగ్ చేయొచ్చు. కల్ప, కిన్నౌర్, సాంగ్లా ప్రాంతాల్లో అడ్వెంచర్ క్లబ్‌లు ఉన్నాయి. చేరుకునేదిలా: దిల్లీ నుంచి సిమ్లాకు విమాన సర్వీసులు అందుబాటులో ఉన్నాయి. ట్యాక్సీలు, బస్సుల్లో కూడా సిమ్లాకు చేరుకోవచ్చు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో కిన్నౌర్ (235 కి.మీ.) వెళ్లొచ్చు. ఈ మార్గంలో కొండల అంచున ప్రయాణం ఉద్వేగభరితంగా సాగుతుంది.రంగుహంగులు: శ్రీనగర్, జమ్మూ కశ్మీర్ మంచు కరిగే వేసవిలో కశ్మీర సౌందర్యం కొత్తగా కనువిందు చేస్తుంది. పూల పల్లకీలు..

పూల అల్లికలు.. శ్రీనగర్ విచ్చేసే అతిథులను విశేషంగా ఆకర్షిస్తాయి. తులిప్ తోటలో ప్రకృతి ప్రసాదించిన విరులు.. అక్కడ లభించే కార్పెట్లపై కశ్మీరీలు తీర్చిదిద్దిన పుష్పాకృతులు ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి. శీతవేళలో ధవళకాంతులీనే ఈ హిమనగరి.. వేసవిలో సప్తవర్ణాలతో శోభిల్లుతుంటుంది. నీలాల నింగిని ప్రతిబింబించే దాల్ సరస్సు, అందులో పిల్లగాలి కన్నా నెమ్మదిగా సాగే రంగురంగుల గూటిపడవలు, అలలపై అలా ముందుకు వెళ్లాక నీటిపై తేలియాడే కూరగాయల అంగళ్లు.. ఇలా ఈ సరోవరం.. మరోలోకాన్ని మరిపిస్తుంది. శ్రీనగర్ వీధుల్లోనూ చీరలమ్మే చిన్నకొట్లు.. దాని పక్కనే పింగాణీ కళాకృతుల దుకాణాలు.. ఆ చెంతనే శాలు'వాలా' షాపులు..

అన్నీ రంగులే! ఇన్ని తిరిగాక లోయల్లో విహారం మరవొద్దు. అక్కడి జనావాసాలు వివిధ వర్ణాల్లో అలరిస్తాయి. రోజంతా సాహసయాత్రికులకు ట్రెక్కింగ్, పారాగ్లైడింగ్ ఈవెంట్లు ఉండనే ఉంటాయి. ఇలా చెప్పుకొంటూ పోతే.. శ్రీనగర్ విశేషాలకు ముగింపు ఉండదు. అక్కడి దాకా వెళ్తే గానీ, ఇవన్నీ ఆస్వాదించలేం.

లి శ్రీనగర్ నుంచి పహల్గాం 85 కి.మీ దూరంలో ఉంటుంది.

మంచు తొలిగిపోవడంతో ఇటీవలే ఈ దారి కూడా తెరుచుకుంది.

జూన్ 20వ తేదీ నుంచి పహల్గాం సమ్మర్ ఫెస్టివల్ జరగనుంది. మూడు రోజులు జరిగే ఈ వేడుక సాహసవంతులకు సరైన వేదికగా నిలుస్తుంది. లిద్దార్ నదిలో రాఫ్టింగ్ చేయొచ్చు. జలక్రీడల్లో తడిసి ముద్దయిపోవచ్చు. మంచు బైక్‌లపై దూసుకుపోవచ్చు. ఇక్కడి బేతాబ్ లోయ, అరూవ్యాలీ, మామలేశ్వర్ ఆలయం తదితర పర్యాటక కేంద్రాలు చూడొచ్చు. అందాల లోయల్లో గుర్రాలపై స్వారీ చేయొచ్చు.

లి పూలదారిగా పేరున్న గుల్మార్గ్... శ్రీనగర్ నుంచి 51 కి.మీ. దూరంలో ఉంటుంది.

ఆపిల్ తోటలు, ఓక్ చెట్ల బారులతో అద్భుతంగా ఉంటుందీ ప్రాంతం. శీతకాలంలో స్కేటింగ్ విన్యాసాలకు వేదికగా నిలిచే గుల్మార్గ్‌లో ఇప్పుడు రాఫ్టింగ్ జోరుగా సాగుతుంది. కేబుల్ కారులో గుల్మార్గ్ అందాలను వీక్షించవచ్చు.చేరుకునేదిలా: లి దిల్లీ నుంచి శ్రీనగర్‌కు విమానంలో వెళ్లొచ్చు. లి సికింద్రాబాద్, విజయవాడ, వరంగల్, నెల్లూరు, ఒంగోలు నుంచి జమ్మూ వెళ్లే రైళ్లు (వీక్లీ) అందుబాటులో ఉన్నాయి. జమ్మూ నుంచి శ్రీనగర్‌కు సుమారు 266 కిలోమీటర్లు. బస్సులు, ట్యాక్సీల్లో వెళ్లొచ్చు. ఈ ప్రయాణం భలే పసందుగా ఉంటుంది.

# మానవత్వమే మనిషికి మార్గం



అన్నింటికీ మించినది మానవత్వం. ఎందుకంటే దీనికి కులమతాలు, వర్గవైరుధ్యాలు, జాతి వివక్షలు ఏమీ తెలియవు. మానవత్వం మనుషులందరిలో ఉండే నిగూఢ సత్యం. అది అణగారిపోవడానికి కారణాలు ఏవైనా.. చివరికి మానవత్వమే మిగులుతుంది. ఇదే సామాజిక ఔన్నత్యాన్ని చాటిచెబుతుంది. దీన్ని నిరూపించడానికి ఎన్నో ఉదాహరణలు చెప్పుకోవచ్చు. కానీ, ఇటీవల భారతదేశంలో జరిగిన ఓ సంఘటన అన్నింటిలోకి ప్రత్యేకంగా కనిపిస్తుంది. భారతదేశంలో హిందూ ముస్లిముల సఖ్యతను మళ్లీ మళ్లీ చెప్పుకోవడం సంతోషంతో పాటు సామరస్యాన్ని పెంచుతుంది. ఏదో లేనిదాన్ని కాదు ఉన్నదాన్నే మరీ మరీ నెమరేసుకోవడం అన్ని సందర్భాల్లోనూ అవసరమే! అదే మానవత్వాన్ని మరింత ఉన్నతంగా నిలబెడుతుంది. కశ్మీర్‌కు చెందిన ముస్లిం కుటుంబం, బీహార్‌కు చెందిన హిందూ కుటుంబం ఇప్పుడు ఎందరికో ఆదర్శంగా నిలిచిపోయారు. బీహార్‌లోని మంజులాదేవి, కశ్మీర్‌కు చెందిన అబ్దుల్ అజీజ్‌లు కిడ్నీ వ్యాధితో తీవ్రంగా బాధపడుతున్నారు. వారికి కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు చేయడం తప్పనిసరైంది. అయితే వారివారి జీవిత భాగస్వాముల కిడ్నీలు వారికి సరిపడవని డాక్టర్లు చెప్పేశారు. కిడ్నీలు దానం చేసే వ్యక్తుల కోసం ఎదురుచూడటం తప్ప, వారికి వేరే దారి లేకపోయింది. కానీ మానవత్వమనే వారధిపైనే వారు కలవాల్సి వస్తుందని అనుకోలేదు. దీనికి సహకరించింది డాక్టర్ ప్రియదర్శిని రంజన్. 'ఐకిడ్నీ' అనే మొబైల్ యాప్‌ను అభివృద్ధి చేసిన వ్యక్తి. ఇందులోనే ఈ వ్యాధిగ్రస్తులిద్దరూ తమ పేర్లను నమోదు చేసుకున్నారు.

అయితే దానం కావాలని మాత్రమే కాకుండా, దానం ఇస్తామనీ నమోదు చేశారు. ప్రాణాపాయం నుంచి బయటపడటానికి కిడ్నీ దాతల కోసం ఎదురుచూస్తున్నారు.యాభై మూడేళ్ల అబ్దుల్ అజీజ్ బారాముల్లా జిల్లాలోని కరేరి గ్రామ నివాసి. వడ్రంగి పనిచేస్తుంటాడు. పేద కుటుంబానికి చెందిన ఈయనకు కిడ్నీల్లో రాళ్లు ఏర్పడటంతో రెండు కిడ్నీలు పాడైపోయాయి. అలాగే 42 ఏళ్ల మంజుల కూడా తీవ్రమైన కిడ్నీ వాధ్యితో రెండు కిడ్నీలు పాడైపోయి కిడ్నీ దాత కోసం ఎదురుచూస్తూ ఉంది. అందుకే 46 ఏళ్ల మంజుల భర్త సుజిత్ కుమార్‌సింగ్ యాప్‌లో తన భార్య పేరు నమోదు చేశాడు. భారత వైమానికి దళంలో టెక్నీషియన్‌గా పనిచేసి పదవీ విరమణ పొంది, ప్రస్తుతం పాట్నాలోని బ్యాంక్ ఉద్యోగిగా ఉన్న సుజిత్‌కుమార్ కిడ్నీ కాశ్మీర్‌కు చెందిన అబ్దుల్ అజీజ్‌కు దానం చేయడానికి సరిగ్గా సరిపోయింది. దీనికంటే ముందు అబ్దుల్ అజీజ్ భార్య 50 ఏళ్ల షాజియా బ్లడ్ గ్రూప్ మంజులకుమారి బ్లడ్ గ్రూప్‌కు సరిపోలింది. ఇప్పుడు అందరిలోనూ ఆనందం వెల్లివిరిసింది. డాక్టర్లు ఆనందంతో పాటు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. ఒక హిందూ జంట, ఒక ముస్లీమ్ జంట తమ తమ ప్రాణాలు నిలబెట్టుకోవడానికి బంధువులు, స్నేహితుల పైన కాకుండా మానవత్వం పైన ఆధారపడాల్సి వచ్చింది. అదే వారి ప్రాణాన్ని నిలిపింది. రెండు వేరే రాష్ట్రాలకు, మతాలకు చెందిన వ్యక్తుల మధ్య జరుగుతున్న ఈ కిడ్నీ మార్పిడిని రెండు కుటుంబాలకు చెందని మరో రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని డాక్టర్లు నిర్ణయించుకున్నారు. ఈ కిడ్నీ మార్పిడికి రెండు రాష్ట్రాలు అనుమతిని ఇచ్చాయి. పంజాబ్ రాష్ట్రంలోని ఒక ప్రయివేటు ఆసుపత్రిలో అబ్దుల్ అజీజ్, సుజిత్‌కుమార్ సింగ్, షాజియా, మంజుల కుమారీలకు ఒకేరోజు శస్త్రచికిత్స నిర్వహించాలని నిర్ణయించుకున్నారు. డాక్టర్ ప్రియదర్శిని రంజన్ ఈ శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తిచేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ 'కిడ్నీ వ్యాధితో బాధ పడుతూ ఏడు లక్షలు ఖర్చు చేశాను. రాష్ట్ర ప్రభుత్వంగానీ, కేంద్ర ప్రభుత్వం గానీ ఎలాంటి ఆర్థిక సహాయమూ చేయలేదు' అన్నారు. సుజిత్‌కుమార్ మాట్లాడుతూ 'నా భార్య ప్రాణాలు ఒక ముస్లిం మహిళ బతికించడం ఎంతో ఆనందంగా ఉంది!' అని చెప్పారు. కోలుకుంటున్న నలుగురు వ్యక్తుల్నీ చూసి, మానవత్వమే అసలైన మనిషి మతమని ఇందులో పాల్గొన్న ప్రతి ఒక్కరూ సంబరపడ్డారు. మానవులంతా ఒక్కటే కదా! ఇదే మనమందరం అందిపుచ్చుకోవాల్సింది!!

# చక్కని ఆరోగ్యం

## మెగ్నీషియంతో నిద్రలేమి సమస్య దూరం..!



మన శరీరానికి కావల్సిన అనేక పోషకాల్లో మెగ్నిషియం కూడా ఒకటి. మన శరీరంలో మెగ్నిషియం లోపిస్తే వచ్చే సమస్యల్లో నిద్రలేమి కూడా ఒకటి. మెగ్నిషియం మన శరీరంలో కండరాలు, నాడుల పనితీరుకు ఉపయోగపడుతుంది. మెగ్నిషియం లోపిస్తే రాత్రిపూట నిద్రలో కాలి పిక్కలు పట్టేస్తాయి. దాంతోపాటు నిద్రలేమి సమస్య కూడా వస్తుంది. కనుక ప్రతి ఒక్కరు నిత్యం మెగ్నిషియం ఉన్న ఆహారాలను తప్పనిసరిగా తీసుకోవాలి. నిత్యం మగవారికైతే 400 నుంచి 420 మిల్లీగ్రాముల మెగ్నిషియం అవసరం అవుతుంది. అదే స్త్రీలకు నిత్యం 310 నుంచి 320 మిల్లీగ్రాముల మెగ్నిషియం చాలు. ఈ క్రమంలో మనం తృణ ధాన్యాలు, పాలు, పెరుగు, ఆకుపచ్చని కూరగాయలు, పప్పు దినుసులు, నట్స్ నిత్యం తినడం వల్ల మెగ్నిషియం లభిస్తుంది. దాంతో నిద్రలేమితోపాటు పలు ఇతర సమస్యలు కూడా దూరమవుతాయి. కనుక నిద్రలేమి ఉన్నవారు మెగ్నిషియం ఉన్న ఆహారాలను రోజూ తినాల్సిందే..!

## బాగా చెమట పడుతుందా..?

### -ఈ చిట్కాలను ట్రై చేయండి..!



దేశంలో రోజు రోజుకీ ఎండల తీవ్రత ఎక్కువవుతున్నది. గత కొద్ది రోజుల నుంచీ ఎండలు మరింత పెరిగాయి. దీంతో జనం పిట్టల్లా రాలుతున్నారు. మరో వైపు ఎండలో తిరుగుతున్న చాలా మంది చల్లగా ఉండడం కోసం శీతల పానీయాలు, ఇతర మార్గాలను అనురిస్తున్నారు. అయితే ఈ ఎండల్లో చాలా మందిని చెమట సమస్య కూడా ఇబ్బంది పెడుతున్నది.

ఓ వైపు ఫ్యాన్ లేదా కూలర్ తిరుగుతూ ఉన్నప్పటికీ చెమట బాగా పడుతున్నది. దీంతో ఏం చేయాలో తెలియక చాలా మంది సతమతమవుతున్నారు. అయితే కింద సూచించిన చిట్కాలు పాటిస్తే.. ఎక్కువగా విడుదలయ్యే చెమట నుంచి ఉపశమనం పొందవచ్చు. మరి ఆ చిట్కాలు ఏమిటంటే... ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం భోజనానికి ముందు 2 టీస్పూన్ల వెనిగర్, 1 టీస్పూన్ యాపిల్ సైడర్ వెనిగర్‌లను కలిపి తాగితే చెమట ఎక్కువగా రాకుండా ఉంటుంది. నిత్యం ఏదైనా ఒక సమయంలో 1 గ్లాస్ టమాటా జ్యూస్‌ను తాగినా అధికంగా చెమట పట్టకుండా చూసుకోవచ్చు. గ్రీన్ టీ లేదా బ్లాక్ టీ తాగితే చెమట ఎక్కువగా రాకుండా ఉంటుంది. కార్న్ స్టార్చ్, బేకింగ్ సోడాలను కొద్ది కొద్దిగా తీసుకుని బాగా కలిపి మిశ్రమంగా చేసుకోవాలి. దాన్ని చంకల్లో రాయాలి. చంకల్లో ఎలాంటి తడి లేకుండా చూసుకుని ఆ మిశ్రమాన్ని రాయాలి 30 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. అనంతరం నీటితో కడిగేయాలి. ఇలా చేయడం వల్ల చెమట ఎక్కువగా రాకుండా ఉంటుంది. గోధుమ గడ్డి జ్యూస్ తాగడం లేదా పొటాషియం ఎక్కువగా ఉండే అరటి పండ్లు తదితర ఆహారాలను తినడం వల్ల కూడా చెమట ఎక్కువగా పట్టకుండా చూసుకోవచ్చు.


## వేసవి తాపానికి చెక్ పెట్టే బార్లీ నీళ్లు..!



ఎండ వేడి నుంచి తప్పించుకునేందుకు ప్రస్తుతం అనేక మంది పలు రకాల పద్ధతులను పాటిస్తున్నారు. శీతల పానీయాలను తాగడం వాటిల్లో చాలా ముఖ్యమైంది. ఈ క్రమంలోనే చాలా మంది వేసవి తాపం నుంచి సేదదీరి శరీరాన్ని చల్లబరుచుకునేందుకు రక రకాల శీతల పానీయాలను తాగుతున్నారు. అయితే సహజసిద్ధంగా తయారు చేసుకునే బార్లీ నీటి పానీయం కూడా మనకు వేసవి తాపం నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. మరి బార్లీ నీళ్లను ఎలా తయారు చేసుకోవాలో, వాటితో మనకు ఎలాంటి లాభాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందామా..! ఒక పాత్రలో 1 లీటర్ మంచినీటిని తీసుకుని ఆ నీటిలో గుప్పెడు బార్లీ గింజలను వేయాలి. 20 నిమిషాలపాటు ఈ నీటిని బాగా మరిగించాలి.

దీంతో బార్లీ గింజలు మెత్తగా మారి, వాటిలోని పోషకాలన్నీ నీటిలోకి చేరతాయి. తర్వాత ఆ నీటిని చల్లార్చి వడపోసి అందులో కొద్దిగా నిమ్మరసం లేదా తేనె కలుపుకోవాలి. ఈ నీటిని నిత్యం ఉదయాన్నే పరగడుపున తాగాలి. లేదా మధ్యాహ్నం ఎండకు బయటకు వెళ్లివచ్చిన వారు కూడా తాగవచ్చు. ఫ్రిజ్‌లో ఉంచి తాగితే శరీరానికి చల్లదనం కలుగుతుంది. అలాగే ఈ బార్లీ నీటిని తాగడం వల్ల మనకు ఇంకా అనేక లాభాలు కలుగుతాయి. బార్లీ నీటిని తాగితే శరీరంలోని వ్యర్థ, విష పదార్థాలన్నీ మూత్రం ద్వారా బయటకు వెళ్లిపోతాయి. మూత్రాశయం శుభ్రంగా మారుతుంది. కిడ్నీ స్టోన్లు కరుగుతాయి. ముఖ్యంగా వేసవిలో మూత్ర సమస్యలతో బాధపడే వారికి బార్లీ నీళ్లు చక్కని ఔషధం అని చెప్పవచ్చు. బార్లీ నీటిని తాగడం వల్ల శరీరంలో ఉన్న వేడి బయటకు పోయి శరీరం చల్లగా మారుతుంది. అలాగే జీర్ణ సమస్యలైన గ్యాస్, అసిడిటీ, మలబద్దకం ఉండవు. కీళ్లు, మోకాళ్ల నొప్పులు తగ్గుతాయి. విరేచనాలు అయిన వారు బార్లీ నీటిని తాగితే మంచిది. బరువు తగ్గాలనుకునే వారు బార్లీ నీటిని తాగాలి. బార్లీ నీటిని తాగడం వల్ల శరీరంలో ఉన్న చెడు కొలెస్ట్రాల్ కరుగుతుంది. రక్త సరఫరా మెరుగు పడుతుంది. వడదెబ్బ తాకకుండా ఉండాలన్నా, ఎండలో తిరిగి వచ్చిన వారు అనారోగ్యం బారిన పడకుండా ఉండాలన్నా.. బార్లీ నీటిని తాగాలి.

## బరువు పెరగాలంటే



కొంతమంది పిల్లలు ఎంతకీ తినరు. మరి కొంద రేమో ఎంత తిన్నా సన్నగానే ఉంటారు. దీంతో తల్లి దండ్రులు హైరానా పడుతుం టారు. పోషకాహారం అందకపోవడం వల్ల ఎదుగుదల లోపిస్తుంది. వయసుకు తగ్గ బరువూ పెరగరూ. పిల్లలు బక్కపల్చగా ఉన్నారని.. అదే పనిగా తినిపిం చడం సరికాదు. దీనివల్ల క్రమం గా వారిలో ఆకలి తగ్గుతుంది. చాక్లెట్లు, ప్రొటీన్ షేక్స్, బిస్కెట్లు ఎక్కువగా ఇవ్వడం వల్ల ప్రయోజనం ఉండదు. ప్రతిరోజూ తీసుకునే ఆహారంలో పోషకాలు ఉండేలా చూడండి.కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు, పప్పుధాన్యాలు పిల్లల డైట్‌లో ఉండేలా చూసు కోవాలి. ఆహారం విషయంలో సమయపాలన తప్పనిసరిగా పాటించాలి. మూడుపూటలు కాకుండా కొంచెం కొంచెంగా అయినా ఐదుపూటలు తినేలా చూడాలి. పిల్లలు తీసుకునే ఆహారంలో షుగర్‌ను ఎక్కువగా వాడకూడదు. హెల్త్‌డ్రింక్స్‌లో అదనంగా పంచదార కల పాల్సిన అవసరం లేదు. అన్నంతో పాటు గోధుమలతో చేసే పదార్థాలు బలాన్ని, ఆరోగ్యాన్ని అందిస్తాయి.రాగులు, తైదలు వంటి తృణ ధాన్యాలను డైట్‌లో భాగంగా చేయండి. కాజు, బాదాం, ఎండుద్రాక్ష తినడం వల్ల పిల్లలు బరువు పెరుగుతారు. నూడుల్స్, పిజ్జా, బర్గర్ల వంటి జంక్‌ఫుడ్‌ను అతిగా తినిపించొద్దు. పిల్లల సంతోషం కొద్ది నెలకు ఒకట్రెండుసార్లు తినిపిస్తే సరి పోతుంది. అంతే కానీ, వారానికి రెండుసార్లు జంక్‌ఫుడ్స్‌తో వారిని ఎంగేజ్ చేస్తే ఇబ్బందే. ఆటలు బాగా ఆడినపుడే పిల్లల్లో జీర్ణశక్తి పెరుగుతుంది. ఉదయం, సాయంత్రం ఓ గంటపాటు ఆటలకు సమయం కేటాయించండి. ఆకలి బాగా ఉన్నప్పుడు వాళ్లు తినడానికి ఇష్టపడతారు. ఓ ముద్ద ఎక్కువగా తింటారు.

## రోజూ వెల్లుల్లి తింటే...



వెల్లుల్లి అనగానే ఇష్టపడేవాళ్లు కొందరుంటే, దాని వాసన కూడా నచ్చని వాళ్లు మరికొందరుంటారు. కానీ మనిషి ఆరోగ్యానికి వెల్లుల్లి సంజీవని లాంటిది. వెల్లుల్లి తినడం వల్ల పొందే లాభాలు ఎలాంటివో తెలుసుకుందాం...వెల్లుల్లి గ్లూకోజ్ టాలరెన్స్‌ను మెరుగుపరుస్తుంది. కొన్ని వెల్లుల్లి రెబ్బలను తీసుకుని వాటిని గుజ్జులా చేసి గ్లాసుడు గోరువెచ్చటి నీళ్లతో నోట్లో వేసుకుని మింగేయాలి. ఇలా చేయడం వల్ల బ్లడ్ షుగర్ తగ్గుతుంది. వెల్లుల్లి తినడం వల్ల శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ పది నుంచి ఆరు శాతం వరకూ తగ్గుతుంది. వెల్లుల్లిలో ఉన్న రసాయనాలకు ఆర్టీరియల్ ప్లేక్ ఫార్మేషన్ కాకుండా ఆపగల సామర్థ్యం కూడా ఉంది. వెలుల్లి కాలేయంకు మంచిది. ఇందులోఉండే ఎలిసిన్, సెలినియం రసాయనాలు ఫ్యాటీ లివర్ జబ్బును ట్రీట్‌చేసే బైల్ అనే ఫ్లూయిడ్(కాలేయం ఈ ఫ్లూయిడ్‌ను ఉత్పత్తిచేస్తుంది. ఇది జీర్ణక్రియ సరిగా జరిగేట్టు సహాయపడుతుంది)ను ఎక్కువగా ఉత్పత్తి చేస్తాయి. వెల్లుల్లిలో యాంటాక్సిడెంట్లు కూడా బాగా ఉన్నాయి. వీటిల్లో అమినోయాసిడ్స్, ప్రొటీన్లు కూడా ఉన్నాయని అధ్యయనాల్లో వెల్లడయింది. ఇవి కాలేయాన్ని ప్రకృతిసిద్ధమైన విష పదార్థాల నుంచి రక్షిస్తాయి. వెల్లుల్లి బరువు తగ్గిస్తుంది. రోజుకు కొన్ని వెల్లుల్లి రెబ్బలు తింటే జిమ్‌కెళ్లినంత లాభం. వెల్లుల్లి జీర్ణాశయంలోని ఎంజైములను ఉత్తేజపరచడం వల్ల బరువు తగ్గుతారు. అంతేకాదు జీర్ణమైన ఆహారంలోని కొవ్వును వెల్లుల్లి తొలగించడమే కాకుండా.. అనవసరమైన ఫ్యాట్‌ను శరీరం నుంచి బయటకు పంపించేస్తుంది. వెల్లుల్లిని తినడం వల్ల ఆకలి వేయదు. జిహ్వాచాపల్యం బాగా తగ్గుతుంది. అంతేకాదు వెల్లుల్లి అడ్రినలైన్‌ని అధిక ప్రమాణంలో విడుదల చేయడం ద్వారా నాడీ వ్యవస్థను ఉత్తేజితం చేసి శరీర జీవక్రియ బాగా జరిగేట్టు చేస్తుంది. క్యాలరీలను కరిగిస్తుంది. ఇది రక్తానికి ఎంతో మంచిది. శరీరంలోని ఎర్రరక్తకణాలు వెల్లుల్లిలో ఉండే సల్ఫైడ్స్‌ను హైడ్రోజన్ సల్ఫైడ్ గ్యాస్‌గా మారుస్తుంది. ఈ గ్యాసు రక్తపోటును నియంత్రిస్తుంది. మొటిమలు, యాక్నె, నల్లమచ్చలు వంటివి బాధిస్తున్నా, చర్మం మెరవాలన్నా పచ్చి వెల్లుల్లి రెబ్బలు రెండింటిని తీసుకుని వాటిని బాగా నూరి గోరువెచ్చటి నీళ్లల్లో ఆ గుజ్జును కలుపుకుని పొద్దున్నే తాగితే మంచిది. వెల్లుల్లికి రక్తాన్ని శుద్ధిచేసే గుణం ఉంది. అంతేకాదు శరీరం లోపలి భాగాల్ని కూడా శుద్ధిచేస్తుంది. వెల్లుల్లి తినడం వల్ల చర్మంపై ముడతలు పడవు. ప్రమాదకరమైన విషపదార్థాల నుంచి కూడా చర్మాన్ని రక్షిస్తుంది. వెల్లుల్లి రసం బాక్టీరియల్ ఇన్ఫెక్షన్లను బాగా తగ్గిస్తుంది. అంతేకాదు వైరల్, ఫంగల్ ఇన్ఫెక్షన్లను అరికడుతుంది. రోజూ వెల్లుల్లి తినడం వల్ల జలుబు,దగ్గు వంటి అనారోగ్యాలు దరిచేరవు. వెల్లుల్లిలోని యాంటిబాక్టీరియల్ పదార్థాలు గొంతు ఇన్ఫెక్షన్లను, శ్వాససంబంధమైన ఇన్ఫెక్షన్లను పోగొడతాయి. ముఖ్యంగా బ్రాంకైటిస్ నివారణకు వెల్లుల్లి మందులా పనిచేస్తుంది.వెల్లుల్లిలో యాంటి ఆర్థ్రెటిక్ ప్రొపర్టీస్ బాగా ఉన్నాయి. ఇవి శరీరంలోని నొప్పిని తగ్గిస్తాయి. వీటిల్లోని యాంటీ–బాక్టీరియల్, ఎనాలజిస్టిక్ గుణాల వల్ల పంటి నొప్పి లాంటివి తగ్గుతాయి. రోజూ పచ్చి వెల్లుల్లి తినడం వల్ల గుండె సంబంధిత జబ్బులు రావు. వెల్లుల్లిలో ఉన్న యాంటి క్లాటింగ్ ప్రాపర్టీన్ వల్ల శరీరంలో రక్తం గడ్డకట్టుకోవడంలాంటివి (బ్లడ్ క్లాట్స్) సంభవించవు. పచ్చి వెల్లుల్లిని తినలేకపోతే ఆహారపదార్థాలలోనైనా వేసుకొని తప్పనిసరిగా వెల్లుల్లి తినడం మంచిది.


## పెసలు తింటే బరువుతగ్గడమే




పెరుగుతున్న వయస్సుని దాచాలని చాలామంది ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటారు. ఇందుకు ఆహారంలో మార్పుల దగ్గర్నుంచీ జిమ్‌లో కసరత్తుల వరకు ప్రతిఒక్కటి క్రమం తప్పకుండా చేస్తుంటారు. అయితే.. వయసు దాచాలని కోరుకునేవారు పెసలు తినండని చెబుతున్నారు. పోషకాహార నిపుణులు. పోషకాలు ఎక్కువగా ఉన్న పెసర్లు తినడం వల్ల ఆరోగ్యానికి చాలా మంచిది. వీటిని రెగ్యులర్‌గా తీసుకుంటుంటే జీర్ణశక్తి మెరుగవుతుంది. ఒంటికి బలం చేకూరుతుంది. పెసర్లని మామూలుగా కంటే మొలకల్లా చేసి తినడం వల్ల అదనపు ఆరోగ్య ప్రయోజనాలు ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉన్న పెసలని తినడం వల్ల ఒంట్లోని కొవ్వు శాతం తగ్గుతంది. ఈకారణంగా గుండె సమస్యలు దరిచేరవు కాపర్ కూడా అధికంగా ఉండే పెసలను తినడం ద్వారా చర్మం ముడతలు పడకుండా ఉంటుంది. పెసలు తినడం వల్ల డయాబెటిస్ కంట్రోల్‌లో ఉంటుంది పెసలకి కెమికల్స్‌ని నాశనం చేసే గుణం ఉంటుంది. ఈ కారణంగా వీటిని మెనూలో భాగం చేసుకోవడం వల్ల కంటిచూపు మెరుగవుతుంది. లివర్, వెంట్రుకలు, గోళ్లు, కళ్లు, గుండె ఇలా శరీరభాగాలను సంరక్షించడంలో పెసలు అద్భుతంగా పనిచేస్తాయి.

## ఈ సమస్యలతో ఉన్నవారు

### -బొప్పాయి తినకూడదు .. ప్రమాదం



పల్లెటూరిలో ఉండాలే కాని, బొప్పాయి మార్కెట్ లో కన్నా మన పెరట్లోనే ఎక్కువ దర్శనం ఇస్తుంది. ఇది చాలా లాభదాయకమైన ఫలం. విటమిన్ సి గుణాలు బాగా కలిగిన బొప్పాయి మంచి మోతాదులో యాంటి ఆక్సిడెంట్స్, న్యూట్రింట్స్, విటమిన్స్ కలిగి ఉంటుంది... ఈ సమస్యలతో ఉన్నవారు బొప్పాయి తినకూడదు .. ప్రమాదం ఇది చర్మ ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. దీని ఆకులు జ్వరాల్ని నయం చేయడానికి వాడతారు. కాని ఇంత మంచి ఫలాన్ని కొందరు తినకూడదు తెలుసా ? ఆ కొందరు ఎవరు ? ఎలాంటి కండీషన్స్ లో బొప్పాయి తినకూడదో చూడండి. ఆస్తమ, హే ఫీవర్, ఇతర శ్వాస సంబంధిత సమస్యలు ఉన్నవారు ఈ ఫలానికి దూరంగా ఉండాల్సిందే. ఎందుకంటే బొప్పాయిలో పపైన్ అనే ఎంజీం ఉంటుంది. ఇది శ్వాస సంబంధిత సమస్యలు ఉన్నవారికి ఎలర్జీ లాంటిది. బొప్పాయి అధికంగా తింటే అది వీర్యకణాలపై చెడు ప్రభావం చూపవచ్చు అని కొన్ని పరిశోధనలు చెబుతున్నాయి. ఇప్పటికే వీర్య సంబంధిత సమస్యలు ఉన్నాయనుకొండి ? బొప్పాయి తగ్గించడం పక్కన పెడితే, మీరు నయం అయ్యేదాకా దీన్ని ముట్టకపోవడం మంచిది. బ్లడ్ షుగర్ లెవెల్స్ తక్కువగా ఉండటం మంచిదే. కాని మరీ తక్కువగా ఉండటం మంచిది కాదు... బొప్పాయి షుగర్ లెవల్స్ పడిపోయేలా చేస్తుంది నిజమే కాని ఎక్కువగా తింటే షుగర్ లెవల్స్ మరీ టూ మచ్ గా పడిపోవచ్చు. కొందరు తక్కువ షుగర్ లెవల్స్ తో ఇబ్బంది పడుతుంటారు. అలాంటివారు బొప్పాయితో జాగ్రత్తగా ఉండాలి. చర్మ సంబంధిత సమస్యలకి బొప్పాయి మంచిదే. బీటా కెరోటిన్ ఉండటం వలన ఇది చర్మం రంగు తేలేలా చేస్తుంది కూడా. కాని అతిగా తింటేనే ప్రమాదం. ఇది తెల్ల, పసుపు మచ్చాలకి కారణం అవుతుంది. ఇప్పటికే ఈ సమస్య ఉంటే అస్సలు బొప్పాయిని ముట్టుకోవద్దు... బొప్పాయి లిమిట్ లో తీసుకుంటేనే మంచిది. గర్భిని స్త్రీలు బొప్పాయిని అతిగా ఇష్టపడకూడదు. ఎందుకంటే దీంట్లో లటేక్స్ ఉంటుంది. ఈ ఎలిమెంట్ యుతెరైన్ కాంట్రాక్షన్ కి కారణం అవుతుంది. దీనివలన కడుపులో బిడ్డకి ప్రమాదం. ఒక్కోసారి అబార్షన్ చేయాల్సి రావొచ్చు. కాబట్టి అతిగా తినవద్దు. ఎక్కువగా విటమిన్ సి ఉండటం వలన బొప్పాయి మంచిది. కాని ఎక్కువ విటమిన్ సి తీసుకుంటే రెనాల్ స్టోన్స్ సమస్య వస్తుంది. అలాగే బొప్పాయికి అతిగా అలవాటు పడితే గ్యాస్ ప్రాబ్లెమ్స్ వస్తాయి. ఈ రిస్క్ ఉన్నవారు బొప్పాయిని లిమిట్ గా తినాలి.

# సినిమా



## బడ్జెట్ చెప్తే ఐటీ వాళ్లు మా ఆఫీస్‌కి వస్తారు

మంచు విష్ణు హీరోగా నటించి, భారీ బడ్జెట్‌తో నిర్మించిన సినిమా 'కన్నప్ప'. ఈనెల 27న థియేటర్లలోకి రానుంది. కొన్నిరోజుల క్రితం ఈ మూవీకి సంబంధించిన హార్డ్ డిస్క్ దొంగతనానికి గురవడం ఇండస్ట్రీలో హాట్ టాపిక్ అయింది. అది దొరికిందా లేదా అనేది పక్కనబెడితే విష్ణు ఇప్పటికే ప్రమోషన్స్ మొదలుపెట్టేశాడు. ఈ క్రమంలోనే తెలుగులో రౌండ్ టేబుల్ పేరుతో ఓ ఇంటర్వ్యూ ఇచ్చాడు. ఇందులో కన్నప్ప బడ్జెట్ గురించి ఆసక్తికర విషయాల్ని వెల్లడించాడు. కన్నప్ప సినిమాకు బడ్జెట్ ఎంతయిందని ఇంటర్వ్యూయర్ అడగ్గా.. కచ్చితంగా మూడంకెల ఖర్చు అయిందని విష్ణు చెప్పుకొచ్చాడు. అయితే రూ.100 కోట్లు అయిందా? రూ.200 కోట్లు అయిందా? అని మరోసారి అడగ్గా.. ఈ ఏడాది ఇప్పటికే రిలీజైన చిత్రాల కంటే తమ 'కన్నప్ప' ఎక్కువని పేర్కొన్నడు. అలానే ఈ ఏడాదిలోనే విడుదలయ్యే పవన్ కల్యాణ్ 'ఓజీ' కంటే తమ మూవీ బడ్జెట్ ఎక్కువని క్లారిటీ ఇచ్చాడు. ఎంతో చెబితే ఐటీ వాళ్లు.. తన ఆఫీస్‌కి వస్తారు? ఎందుకు ఈ గొడవ? అని విష్ణు చెప్పుకొచ్చాడు. ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కన్నప్ప సినిమా తన డ్రీమ్ ప్రాజెక్ట్ అని గతంలో చెప్పిన మంచు విష్ణు.. గత కొన్నేళ్లుగా ఈ మూవీపైనే ఉన్నాడు. ఇందులో మంచు విష్ణు హీరో కాగా.. ప్రభాస్, మోహన్ లాల్, మోహన్ బాబు, కాజల్ తదితర స్టార్స్ ఇందులో నటించారు. దీంతో మూవీపై కాస్తంత బజ్ ఉంది. కానీ చాన్నాళ్ల క్రితం టీజర్ రిలీజైనప్పుడు మాత్రం కాస్త గట్టిగానే ట్రోలింగ్ వచ్చింది. కానీ తర్వాత మరో టీజర్ విడుదల చేసినప్పుడు మాత్రం అది కాస్త తగ్గిందని చెప్పొచ్చు. మరికొన్ని రోజుల్లో థియేటర్లలోకి రానున్న 'కన్నప్ప'.. విష్ణు కెరీర్‌ని ఎలా మారుస్తుందో చూడాలి?

## మైత్రీ మూవీ మేకర్స్ '8 వసంతాలు' నుంచి ఇంట్రెస్టింగ్ అప్‌డేట్

టాలీవుడ్ యువ దర్శకుడు ఫణీంద్ర నర్సెట్టి దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం '8 వసంతాలు  దాదాపు 7 సంవత్సరాల తర్వాత మెగాఫోన్ పట్టిన ఈ దర్శకుడు ప్రస్తుతం లేడీ ఓరియెంటెడ్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. '8 వసంతాలు  సినిమాను టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై రవి శంకర్ నిర్మిస్తుండగా.. ఈ సినిమాలో మ్యాడ్ చిత్రంతో గుర్తింపు తెచ్చుకున్న అనంతిక సనిల్ కుమార్ లీడ్ రోల్‌లో నటిస్తుంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసిన చిత్రయూనిట్ తాజాగా మరో అప్‌డేట్‌ను పంచుకుంది. ఈ సినిమా నుంచి 2వ టీజర్‌ను విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ వెల్లడించింది. జూన్ 7న మధ్యాహ్నం 3:33 గంటలకు ఈ మూవీ నుంచి రెండవ టీజర్‌ను పంచుకోబోతున్నట్లు మైత్రీ ప్రకటించింది. ఇక ఈ సినిమాను జూన్ 20న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. ఈ చిత్రంలో అనంతిక సనీల్ కుమార్ శుద్ధి అయోధ్య అనే మార్షల్ ఆర్ట్స్ యోధురాలిగా కనిపించబోతుంది. ఇక ఈ సినిమా కథ విషయానికి వస్తే.. 365 రోజులని అంకెలతో కొలిస్తే ఒక సంవత్సరం%ొ% అదే అనుభవాలతో కొలిస్తే ఒక వసంతం. 8 వసంతాలు అంటే '8 స్ప్రింగ్స్' ఇది 8 సంవత్సరాల కాలంలో కాలక్రమానుసారంగా సాగే కథనం, ఒక అందమైన యువతి జీవితంలోని ఒడిదుడుకులు, ఆసక్తికరమైన ప్రయాణాన్ని ఎక్స్ ఫ్లోర్ చేయనుంది.




## హరిహర వీరమల్లు వాయిదా.. దానివల్లే ఆలస్యమన్న నిర్మాత



జూన్‌లో రిలీజవుతున్న పెద్ద సినిమాల్లో హరిహర వీరమల్లు  ఒకటి. జూన్ 12న ఈ మూవీ విడుదల కావాల్సి ఉంది. కానీ అది అయ్యే పనిలా కనిపించడం లేదని చాలారోజులగా ప్రచారం జరుగుతోంది. చివరకు అదే నిజమైంది. ఇప్పటికే పలుమార్లు సినిమాను పోస్ట్‌పోన్ చేసిన చిత్రబృందం తాజాగా మరోసారి మూవీని వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. కొత్త రిలీజ్ డేట్‌ను త్వరలోనే ప్రకటిస్తామని నిర్మాత ఏ.ఎం రత్నం వెల్లడించాడు.

**వాయిదా తప్పట్లేదు**

జూన్ 12న సినిమా మీ ముందుకు తీసుకురావడానికి ఎంతగానో ప్రయత్నించినప్పటికీ అది కుదర్లేదని పేర్కొన్నాడు. తప్పనిసరి పరిస్థితుల్లో వాయిదా వేయక తప్పడం లేదన్నాడు. హరిహర వీరమల్లును మరింత గొప్పగా మలచాలన్నదే తమ ప్రయత్నం అని, ప్రతి ఫ్రేమ్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ, అద్భుతమైన చిత్రంగా మలిచే ప్రయత్నంలో నిమగ్నమై ఉన్నామని వివవరణ ఇచ్చాడు. దీనికోసమే మరికాస్త సమయం అవసరమవుతుందని, అందరి ఎదురుచూపులకు బహుమతిగా గొప్ప చిత్రాన్ని అందిస్తామని హామీ ఇచ్చాడు.

**ఎప్పటికీ గుర్తుండిపోయేలా..**


ప్రతి దృశ్యం ఆశ్చర్యపరిచేలా, ప్రతి శబ్దం ప్రతిధ్వనించేలా, ప్రతి సన్నివేశం ఎప్పటికీ గుర్తుండిపోయేలా చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నామన్నాడు.. త్వరలో ట్రైలర్‌తోపాటు కొత్త విడుదల తేదీ ప్రకటిస్తాం అని తెలిపాడు. హరిహర వీరమల్లు సినిమాకు ఎ.ఎం. జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహిస్తున్నారు. కీరవాణి సంగీతం అందిస్తున్నారు.



## బాహుబలి రీరిలీజ్.. రెండు పార్ట్‌లని ఒక్క పార్ట్‌గా ..

ప్రస్తుతం రీరిలీజ్‌ల ట్రెండ్ టాలీవుడ్ చాలా ఎక్కువైంది. పాత సినిమాలని ప్రత్యేక సందర్భాలలో రిలీజ్ చేస్తూ ఉండడం మనం చూస్తూనే ఉన్నాం. ఇప్పుడు తెలుగు సినిమాను ప్రపంచ వ్యాప్తి చేసిన బాహుబలి సినిమాని కూడా రీరిలీజ్ చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ మధ్య మహేష్ బాబు ఖలేజా రీరిలీజ్ చేయగా, ఈ మూవీకి భారీ స్పందన వచ్చింది. ఆ సినిమా సుమారు రూ.10 కోట్ల కలెక్షన్లను అందుకొని అందరినీ ఆశ్చర్యపరిచింది. ఇప్పటికీ ఖలేజా థియేటర్లలో ఆడుతుంది.అంతక ముందు ప్రభాస్ వర్షం సినిమా రాగా, దానికి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ క్రమంలోనే బాహుబలి సినిమాను కూడా రీరిలీజ్ చేయాలని మేకర్స్ సన్నాహాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. ప్రభాస్ హీరోగా రాజమౌళి దర్శకత్వంలో రూపొందిన బాహుబలి ఫ్రాంచైజ్ రెండు భాగాలుగా విడుదలై, ప్రపంచవ్యాప్తంగా భారీ వసూళ్లను రాబట్టింది. ఈ సినిమాల క్రేజ్ ఇప్పటికీ ఏ మాత్రం తగ్గలేదు.బాహుబలి సినిమాల రీరిలీజ్ చేస్తే బాగుంటుందని పలు సందర్భాలలో ఫ్యాన్స్ తమ అభిప్రాయాలు చెప్పుకొచ్చారు. బాహుబలి సినిమాలను అక్టోబర్ 2025లో థియేటర్లలో రీ రిలీజ్ చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.అయితే ఫ్యాన్స్ కోసం టీమ్ ఓ ప్లాన్ వేసింది. బాహుబలి రెండు భాగాలను కలిపి ట్రిమ్డ్ వెర్షన్‌గా ప్రేక్షకుల ముందుకు తెచ్చే ఆలోచన చేస్తున్నారట. ఈ నిర్ణయం సినిమాను కొత్తగా అనుభవించాలనుకునే ప్రేక్షకులకు మరింత వినోదం అందిస్తుంది. బాహుబలి రెండు పార్టుల్లోని అనవసర సీన్స్ ను తీసేసి, బాగా ఇంట్రెస్టింగ్ ఎపిసోడ్స్ ను మాత్రమే ఉంచి ఓ భాగంగానే రిలీజ్ చేయాలని చూస్తున్నారట. ఇప్పటికే ఎడిటింగ్ వర్క్స్ ను కూడా మొదలుపెట్టారని అంటున్నారు. ఈ వార్తలు నిజమైతే బాహుబలిని ఒకే కథగా ప్రేక్షకులకి ముందుకు వచ్చి రీరిలీజుల్లో కూడా ట్రెండ్ సృష్టించడం ఖాయం అంటున్నారు. బాహుబలి సినిమా తరువాత టాలీవుడ్ పేరు మారు మోగిపోయిన విషయం తెలిసిందే.  ఈ మూవీ తరువాత ఎన్ని పాన్ ఇండియా సినిమాలు వచ్చినా.. బాహుబలి పేరు మాత్రం చరిత్రలో అలా నిలిచిపోతుంది.

## వెట్రిమారన్ 'వాడివాసల్' నుంచి తప్పుకున్న సూర్య?



రెట్రో సినిమాతో ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చాడు సూర్య. భారీ బడ్జెట్‌తో వచ్చిన ఈ చిత్రం మిశ్రమ స్పందనలకు అందుకుంది. అయితే ఈ సినిమా అనంతరం వరుస సినిమాలను లైన్‌లో పెడుతున్నాడు సూర్య. ఆయన నటిస్తున్న చిత్రాలలో ఆర్జే బాలాజీ చిత్రంతో పాటు వెట్రిమారన్ వాడివాసల్, వెంకీ అట్లూరి చిత్రాలు ఉన్నాయి. సూర్య కెరీర్‌లో 45 సినిమాగా వస్తున్న ఆర్జే బాలజీ చిత్రం అటు మైథాలాజీతో పాటు యాక్షన్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తుంది. ఇదే కాకుండా వెంకీ అట్లూరితో తన 46వ సినిమా చేస్తున్నాడు సూర్య. ఇదిలావుంటే వెట్రిమారన్ దర్శకత్వంలో వాడివాసల్ అనే సినిమా కూడా సైన్ చేశాడు సూర్య. అయితే తాజాగా ఈ ప్రాజెక్ట్ నుంచి సూర్య తప్పుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. తాజా వార్తల ప్రకారం వెట్రిమారాన్ తన తర్వాతి ప్రాజెక్ట్ శింబుతో చేయబోతున్నట్లు తెలుస్తుంది. అయితే ఇది వాడివాసల్ సినిమానా లేదా కొత్త ప్రాజెక్టా అనేది తెలియాల్సి ఉంది. అయితే, శింబు కూడా ప్రస్తుతం చాలా బిజీగా ఉన్నారు. ఇప్పటికే కమల్ హాసన్ థగ్‌లైఫ్‌లో నటించిన శింబు ప్రస్తుతం మూడు ప్రాజెక్ట్‌లను ఒకే చేశాడు. ఇందులో డ్రాగన్ దర్శకుడు అశ్వత్ మారిముత్తుతో ఒక సినిమా కాగా.. దేశింగు పెరియసామి, రామ్‌కుమార్ బాలకృష్ణన్ దర్శకత్వంలో సినిమాలు చేయనున్నాడు. మరోవైపు వాడివాసల్ ఆగిపోయిందా.. లేదా వాయిదా పడిందా అనే దానిపై క్లారిటీ రావాల్సి ఉంది. 'వాడివాసల్' ప్రాజెక్ట్ చాలా కాలంగా ప్రీ ప్రోడక్షన్ పనులు జరుపుకుంటున్న విషయం తెలిసిందే. జల్లికట్టు నేపథ్యంతో తెరకెక్కనున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొనగా.. దీనికోసం సూర్య జల్లికట్టు శిక్షణ కూడా తీసుకున్నాడు. ఈ సినిమాను వీ క్రియేషన్స్ పతాకంపై కలైపులి ఎస్ థాను నిర్మించనున్నారు.

# ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు మరో అగ్రనేత హతం



**రాయ్‌పూర్ :** ఛత్తీస్‌గఢ్‌లో వరుసగా రెండో రోజూ ఎన్‌కౌంటర్ జరిగింది. బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో శుక్రవారం భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో మరో కీలక నేత మైలారపు ఆడెల్లు అలియాస్ భాస్కర్ మృతిచెందారు. ఆడెల్లు స్వస్థలం ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం పొచ్చెర గ్రామం. భాస్కర్ కేంద్ర కమిటీతోపాటు రాష్ట్ర కమిటీకి కార్యదర్శిగా పని చేస్తున్నారు. అతి తక్కువ సమయంలోనే రాష్ట్ర కమిటీ స్థాయికి భాస్కర్ ఎదిగారు. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల రిక్రూట్‌మెంట్‌లో ఆయన కీలక పాత్ర పోషించారు. అతడి తలపై రూ.25లక్షల రివార్డు ఉంది. ఈ ఎన్‌కౌంటర్ జరిగిన ఘటనా స్థలంలో ఏకే 47తోపాటు పలు ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని సమాచారం. కాగా మావోలు, భద్రతా దళాల మధ్య ఇంకా ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి. గురువారం నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారంటూ భద్రతా బలగాలకు నిఘావర్గాల నుంచి సమాచారం అందింది. దీంతో ఈ ప్రాంతంలో భద్రతా బలగాలు, పోలీసులు కూంబింగ్ చేపట్టాయి. ఈ విషయాన్ని మావోయిస్టులు పసిగట్టారు. కూంబింగ్ నిర్వహిస్తున్న భద్రతా బలగాలపైకి కాల్పులు జరిపారు. దీంతో వారు ఎదురుకాల్పులకు దిగారు. ఈ కాల్పుల్లో మావోయిస్టు అగ్రనేత సుధాకర్ మరణించారు. అతడి తలపై రూ. కోటి రివార్డు ఉన్న సంగతి తెలిసిందే. ఇదే ఎన్‌కౌంటర్‌లో పలువురు మావోయిస్టు సైతం మృతిచెందిన విషయం విదితమే. ఇదే ప్రాంతంలో భారీగా ఆయుధాలను సైతం భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మరోవైపు వచ్చే ఏడాది మార్చి నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన పలు ఎన్‌కౌంటర్‌లలో ఇప్పటికే వందలాది మంది మావోయిస్టులు మృతి చెందారు. అలాగే ప్రభుత్వం ఎదుట మరికొంతమంది మావోయిస్టులు లొంగిపోయారు. ఇంకొంతమంది మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే జరిగిన వరుస ఎన్‌కౌంటర్లతో మావోయిస్టు పార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలింది.

# ఉగ్రవాదులు అతన్ని కూడా పొట్టనబెట్టుకున్నారు



**శ్రీనగర్:** చినాబ్ వంతెన ప్రారంభోత్సవం జమ్మూకశ్మీర్ పురోగతికి ప్రతిబింబమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా.. కశ్మీర్‌లో అభివృద్ధిని ఆపలేరన్నారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత తొలిసారి కశ్మీర్ లోయలో పర్యటించిన ప్రధాని.. ప్రపంచంలోనే ఎత్తైన బ్రిడ్జిగా నిలిచిన చినాబ్ వంతెనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మోదీ మాట్లాడుతూ.. పహల్గాం దాడి, ఆపరేషన్ సిందూర్ గురించి ప్రస్తావించారు. ఉగ్రవాదులకు తగిన గుణపాఠం చెప్పామని పునరుద్ఘాటించారు. “మన పొరుగు దేశం పర్యాటకానికి, మానవత్వానికి వ్యతిరేకం. మన పర్యాటకాన్ని దెబ్బతీసి పేదల పొట్టగొట్టాలని చూస్తోంది. ఆదిల్ హుస్సేన్ గుర్రం మీద పర్యాటకులను తీసుకెళ్లే పోనీవాలా. తన కుటుంబాన్ని పోషించేందుకు కష్టపడే అతడు.. ఆ రోజు ఉగ్రవాదులతో వీరోచితంగా పోరాడాడు. అతడినీ ఉగ్రవాదులు పొట్టనబెట్టుకున్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో వెనక్కి తగ్గేది లేదు. పాక్ కుయుక్తులను భారత్ ఎప్పటికప్పుడు ఎండగడుతూనే ఉంది. ఉగ్ర కుట్రలకు దీటుగా బదులిస్తున్నాం. కశ్మీర్‌లో పర్యాటకాన్ని ధ్వంసం చేయాలని, దేశంలో అల్లర్లు సృష్టించాలని పహల్గాంలో ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డారు. అమాయక ప్రజల ప్రాణాలు పొట్టనబెట్టుకున్నారు. దానికి ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్‌తో మన శక్తి ఏంటో చూపించాం. సరిగ్గా నెల రోజుల క్రితం పొరుగు దేశంలోని ఉగ్ర స్థావరాలను నేలమట్టం చేశాం. పాక్ నాయకత్వానికి నిద్ర లేకుండా చేశాం. ఎన్ని కుట్రలు పన్నినా కశ్మీర్ అభివృద్ధిని అడ్డుకోలేరు” అని మోదీ పునరుద్ఘాటించారు.

**8వ తరగతిలో ఆ సీఎం కల.. మేం నెరవేర్చాం..**

“ఈఫిల్ టవర్ కన్నా ఎత్తైన వంతెనను నిర్మించుకున్నాం. భారత ఇంజినీరింగ్ నైపుణ్యానికి చినాబ్ బ్రిడ్జ్ ఓ ప్రతీక. ఈ వంతెన నిర్మాణంతో ఈ ప్రాంతం పర్యాటక ఆకర్షణగా నిలుస్తుంది. ఈ బ్రిడ్జ్ నిర్మాణంలో ఎన్నో సవాళ్లు ఎదురైనా.. మాతా వైష్ణోదేవి ఆశీర్వాదంతో ఇది సాధ్యమైంది. ఈ రోజుతో భారత రైల్వే నెట్‌వర్క్‌తో కశ్మీర్ కూడా అనుసంధానమైంది. ఇక కశ్మీర్ నుంచి కన్యాకుమారి అనేది వాస్తవ రూపంలోకి వచ్చినట్లయ్యింది. ఈ రోజు కోసం అనేక తరాలు ఎదురుచూశాయి. సీఎం ఒమర్ అబ్దుల్లా కూడా 8వ తరగతి నుంచే ఈ ప్రాజెక్ట్ కోసం కలలు కన్నారు. ఇప్పుడు భాజపా ప్రభుత్వం దాన్ని నెరవేర్చింది” అని ప్రధాని మోదీ తెలిపారు.

**బ్రిటీష్ వారు చేయలేని పని మోడీ చేశారు**

ఈ నేపథ్యంలోనే, ఈ ప్రాజెక్టును ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ప్రశంసిస్తూ, బ్రిటిష్ వారు చేయలేని పనిని ప్రధాని మోదీ పూర్తి చేశారని అన్నారు. ఈ ప్రాజెక్టు ప్రారంభమైనప్పుడు 8వ తరగతిలో ఉన్నానని, ఇప్పుడు తనకు 55 ఏళ్లు అని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల జమ్మూ కాశ్మీర్ చాలా ప్రయోజనం పొందుతుందని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో స్థానిక ప్రజలు చాలా ప్రయోజనాలను పొందబోతున్నారు. చీనాబ్ వంతెన రాష్ట్ర అభివృద్ధిని వేగవంతం చేస్తుంది. ఈ కల చాలా దశాబ్దాలుగా కనిపిస్తోందని ఒమర్ అన్నారు. బ్రిటిష్ వారు కూడా దీని గురించి కలలు కన్నారు. కానీ, బ్రిటిష్ వారు పూర్తి చేయలేనిది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హయాంలో నెరవేరిందని అన్నారు.ఈ ప్రాజెక్టు రాష్ట్ర అభివృద్ధిని వేగవంతం చేస్తుందని ఒమర్ అబ్దుల్లా అన్నారు. దీని వల్ల రాష్ట్ర రైతులకు, ముఖ్యంగా ఆపిల్ వ్యాపారం చేసే వారికి ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. ఇప్పుడు కాశ్మీర్‌లో పండించే ఆపిల్లు దేశంలోని వివిధ ప్రాంతాలకు సులభంగా చేరుకోగలవు. ఇది దేశ ఆర్థిక పరిస్థితిని కూడా మెరుగుపరుస్తుంది. దీనివల్ల ఆదాయం పెరగడమే కాకుండా యువతకు ఉపాధి కూడా లభిస్తుందని ఆయన అన్నారు.

**చీనాబ్ బ్రిడ్జి ప్రత్యేకతలు..**

చీనాబ్ బ్రిడ్జి కశ్మీర్‌లో పర్యాటకానికి ఓ గేమ్ ఛేంజర్ అవుతుందని అంచనాలు ఉన్నాయి. ఈ బ్రిడ్జిని నది సాధారణ నీటిమట్టానికి 359 మీటర్ల ఎత్తులో నిర్మించారు. జమ్మూకశ్మీర్, రియాసి జిల్లాలోని బక్కల్, కౌరి గ్రామాలను ఈ బ్రిడ్జి అనుసంధానిస్తుంది. భూకంపాలతో పాటు వరదల వంటి వాటిని తట్టుకుని సైతం నిలబడేలా దీన్ని నిర్మించారు. పారిస్‌లో ఉన్న ఈఫిల్ టవర్ కంటే ఈ బ్రిడ్జి 35 మీటర్ల ఎత్తు ఎక్కువగా ఉంటుంది. ఈ బ్రిడ్జి నిర్మాణానికి 2.86 కోట్ల కిలోల స్టీల్‌ను వాడారు. మైనస్ 10 డిగ్రీల నుంచి 40 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతల్లోనూ ఈ బ్రిడ్జిని ఉపయోగించవచ్చు. ఈ బ్రిడ్జి మొత్తం 1.31 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. ఇందుకుగానూ కేంద్ర సర్కారు రూ.1,486 కోట్లు ఖర్చు చేసింది. ఈ వంతెన జీవితకాలం దాదాపు 120 ఏళ్లు అని ఇంజినీర్లు చెప్తున్నారు. దీనిపై గరిష్ఠంగా 100కి.మీ. వేగంతో రైలు వెళ్లే అవకాశం ఉంది. జమ్మూకశ్మీర్‌ను రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధానించాలన్నది వందేళ్ల క్రితం నుంచి ఉన్న కల. మన దేశాన్ని బ్రిటిషర్లు పరిపాలిస్తున్న కాలంలోనే దీనికి పునాది వేసినప్పటికి ఇప్పటివరకు ఆ కల నెరవేరలేదు.

1905లో బ్రిటిషర్లు ఈ ప్రాజెక్టు ప్రతిపాదనను పరిశీలించగా, రైల్వే లైన్ నిర్మాణానికి నాటి మహారాజా ప్రతాప్ సింగ్ కూడా ఒప్పుకున్నారు. అయినప్పటికీ పలు కారణాల వల్ల ఈ ప్రాజెక్టు ముందుకు సాగలేదు. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత చాలాసార్లు ఈ రైల్వే ప్రాజెక్టులపై చర్చించారు. ఆ కల ఇప్పుడు నెరవేరుతోంది. ఈ బ్రిడ్జి ద్వారా రైల్వే నెట్‌వర్క్‌తో జమ్మూకశ్మీర్ లింక్ అవుతుంది.

# తొక్కిసలాట ఘటన.. సీఎం సిద్ధరామయ్య పొలిటికల్ సెక్రటరీపై వేటు



**బెంగళూరు:** ఆర్సీబీ విజయోత్సవ పరేడ్ వేళ బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద బుధవారం చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటనపై దర్యాప్తును పోలీసులు దర్యాప్తు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ కేసులో తాజాగా కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య రాజకీయ కార్యదర్శి కే.గోవిందరాజ్‌ను పదవి నుంచి తొలగించారు. కర్ణాటక ఇంటెలిజెన్స్ చీఫ్ హేమంత్ నింబాల్కర్ సహా పలువురు కీలక పోలీసు అధికారులను బదిలీ చేసినట్లు సమాచారం. బుధవారం సాయంత్రం చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 11 మంది మృతి చెందగా.. 50 మందికి పైగా గాయపడిన విషయం తెలిసిందే. అందరినీ ఒకేసారి అనుమతించడం వల్ల ఈ తొక్కిసలాట జరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. దీంతో కర్ణాటక హైకోర్టు ఈ ఘటనను సుమోటోగా పరిగణించి విచారణ జరిపింది. లక్షల మంది క్రీడాభిమానులతో ముడిపడిన కార్యక్రమాన్ని నిర్వహించడంలో వైఫల్యం ఎవరిదో తేల్చి చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ విషాద ఘటనపై చర్యల్లో భాగంగా కర్ణాటక క్రికెట్ అసోసియేషన్, ఆర్సీబీ ప్రతినిధులను బాధ్యులుగా పేర్కొంటూ తక్షణమే అరెస్టు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను ఆదేశించిన విషయం తెలిసిందే. అలాగే, బెంగళూరు పోలీస్ కమిషనర్ దయానంద, అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ సీ. బాలకృష్ణ, డిప్యూటీ పోలీస్ కమిషనర్ (సెంట్రల్ డివిజన్) శేఖర్ హెచ్. టెక్కన్నవర్, అదనపు పోలీస్ కమిషనర్ వికాస్ కుమార్, కబ్బన్ పార్క్ పోలీస్ స్టేషన్ సర్కిల్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఏకే గిరీష్‌లను వెంటనే సస్పెండ్ చేస్తూ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

## చిన్నారి అత్యాచార ఘటనలో అంతిమ తీర్పు.. చీకట్లో మృగాడి ఎన్‌కౌంటర్!

**లక్నో :** ఉత్తరప్రదేశ్‌లోని అలంబాగ్ ప్రాంతంలోని చందానగర్ మెట్రో స్టేషన్ సమీపంలో ఓ కుటుంబం నివాసం ఉంటోంది. వీరి రెండున్నర ఏళ్ల బాలిక గురువారం ఉదయం అదృశ్యమైంది. చుట్టుపక్కల వెతికిన తల్లిదండ్రులకు మెట్రో వంతెన కింద అపస్మారక స్థితిలో చిన్నారి పడి ఉండటం గమనించారు. వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా.. చిన్నారిపై లైంగిక దాడి జరిగినట్లు నిర్ధారించారు. దీంతో బాధిత బాలిక తల్లిదండ్రులు అలంబాగ్ పోలీస్ స్టేషన్‌లో పోలీసు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన 5 పోలీసు బృందాలు దర్యాప్తు ప్రారంభించాయి. సంఘటనా స్థలానికి చేరుకుని.. అక్కడి సమీపంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించారు. నిందితుడిని దీపక్ వర్మ (26)గా పోలీసులు గుర్తించారు. నిందితుడు వినియోగించిన స్కూటర్ నంబర్ ఆధారంగా వివరాలు సేకరించి, అతడిపై రూ. లక్ష రివార్డు ప్రకటించారు. గురువారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో ఓ వ్యక్తి తెల్లటి స్కూటర్‌పై అక్కడికి వచ్చాడని, మెట్రో స్టేషన్ లిఫ్ట్ వెనుకకు బాలికను తీసుకెళ్లి దారుణానికి ఒడిగట్టినట్లు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (సెంట్రల్ జోన్) ఆశిష్ శ్రీవాస్తవ తెలిపారు.ఈ దారుణ ఘటన జరిగిన 24 గంటల్లోపు నిందితుడు శుక్రవారం తెల్లవారుజామున అలంబాగ్ కంటోన్మెంట్‌లోని దేవి ఖేడా ప్రాంతంలో ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందిందని తెలిపారు. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు లొంగిపోవాలని మొదట ఆదేశించారు. అయితే నిందితుడు పారిపోయేందుకు పోలీసులపై కాల్పులు జరిపాడు. దీంతో పోలీసులు ఎదురు కాల్పులు జరిపినట్లు పోలీస్ అధికారి తెలిపారు. కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన నిందితుడ్ని లోక్‌బంధు ఆసుపత్రికి తరలించగా.. అక్కడ చికిత్స పొందుతూ మరణించినట్లు చెప్పారు.


## ‘జీ 7’కు ప్రధాని మోదీకి ఆహ్వానం





**న్యూఢిల్లీ:** ఈ ఏడాది నిర్వహించబోయే జీ-7 శిఖరాగ్ర సమావేశానికి ఇంతవరకూ ప్రధాని మోదీకి ఆహ్వానం అందలేదంటూ చర్చలు జరుగుతున్న తరుణంలో, కెనడా ప్రధాని మార్క్ కార్నీ స్వయంగా భారత ప్రధాని మోదీకి ఫోన్ చేసి, ఈ సదస్సుకు ఆహ్వానించారు. జూన్ 15 నుంచి 17 వరకు కెనడాలోని కననాస్కిస్‌లో ఈ సదస్సు జరగనుంది. ఈ శిఖరాగ్ర సమావేశంలో అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్, జపాన్, ఇటలీ, జర్మనీ, కెనడా దేశాధినేతలు పాల్గొననున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2019 నుంచి ప్రతిసారీ జీ-7 దేశాల సమావేశానికి అతిథిగా హాజరవుతూ వస్తున్నారు. అయితే ఈ సారి ప్రధానికి ఈ సదస్సుకు ఆహ్వానం అందించడంలో కాస్త జాప్యం జరిగింది. దీనిపై కాంగ్రెస్ స్పందిస్తూ జీ 7 శిఖరాగ్ర సమావేశాలకు భారతదేశానికి ఆహ్వానం అందకపోవడం దౌత్యపరమైన లోపమంటూ విమర్శలు గుప్పించింది. అయితే తాజాగా కెనడా ప్రధాని మార్క్ కార్నీ జీ7కు ఆహ్వానించేందుకుప్రదాని మోదీకి ఫోన్ చేశారు. దీనికి స్పందించిన మోదీ తన హాజరును ధృవీకరించారు. ‘కెనడా ప్రధాని నుండి కాల్ అందుకోవడం ఆనందంగా ఉంది. ఇటీవలి ఎన్నికల్లో ఆయన విజయం సాధించడంపై అభినందించాను. ఈ నెల చివర్లో కననాస్కిస్‌లో జరిగే జీ7 సమ్మిట్‌కు ఆహ్వానించినందుకు ధన్యవాదాలు అని తెలిపాను’ అని మోదీ సోషల్ మీడియా ప్లాట్‌ఫారం ‘ఎక్స్’లో పేర్కొన్నారు. కెనడా ప్రధాని మార్క్ కార్నీ నేతృత్వంలో జీ 7 శిఖరాగ్ర సమావేశాన్ని జూన్ 15-17 తేదీలలో ఆల్బెర్టాలోని కననాస్కిస్ రిసార్ట్‌లో నిర్వహించనున్నారు.

## తరతరాలు మెచ్చేలా.. రాజ్‌నాథ్‌కు ‘మ్యాంగో మ్యాన్’ గిఫ్ట్



**మలిహాబాద్:** ‘రాజ్‌నాథ్ మామిడి’... రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేరుతో కొత్త మామిడి రకం ఉత్పత్తి అయ్యింది. ఉద్యానవనాలు, పండ్ల తోటల పెంపకంలో ప్రత్యేక కృషి చేసి, అందుకు ప్రతిగా ప్రభుత్వం నుంచి పద్మశ్రీ అందుకున్న కలిముల్లా ఖాన్ ఇప్పుడు మరో మామిడి రకాన్ని ఉత్పత్తి చేశారు. దానికి రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ మామిడి అని పేరు పెట్టారు ‘మ్యాంగో మ్యాన్’గా పేరొందిన కలిముల్లా ఖాన్, తాజాగా తన తన మలిహాబాద్(ఉత్తరప్రదేశ్) తోటలో సిగ్నేచర్ గ్రాఫ్టింగ్ టెక్నిక్‌ని ఉపయోగించి, పండించిన కొత్త రకపు మామిడికి ‘రాజ్‌నాథ్ ఆమ్’ అని పేరు పెట్టారు. గతంలో ఈయన తాను ఉత్పత్తి చేసిన మామిడి రకాలను సచిన్ టెండుల్కర్, ఐశ్వర్య రాయ్, అఖిలేష్ యాదవ్, సోనియా గాంధీ, నరేంద్ర మోదీ, అమిత్ షా తదితర ప్రముఖ భారతీయుల పేర్లు పెట్టారు. ఖాన్ తాజాగా మీడియాతో మాట్లాడుతూ ‘దేశానికి అర్థవంతమైన సేవ చేసినవారి పేర్లను తాను తన మామిడి రకాలుకు పెట్టుకుంటానని, ఈ రకాలు తరతరాలుగా నిలిచి ఉండాలని కోరుకుంటానని అన్నారు. ప్రజలు కొంతకాలానికి ప్రముఖులను మరిచిపోతుంటారు. అయితే తాను ఉత్పత్తి చేసిన ఈ మామిడి రకాలు ప్రముఖులను గుర్తుచేస్తాయని ఖాన్ అన్నారు. పాకిస్తాన్‌తో ఇటీవల జరిగిన పోరులో రక్షణమంత్రి రాజ్‌నాథ్ యుద్ధం కాకుండా, శాంతిని కోరుకున్నారని కలిముల్లా ఖాన్ పేర్కొన్నారు. కశ్మీర్‌లో ఇటీవల జరిగిన ఉగ్రదాడి పాకిస్తాన్ దురాక్రమణకు నిదర్శనమన్నారు. ప్రపంచవ్యాప్తంగా మామిడి పండ్లకు ప్రసిద్ధి చెందిన లక్నోలోని మలిహాబాద్ గురించి ఆయన మాట్లాడుతూ 1919లో ఈ ప్రాంతంలో 1,300 మామిడి రకాలు ఉండేవని, అయితే కాలక్రమేణా అవి మార్కెట్ నుండి అదృశ్యమయ్యాయన్నారు. అయితే తాను మామిడి రకాలను పునరుద్ధరించడానికి కృషి చేశానని ఇప్పటి వరకూ 300కుపైగా మామిడి రకాలను అభివృద్ధి చేశానని అన్నారు. తన జీవిత లక్ష్యం గురించి ఖాన్ మాట్లాడుతూ తాను ఈ భూమి మీద నుంచి వెళ్లిపోయిన తర్వాత కూడా జనం తాను రూపొందించిన మామిడి రకాలను రుచి చూడాలని కోరుకుంటున్నానని అన్నారు.

## పనికి ముంబై వెళ్లిన భర్త.. మరిదిని పెళ్లాడిన భార్య



**లక్నో:** భార్యాభర్తల మధ్య వివాదాలు చోటుచేసుకోవడం.. అవి విపరీత పరిణామాలకు దారి తీయడం మనం చూస్తుంటాం. ఇటువంటి పరిస్థితుల్లో కొందరు దంపతులు విచిత్ర నిర్ణయాలు తీసుకుంటుంటారు. ఇలాంటివి చర్చనీయాంశంగా మారుతుంటాయి. తాజాగా ఉత్తరప్రదేశ్‌లోని సంత్ కబీర్ నగర్ పరిధిలోని హరిహర్‌పూర్ నగర పంచాయతీలో ఒక విచిత్ర ఉదంతం చోటుచేసుకుంది. ఇది ఇప్పుడు స్థానికంగా అందరి నోళ్లలో నానుతోంది. ఈ ఉదంతం ఇప్పుడు సోషల్ మీడియాలో ప్రత్యక్షమై, వైరల్‌గా మారింది. వివరాల్లోకి వెళితే యూపీలోని గోరఖ్‌పూర్‌లోగల సహజన్వాకు చెందిన ఖుష్బూకు ఆరు నెలల క్రితం హరిహర్‌పూర్‌కు చెందిన కల్లూతో వివాహం జరిగింది. నెల్లాళ్ల తరువాత కల్లూ పని కోసం ముంబైకి వెళ్లాడు. అప్పటి నుంచి ఖుష్బూ ఇంట్లో ఒంటరిగా ఉంటోంది. ఈ నేపథ్యంలో ఆమెకు మరిది అమిత్‌తో సాన్నిహిత్యం ఏర్పడింది. ఇది ఇరు కుటుంబాలకు తెలిసింది. అలాగే చుట్టుపక్కల వారి నోళ్లలోనూ నానింది. దీంతో ఖుష్బూ, అమిత్‌లు ఇంటి నుంచి పారిపోయారు. కుటుంబ సభ్యులు వారికోసం తమకు తెలిసిన అన్ని ప్రాంతాల్లోనూ వెదికి, చివరికి వారిని పట్టుకున్నారు. అయితే వారు తాము భార్యాభర్తలుగా ఎప్పటికీ కలిసివుంటామని అందరిముందు తేల్చిచెప్పారు. విషయం హరిహర్‌పూర్ నగర పంచాయతీ చైర్మన్ రవీంద్ర ప్రతాప్ షాహి వరకూ చేరింది. ఆయన ఖుష్బూ, అమిత్‌లతో ఈ సంబంధం సరైనది కాదంటూ, వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయితే వారు తాము విడిగా ఉండలేమని పెద్దలందరి ముందూ స్పష్టం చేశారు. దీంతో ఇరు కుటుంబాల్లోని వారు ఖుష్బూ, అమిత్‌లకు వివాహం చేయాలని నిశ్చయించారు. పంచాయతీ కార్యాలయంలో ఖుష్బూ, అమిత్‌ల వివాహం నిరాడంబరంగా జరిగింది. అయితే వీరి వివాహానికి ఖుష్బూ భర్త కల్లూ హాజరు కాలేదు. తనకు ఇకపై ఖుష్బూతో ఎటువంటి సంబంధం లేదని కల్లూ తేల్చిచెప్పాడు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.